# Telugu Jyothi　　తెలుగు జ్యోతి

A Literary Magazine fro
The Telugu Fine Arts Society Inc.

తెలుగు కళా సమితి వారి
సారస్వత మాస పత్రిక


GREETINGS OF Ugadi TO READERS




పాఠకులకు చిత్రభాను ఉగాది శుభాకాంక్షలు

Visit TFAS Home Page http://www.tfas.net　April 2002 - May 2002

PRSRT STD
US Postage PAID

Change Service Requested

# ABSON IMPORTS, INC.

1628 Oak Tree Road, Suite #4
Edison, NJ 08820 (opp. Burger King)
TEL: (732) 205-1515; FAX: (732) 205-1516

email: absil@aol.com

On other days by appointment only

నాణ్యత కలిగి అపురూప నైపుణ్యతతో తీర్చిదిద్దిన

మా షోరూమును సందర్శించండి

మీ సలహాలు మాకు అత్యంత ప్రీతికరం

**We carry Freshwater Pearls, Coral, Goldstone, Jade & Semi-Precious Beads, Readymade Semi-Precious Stone Necklaces ... and much, much more! You are invited to come and visit our new showroom and**

## TAKE ADVANTAGE OF OUR GOOD QUALITY & PRICES

*On Other Days By Appointment Only*




1096/977

# TELUGU FINE ARTS SOCIETY
# తెలుగు కళా సమితి

# Chitrabhanu
# UGADI CELEBRATIONS

**On Saturday April 27th 2002 @ 5:00 p.m.**
**At Middlesex County Vocational Technical High School**
**112, Rues Lane, East Brunswick NJ 08816**

Donation: Members $10, Non members $12, Senior Citizens & Children (5 – 18) $6
(Children 4 years and below are free)

Dinner Begins at 5:00 p.m. and Program Begins 6:30 p.m. Sharp.

## Program

| | |
|---|---|
| Kaaleeya Mardhanam - Kuchipudi dance | by students of Neharika Pendekanti |
| Semi Classical dances | by students of Sudha Devulapalli |
| Jati Swaram – Bharata Naatyam | by students of Ramya Ramanarayanan |
| Bharata Naatyam | by Meghana Venkat (India) |
| Musical Interlude | by Dr. Prasad Penesetty (Sitar) Accompanied by Tabla Maestro K. Param Jyothi |
| Telugu Drama - Aakhari Nijam | A first Suspense Thriller ever on TFAS stage By Venu Oruganti, Shanthikumar Chilumula and Vani Aida |

**Special Attraction: Film Actor Suman will address the gathering**

## For More Information

| | | | |
|---|---|---|---|
| Dr. Janani Krishna | (732) 957-0404 | Dr. Satyaveni Rao | (973) 335-7671 |
| Mrs. Seetha Avatapalli | (609) 275-2802 | Mrs. Radha Kasinadhuni | (973) 366-2177 |
| Mr. Shanthikumar | (732) 389-3008 | Mr. Bhanu Chivukula | (732) 767-1955 |
| Dr. Ramakrishna Seethala | (609) 936-9195 | Mr. Anantha Sudhakar Uppala | (732) 906-9460 |
| Mr. Prasada Rao Neppalli | (732) 251-8326 | Mr. Subbarao Pingali | (973) 635-2467 |

**Directions:**

1. GSP North or South, Take exit to NJ Tpk South and follow 3.
2. From 287 South take exit to Rt. 1 South and follow 6
3. From NJ Tpk take exit 9 to Rt. 18 South and make right onto Rues Lane (Olive Garden)
4. Middlesex County Vocational Technical High School is behind Macy's
5. From Rt. 18 North make a left onto Rues Lane through Jug handle before Shell gas station and follow 4
6. From Rt. 1 North or South get onto Rt. 18 South and follow 3

*Visit TFAS on Web at www.tfas.net*

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**

(A tax exempt and not for profit corporation)

10, Taylor Run, Holmdel, NJ 07733

# తెలుగు జ్యోతి

సంపుటి : 19 సంచిక : 2

ఏప్రిల్ 2002 - మే 2002



**Board of Trustees 2000 &2001**

**President**
*Dr. Janani Krishna*
10, Taylor Run,
Holmdel, NJ 07733
(732) 957-0404
president@tfas.net

**Vice-President**
*Mr. Neppalli Prasada Rao,*
(732) 251-8326
vicepresident@tfas.net

**Secretary**
*Mr. Patri Raghava*
16 Fela Dr.
Parlin, NJ 08859
(732) 525-3156
secretary@tfas.net

**Treasurer**
*Mr. Thoga Viswam*
826, Inman Ave,
Edison, NJ 08820
(732) 396-4860
treasurer@tfas.net

**Annual Events**
*Dr. Satyaveni Rao*
(973) 335-7671
annualevents@tfas.net

**Membership Services**
*Mr. Seethala Ramakrishna*
(609) 936-9195
membership@tfas.net

**Community Affairs**
*Mrs. Avatipalli Seetha*
(609) 275-2802
communityaffairs@tfas.net

**Youth Affairs**
*Mrs. Kasinadhuni Radha*
(973) 366-2177
youthaffairs@tfas.net

**IT Services & Special Projects**
*Mr.Chilumula ShanthiKumar*
(732) 389-3008
info@tfas.net

**Advisor**
**Mr. Dama Venkaiah**
P:(718) 762-7173
F: (732) 886-7007
vdama@aol.com



**Editor:** **Kidambi Raghunath,** 1 Woodlake Drive, Piscataway, NJ 08854
Phone: (732) 463-0876 Fax: (732) 463-1221 Email: kidambi1@aol.com



**Editorial Committee:** Dr. Murty P.Bhavaraju, Mrs. Bharati Bhavaraju, Mr. Bose Bethanapalli, Mr.Ramakrishna Chalikonda, Mr. Shanthikumar Chilumula, Dr. Prasad Chodavarapu, Dr. Janani Krishna, Mr. Diwakar Peri, Mr. Rao Potharlanka, Mrs. Prabha Raghunath, Dr. K.V.rao, Dr. Devarakonda Srinivasa Rao, Dr. Kalasapudi Srinivasa Rao, Dr. Pemmaraju Venugopala Rao, Mr. Anantha Sudhaker Uppala


## మా మాట

మళ్లీ ఉగాదొచ్చింది. క్రొత్త రుచులను తీసుకవస్తోంది. కానీ ప్రపంచంలో మతాల పేరిట హింసాకాండ అప్రతిహతంగా కొనసాగుతోంది. దీనికి అంతు మానవుడు తన పొరుగువారి క్షేమమే తన ఉనికికి బలమని అనుకొన్నప్పుడు,. తన స్వార్థాన్ని విడనాడినప్పుడు, తన మతసిద్ధాంతాలే గొప్పవనే అపోహలను ఉద్వాసించినప్పుడు,కులమతరూపురేఖలకు అతీతమైనప్పుడు సాధ్యమేమో!! భగవంతుడు, ఎప్పుడైతే భారతంలో ధర్మం నశించి అధర్మం ప్రబలుతుందో అప్పుడు అవతారమెత్తి ధర్మం నిలబెట్టుతానంటాడు. అంటే ధర్మం కలకాలం ఉండదు అనేనా అర్థం???

ఈ మధ్య కొన్ని విషాద సంఘటనలు వింటున్నాను.. ప్రేమించి పెళ్ళిచేసుకుని ఉద్యోగార్థం హెచ్ 1 తో వచ్చి తన సహచరికి హెచ్ 4 తో తీసుకవచ్చి, వీసా అయిపోతున్న తరుణంలో మాతృదేశానికి పంపించి, తనక్కడ ఉండగానే విడాకులిచ్చేస్తున్నానని తాఖీదు పంపించాడని. ఇటువంటివి ఎన్నో జరుగుతున్నాయని వినికిడి. ఉన్నట్టుండి అధిక వేతనాలు లభించగా ఉన్నతస్థాయిలో నివసించటానికి అలవాటుపడ్డవారు, ఉద్యోగంలో మార్పులు రావడంవల్లకానీ, ఇతర పరిస్థితులవల్లకానీ ఆర్థికంగా ఇబ్బందులకు గురైనప్పుడు ఆ స్థాయిని నిలబెట్టుకోలేక ఇలాంటి అత్యాచారాలకు పాల్పడుతున్నారా? అమెరికా దేశవాసులకివి సహజం. కానీ, మనదేశంనుండి ఈమధ్య వలసవస్తున్న యువతీయువకులు కూడా మన సంస్కృతిని ప్రక్కకునెట్టి వట్టి స్వార్థంతో ఇలాంటివాటిపై మొగ్గుచూపుతున్నారంటే బాధగా వుంది. వీటిని మొగ్గలోనే త్రుంచివేయటానికి తగిన అవకాశాలు మనం కలిగించలేమా? మరి మీరేమంటారు??

ఇట్లు మీ నేస్తం...... కిడాంబి రఘునాథ్

## విషయ సూచిక


| | |
|---|---|
| 1. From the President..... | 3 |
| 2. మామాట....... ...... | 4 |
| 3. భానూ-చిత్రభానూ..గేయం. సుదర్శనరాజ్..... | 5 |
| 4. TFAS Summer Projects | 6 |
| 5. ఉత్తరాలు...... | 7 |
| 6 ఉగాది... వ్యాసం... కిడాంబి రఘునాథ్... | 9 |
| 7. ఉగాదిలెక్చర్ .. పురాణం సీత ......... | 11 |
| 8. అడ్వర్టయిజ్‌మెంట్... కొంజర్ల శ్రీకాంత్... . | 11 |
| 9.. నా భావవీధిలో బులుసులక్ష్మిగారు..రాధికా శాస్త్రి. | 12,13 |
| 10.. శ్రావణి... గేయం.... శారదాపూర్ణ......... | 13 |
| 11. ఉగాదిబాట.. గేయం .. దగ్గుపాటి శ్రీరామమూర్తి . | 13 |
| 12. చిత్రభాను .... గేయం... మాణిక్యాంబ.... | 13 |
| 13. అమెరికాలో ... వ్యాసం.. వంగూరి చిట్టెన్‌రాజు .. | 15-17 |
| 14. హైదరాబాదు లేఖ... ముదిగొండ శివప్రసాద్... | 19 |
| 15. త్యాగరాజుస్వామి... లేఖ... | 20,21 |
| 16. మెఱపులు వేమూరి వేంకటరామనాధం....... | 22,23 |
| 17.. న్యూజెర్సీ నుండి...వ్యాసం...ఖరిడేహాల్ వెంకట్రావు. | 25 |
| 18. ఒక మౌనం. ... బహుమతి కథ.. చెమన్‌సింగ్ .. | 27,29 |
| 19. అలా చెప్పబడింది... గేయం.. ఎస్వీరామారావు... | 30.,31 |
| 20. వందేభారతీయమ్.. ఓగేటి ఇందిరాదేవి | 33,35,37,38 |
| 21. TFAS Application Form ........ | 23 |


అట్టమీది బొమ్మ: ఎవరికమ్మా కోకిలమ్మా... ఈశ్వరి


**Board of Trustees 2002-2003**

**Dr. Mrs. Satyaveni B, Rao, Mr. Uppala Ananta Sudhakar, Dr. Kalasapudi ,Srinivasa Rao Mrs. Kasinathuni Radha, Mr. Pingali Subba Rao, Mr. Chivukula Bhanu, Mr. Kovvali Gopalakrishna**


**Congratulations**


**ADVERTISEMENT DONATIONS:** Inside Full page: $300 Half page: $180 Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December.

The articles published and the views expressed are those of the of the authors only and not necessarily reflect the opinions of either the editors or TFAS



We acknowledge with thanks Mr. Kanuri Jagadish Prasad, Editor and the Management of Andhra Jyothi weekly and Mr. K.V.Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines - TFAS & TJ Committees.

# భానూ! చిత్రభానూ!

1. కలియుగంతో మొదలైన యుగాది
ఉగాదిగా మారింది సంవత్సరాది
షడుచుల నిచ్చే ఉగాది పచ్చడి
గుర్తు చేస్తుంది జీవిత వరవడి

2. పచ్చటి మామిడాకుల తోరణాలు
పసుపు కుంకుమతో పచ్చని గడపలు
పట్టుచీరలతో కళకళలాడే ఆడపడుచులు
ఉగాది పండుగ పొడచూపులు.

3. కమనీయమైన కమ్మని కవి సమ్మేళనం
నూతన పంచాంజ్ఞ శ్రవణం
వీనులకింపైన సంగీతం
ఉగాది పండుగతో ప్రశంసనీయం.

4. తరతరాలుగా వచ్చే వత్సరం
ప్రతిఏటా నూతన సంవత్సరం
మారవు మనకు మనస్సులు మాత్రం
కొంచమైనా మారండి ఆమాత్రం.

5. "ఉష్" అంటే కాకి పోతుందికాని
"ఉష్" అన్న మాత్రాన పోయిందా "వృష"
చురచురలాడుతూ బుసలు కొడుతూ
చరచరా కసిగా వెళ్ళావా"విషూ"

6. ప్రపంచ వాణిజ్యకేంద్రం
నైపుణ్య పన్నాగాలతో ధగ్ధం
ఒసామాతో వైరుధ్యం
తత్ఫలితం ఆఫ్గన్ యుద్ధం.

7. తాలీబాను గుసగుసలు
అల్‌ఖైదా రుసరుసలు
బుష్‌గారి బుసబుసలు
పెచ్చు పెరిగాయి రోషాలు

8. దద్దరిల్లే భూకంపాలు
అనాధ ఆఫ్గనుల ఆర్తనాదాలు
గుజరాత్ లో మతవైరాలు
కల్పించి వెళ్ళావా "వృషా"!

9. ముచ్చటతో మూడు శతాబ్దాలను
మచ్చు చూసిన మహారాణిని
మమతలు చూపిన రాణిమాతను
మట్టిపాలు చేశావా"వృషా"!

10. భానూ! చిత్రభానూ!
స్వాగతమమ్మా చిత్రభానూ!
చిత్రంగా వయ్యారంగా
రమ్యంగా రావమ్మా చిత్రభానూ!

11. అరబ్బుల ఆత్మహత్యా బాంబులు
యూదుల ప్రతీకార ఫిరంగులు
ఈ వైరాలు తగ్గించు భానూ
శాంతికొల్పమ్మా చిత్రభానూ.

12. తెలుగునియ్యి తెలుగు వారికి
తెలివి నియ్యి తెలుగు వారికి
మామెప్పులందుకో చిత్రభానూ
స్వాగతమమ్మా చిత్రభానూ.

- డా: సుదర్శన్‌రాజ్
**Toronto, Canada**


# Millennium Info Tech

**TEL: (609)-750 7120 FAX: (609)-750 1114 http://www.mitiweb.com**
**55 Princeton Hightstown Road, suite 201,Princeton Junction NJ-08550**
**(Easily accessible from Princeton Junction Train Station and Bus station.)**

## GET THE SKILLS NOW FOR A BETTER CAREER TOMORROW

**JOBS JOBS JOBS JOBS JOBS JOBS JOBS**
**Attend the Open house on this Saturday from 10AM to 12 PM.**

**We offer training in:**

Linux/UNIX/SOLARIS Admin.
Microsoft Technologies including .NET.
Oracle DBA.
Data Warehousing.
PeopleSoft.
Networking and other
HOT technologies.
**Classes are forming now and are closing fast. Call us immediately at (609)-750 7120.**

**We are accepting resumes for following positions:**

**People Soft CRM developers.**
**Oracle DBAs.**
**Cisco Network Engineers.**
**SIEBEL Developers.**
**Data warehousing and ETL Developers.**
**VB/ASP/.NET Web developers with Microsoft Certification.**
**Send your resumes to Jobs@mitiweb.com**
**With our excellent Fortune 500 company client resources, we provide placement assistance to qualified candidates. We pay top-notch salaries, and we also provide H1-B sponsorship & Green Card processing assistance.**

## TFAS SUMMER RESEARCH PROJECTS

(FOR HIGH SCHOOL/ COLLEGE STUDENTS)

TFAS will help finding research projects during the summer, in India in Science as well as Liberal arts to help those exceptionally talented and motivated youth to enrich their development and college applications.

Summer student research internship in national laboratories in India can be arranged for interested competent students, up to 4 participants starting form summer 2002. The program duration is for two months, July 1st to August 30th. At present no stipend is available; accommodation can be provided in the guesthouses of the laboratories for those who need. Subsidized lunch of very good quality is available in the Institution's cafeteria. (The mentor will be a nationally well-known scientist and the laboratory and projects will be of cutting edge quality. Most of the mentoring scientists have excellent professional contacts in USA and travel often to USA.) Research projects can be arranged in Liberal Arts in the areas of Health, Education, Environment, Village Development (primary health & education) and Democratic Reforms (Politics). Placement can be secured up to 4 participants, in very renowned organizations, monitored and proctored by an experienced mentor. Duration will be 8 weeks July 1st to Aug 30th 2002. We believe these TFAS sponsored projects in India will be very useful for our youth to learn more about the infrastructure of India as well as getting exposed to our culture & language. In addition to having an enrichment and experience, students will produce original papers. The liberal arts projects are expected to be in Andhra Pradesh towns & villages.

**Requirements:** Minimum age is 15 years. Maturity and Motivation are important. Willing to adapt to Indian standards of living. ALL EXPENSES INCLUDING AIR FARE, BOARDING AND LODGING WILL BE BORN BY THE CANDIDATES. TFAS WILL NOT ACCEPT ANY RESPONSIBILITY OR LIABILITY.

There is an option to drop out after a 2-week trial period if there are unavoidable reasons, but we discourage from dropping out of the program. We want this TFAS Youth project to become successful & wish to continue this project for years to come. Please send your bio-data with a covering letter explaining your interests to: *Janani Krishna, 10 Taylor Run, Holmdel, NJ 07733.*

*Note: The selection of the candidates will be based on the qualifications and interview conducted by the program organizers.*

## TAGDV Drama Competition Results

The Detroit Telugu Association won Best Production for their play "Edaari Koila", based on the story by Madhurantakam Raja Rao. The same play also won the awards for Best Direction, Best Actor and Second Best Actress.

Members from TFAS, NJ won Second Best Production for their play "Jeevannatakam", depicting the day to day husband and wife relations particularly in America, written by Chilumula Shanthikumar. They also won the awards for Best Supporting Actor (Chilumula Shanthikumar), Best Actress (Vanibala Aida), Second Best Actor (Venugopala Krishna Oruganti) and Second Best Director (Chilumula Shanthikumar). Congratulations to all the winners!

The other participants were Telugu Associations from Virginia and Albany.

## Trimurthy Day Accounts

**Venue:** Temple Auditorium - Bridgewater (Temple Co sponsor) **Date:** Saturday, March 16th 2002. 9am - 6pm. **Lunch:** Volunteer Preparation

**Income:**

Donations: $1130
Advertisers: $200
Music CD Stall: $390
Jewelers: $270
**Total Income:** $1990

**Expenses:**

Stamps: $272
Flyers & Booklet: $276
Samosas: $180
Miscellaneous: $378 (Paper products, groceries, flowers, plaques, priest etc)
**Total Expenses: $ 1106**

**Net Savings: $ 884** (TFAS 50% - Temple 50% $442 each). Our sincere 'Thanks' to Kautha Seemanthini for Coordinating the Musical program.

## ఉత్తరాలు:

(1)

ఆర్యా,

న్యాయం కథ చదివేను. చాల బాగుంది. అంత చక్కగా వ్రాసిన రాధిక గారికి నా తరఫున అభినందనలు అందజేస్తున్నాను.

సుమేధ వాళ్ళనాన్నగారి విషయంలో తీసుకొన్న నిర్ణయం చాల బాగుంది. కృష్ణమూర్తిగారు అమెరికాలోనే ఉండబట్టి, తనకున్న ఈ stage మనిషి సహాయం కావాలి కనుకు ఇప్పుడు పెళ్ళాం, పిల్లలు కావాలనిపించింది. ఇక్కడ ఎంతడబ్బు ఉంటే మాత్రం, handicap అయినవాళ్ళకి రోజు జరగడం చాల కష్టం. ఇదే కృష్ణమూర్తిగారు ఇండియాలో ఉండి ఉంటే, ఈ stage లో కూడా భార్యా, పిల్లలు కావాలని కళ్ళువిప్పేవారు కారు. ఎందుకంటే ఆయన దగ్గిర డబ్బు ఉంది కదా! 'కో ' అంటే కోటిమంది వస్తారు. అన్నట్లు ఏ పనిమనిషిని పెట్టుకునో, లేక దగ్గర బంధువుల్ని డబ్బుతో attract చేసుకుని (బీదతనం ఉన్న బంధువులు) ఆయన 'జల్సా' గా గడిపేసి ఉండేవారు. అవేమీ ఇక్కడ జరగవు. అందుకని ఇక్కడ ఇప్పుడు భార్య, డాక్టరు చదివిన కూతురు కావలసి వచ్చింది. ఇప్పుడు వీళ్ళ అవసరం ఎంతైనా ఉంది. 'అటువంటివాళ్ళను ఎప్పటికీ క్షమించకూడదు' అని నా అభిప్రాయం.

ఇట్లు, **పెదపూడి సూర్యమాల, Edison, NJ**

(2)

న్యాయం - రాధిక నోరి, తెలుగు జ్యోతి, ఫిబవరి/మార్చి 2002 - కథ మీద మీ అభిప్రాయం తెలియబర్చగలరు అని వ్రాశారు డా. కిడాంబి.

చదివిన తరువాత ఎలా అనిపించింది అంటే, ఇజ్రయిల్, పాలస్తీనా ఇరుగుపొరుగు దేశాలు. ఇజ్రాయిల్, పాలస్తీనా భూభాగం ఆక్రమించుకొని, కదలనని భీష్మించుకుంది. అంతగా సైనికబలంలేని పాలస్తీనా ప్రజలు సూయిసైడ్ మిషన్ మీద ఇజ్రాయిల్ ప్రజల్లోకి వెళ్ళి,తాము చనిపోతూ కొంతమంది అమాయక ప్రజల్ని తమతో తీసుకొని వెళ్తుంటారు. ఇది నిత్యం జరిగేది. మారణహోమం రావణాసురుడి కాష్ఠం ఆరటం వుండదు. సాధారణ ప్రజల బాధలు తీరటం వుండదు. ఇది నిజం.

యుద్ధం నష్టానికే వస్తుంది అంటారు. ఎవరి నష్టానికి అంటే - సాధారణ మనుష్యులనే గాని, నేతలకి మాత్రం కాదు.

Hate, rage, revenge ఇవే driving force అయినప్పుడు మంచికి ఆస్కారం ఎక్కడవుంది? అలాగే అనిపించింది న్యాయం కథ. ఇందులో కృష్ణమూర్తి స్టూడెంట్‌గా US వచ్చి గర్ల్‌ఫ్రెండ్ నీనాతో కాపురం పెట్టినవాడు. పెళ్లి ప్రక్కన పెట్టినవాడు. పెద్ద బిజినెస్ చేపట్టినవాడు. తెలుగు సినిమాలానే ఆఖరిఘడియల్లో వున్న అమ్మ మనశ్శాంతికోసం జయలక్ష్మి మెళ్ళో మంగళసూత్రం కట్టినవాడు. మరుక్షణంలో ఆవిడ్ని మరచినవాడు.

జయలక్ష్మి - కృష్ణమూర్తి అగ్నిసాక్షిగా పెళ్ళాడిన భార్య. చదరంగంలో బంటు. డైరెక్టుగావున్న కారెక్టరు కాదు.

సుమేధ - డాక్టరు. అందమైనది. తెలివైనది. జయలక్ష్మి కన్నకూతురు. మొదట కృష్ణమూర్తి జయలక్ష్మిని పెళ్ళాడి ఆవిడ తలరాత ఒకలా వ్రాస్తే, తరువాత సుమేధ ఇంకోలా మార్చుతుంది.

ఎలా అంటే, సామాన్యుల జీవితం వాళ్ళ చేతుల్లో వుండదన్నట్లు, వాళ్ళ మాటకు, మనసుకు జీవితానికి విలువలేనట్లుగానే, జయలక్ష్మి జీవితం ఎలా సాగింది? అని తెలుసుకోవాలంటే న్యాయం కథ చదవాల్సిందే.

అర్థంకాని విషయం: ఈ కథ శివరాత్రినాడు జరిగినట్లు తెలుస్తోంది. శివరాత్రి ఫిబవరిలో వస్తుంది. అంటే US లో winter time. Winter అయిన తరువాత spring లో, మొదట్లో వచ్చే చెట్లులో 'magnolia' కూడా ఉంది. కానీ అప్పటికి లాన్ పచ్చగా పెరగడంగానీ, గులాబీలు పూయడంగానీ వుండదు. చెట్లకు లేత ఆకులు కూడా చూడము. మెగ్నోలియా, గులాబీలు, చిక్కని పచ్చగడ్డి అన్నీ కలిపి ఒకే టైమ్‌లో ఏ స్థలంలో వస్తాయో, ఆ స్థలంపేరు కథలో వ్రాస్తే బాగుండేది.

చివరగా కృష్ణమూర్తి సుమేధను చఊసి అచ్చు నాలాగే ఉంది అనుకుంటాడు. సుమేధ కృష్ణమూర్తిని చూసి అచ్చు నాలాగే వున్నాడు అనుకొంటుంది. కృష్ణమూర్తి స్వార్థం వల్ల జీవితం అంటే అవగాహనలేకపోవడం వల్ల జయలక్ష్మిని వాడుకొని వదిలేశాను అంటాడు. జీవితం అంటే సుమేధకు ఎంత అవగాహన వుంది? డాక్టరు. భవిష్యత్తు అంతా బంగారమే. తండ్రి అవసరం ఏముంది? అందుకే ఒదిలేసిందా? ఇలా కృష్ణమూర్తి అర్ధరాత్రి దొంగలా ఫోనుచేసినట్లు జయలక్ష్మికి ఎప్పుడైనా చెపుతుందా? కృష్ణమూర్తిని కలిసినట్లు చెపుతుందా? జయలక్ష్మి జీవితాన్ని శాసించడానికి సుమేధకు వున్న హక్కు ఏమిటి? చూడడానికి ఒక్కలాగే వున్నా ఇద్దరి మనుష్యులు, బుద్ధులు కూడా ఒక్కలాగే వుంటాయా?

Hope, love, peace, ultimate happiness goal గా పెట్టుకొని న్యాయం కథకు అనుబంధంగా రెండవభాగం రాధిక నోరిగారు వ్రాస్తే బాగుంటుందని తలుస్తాను.

ఇట్లు, **బేతనపల్లి బోస్, Fairlawn, NJ**

---

"గంటకు 90 మైళ్ళ వేగంతో కారు నడుపుతున్నట్టు నీమీద కేసు పెట్టబడింది." అన్నారు జడ్జి ముద్దాయితో
"నేనేం నేరం చేయలేదు, సార్? చిన్నప్పటి నుంచీ ప్రతి పనికీ స్పీడు అలవాటు నాకు అంతే." అన్నాడు ముద్దాయి.
"ఓహో.. అలాగా? అయితే రెండువారాల శిక్షని ఇరవై వారాలు పొడిగిస్తున్నాను. ఈ శిక్షని ఎంత స్పీడుగా గడిపేస్తావో చూద్దాం.... "అన్నాడు జడ్జి నవ్వుతూ....

- భూక్యా గోపినాయక్

---



*Bringing you taste of Hyderabad…*

# Deccani

## Authentic Hyderabadi Cuisine

*Food From the Fabled Land of*
*Hyderabad (Deccan), India*

**Biryanis * Kebaabs**
**Kheema * Naan aur Rotiyan**
**Baghara Baingan * Mirchi-ka-Salan**
**Double-ka-Meetha * Khubani-ka-Meetha**
**And much more…………..**

Saath Samunder Paar,
Hyderabadi Khana!
Parivaar Ke saath,Zaroor Aana!

***Celebrate your Birthday with us and take $10 Off***

691 Route1South & Wooding Avenue, Edison NJ 08817
Tel 732 819 9110, 732 819 0404, e:dndfoods@yahoo.com
(Former Madras Gardens/Mothi Mahal location)

**Introducing Lunch Buffet for only $8.95**
**Monday, Wednesday, Thursday and Friday from 12 Noon onwards**
**Includes Rice with: Two Vegetable Curries, Daal or Sambar,**
**Tandoori Chicken/Chicken/Lamb Curry, Papad, Salad and Dessert**
**with Naans served fresh at the table.**

*Bringing you Home Food……*

# Dakshin Café

A South Indian Tiffin Home

**Separate Exclusive Vegetarian Kitchen**
**Personalized, attentive 'Service with a Smile'**
**Conveniently located, with ample parking**
**Wide selection of Tiffins and full Meals**
**Traditional South Indian 'Tumbler Coffee' is our special attraction**
**OPEN ALL SEVEN DAYS**

691 Route1South & Wooding Avenue, Edison NJ 08817
Tel 732 819 9110, 732 819 0404, e: dndfoods@yahoo.com

*(Former Madras Gardens location)*

# ఉగాది, యుగాది

ఈ ఉగాది సంవత్సరం మార్చి 13, 2002, శనివారం తెల్లవారుఝామున 2.53 గంటలకు క్రొత్తసంవత్సరం ప్రారంభమయింది. ఉగాదిని యుగాది అని కూడా అంటారు. హిందూదేశంలో మహరాష్ట్రులు, కర్ణాటకులకు, మాళవీయులందరూ ఈ పండుగ జరుపుకుంటారు. మరి జనవరి 1 వ తేదీన న్యూయియర్ అంటారు కదా. ఆ రోజుకు, ఈ రోజుకు తేడా ఏమిటి అనే ప్రశ్న ఉదయించవచ్చు. 'సూర్యమానం ప్రకారం మనం సూర్యుడు తూర్పున ఉదయిస్తాడని మనమంతా ఒప్పేసుకుంటున్నాం. కానీ నిజానికి సూర్యుడు రోజూ తూర్పున ఉదయించడు. డిసెంబరు 21 నాటికి ఆగ్నేయమూలకి జరుగుతాడు. అక్కడనుండి ఉత్తరముఖంగా ప్రయాణం చేసి, జూన్ 22నాటికి ఈశాన్యానికి జరిగి, ఉత్తరాయనం పూర్తిచేసి మళ్ళా దక్షిణముఖం పడుతాడు. ఈ ముందూ వెనకా తిరుగుడులో ఏడాదికి రెండురోజులే, అంటే మార్చి 21న, సెప్టెంబరు 23న మాత్రం సూర్యుడు నిజంగా తూర్పున ఉదయిస్తాడు. ఈ మార్చి 21ని వసంతవిషువత్ అని, సెప్టెంబరు 23 ని శరద్విషువత్ అని, డిసెంబరు 21ని దక్షిణాయనాంతం అనీ, జూన్ 22ని ఉత్తరాయనాంతం అనీ పిలుస్తాం. సూర్యగమనం దృష్ట్యా ఈ నాలుగింటిలో ఒకటిని సంవత్సరాదిగా ఎంచుకోవడం శాస్త్రరీత్యా సమంజసం.' (వేమూరి వేంకటేశ్వరరావు గారి వ్యాసం, మార్చి 1991 తెలుగు జ్యోతి) కానీ డిసెంబరు 25 న క్రీస్తుజనన సందర్భంగా జనవరి 1 ని సంవత్సరాది అంటూ క్రీస్తు శకాన్ని ప్రారంభిస్తూ పాశ్చాత్యులు నిర్ణయించారు. మన భారతీయులు చాంద్రమానం ప్రకారంగా చంద్రుడు చైత్రమాసంలో శుక్లపక్ష పాడ్యమినాడు అశ్విని నక్షత్రం వుండే రోజు సంవత్సరాదిగా నిర్ణయించారు. ఇదే రోజున సూర్యుడు మేషరాశియందు ప్రవేశిస్తాడు. ఈ నాడే వసంతఋతువు కూడా ప్రారంభమవుతుంది.

ఉగాదినాడు తెలుగువారు ఉషఃకాలంతోనే అభ్యంగనస్నానం చేస్తారు. కలవారు, లేనివారు కూడా కొత్తబట్టలు కట్టుకుంటారు. ఇండ్లతనవాకిళ్ళలోను మామిడాకుతోరణాలతోనూ, పూలదండలతోనూ అలంకరిస్తారు. ఇంటి భవంతిని అలికి ముగ్గులు పెట్టి మండపం నిర్మించి నూతన పంచాంగాన్ని, ఆ సంవత్సరాధిదేవతను పూజిస్తారు. ఆతరువాత 'ఉగాది గొజ్జు లేక పచ్చడి' - క్రొత్త మామిడిముక్కలు - వగరు, క్రొత్త చింతపండు - పులుపు, వేపపూత -చేదు, క్రొత్త బెల్లం - తీపి, పచ్చిమిరపకాయముక్కలు - కారం, ఉప్పు గసగసాలు - ఉప్పు మొదలైన షడ్రుచుల మిశ్రమం, నేతి తిరగబోత - సేవిస్తారు. అంటే జీవితం ఈ మంచిచెడుల కూడలి అనీ, సంవత్సరంలో కలుగుబోయే వైషమ్యాలకు ఆవేదన చెందకుండా, నిత్యజీవితంలో హెచ్చుతగ్గులు పాటించక అభిమానంతో ఈ షడ్రుచులను చవిచూసి ఎలాంటి పొరపొచ్చాలు లేకుండా సమైక్యతాభావంతో జీవించాలని ఈ ఉగాది పచ్చడి మనకిచ్చే సందేశం.

ఆతరువాత ఇష్టులతో మృష్టాన్నం సేవించి పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకుంటారు. క్రొత్తపనులు ప్రారంభిస్తారు. భోజనానంతరం ఒకచోట సమకూరి పంచాంగశ్రవణం చేస్తారు. పంచాంగం అంటే తిథి, వార, నక్షత్ర, కరణ, యోగములనే అయిదు అంగములు కలది అని అర్థం. మానవ జీవితం ప్రకృతిపై ఆధారపడియుందని, నవగ్రహాల కదలికలను బట్టి భవిష్యత్తు నిర్ణయమవుతుంది కాబట్టి వాటి స్థితులను నిర్ధారించి రాబోయే సంవత్సరంలో కలుగబోయే రాజపూజ్యావమానములు, ఆదాయవ్యయాలను, యోగములను, వర్షాధిక్యత, లేమితనం మొదలగు కందాయఫలాలను తెలుసుకుంటారు. ఆ తరువాత పండుగ సమావేశాలలో కవితాగోష్టులు, నృత్యగీతవేడుకలు జరుపుకుంటారు. ఈ మొదటి పండుగ మన సంస్కృతిని, ప్రకృతి శోభను మనకు గుర్తుచేస్తుంది అందుకే ఈ ఉగాది శోభాయమానం, ఈ వసంతం నిత్యసంతసం.

- కిడాంబి రఘునాథ్

# Ugadi - Yugadi

'Ugadi' - The Telugu New Year Day. began on March 13, 2002 at 2.53 AM. This is also knows as 'Yugadi' - Starting of a celestial cycle. This day is celebrated as a New Year Day by people from Maharashtra, Karnataka and Orissa. But what about the "New Year Day" celebrated on January 1 every year? According to the solar cycle, the sun never really rise on east every day. On December 21, he rises on South East corner and moves towards North and on June 22 he rises on North East and then again starts his journey towards south. He rises on east only on March 21st and on September 23rd only. March 21st is the start of Spring, September 23rd is the start of Fall. December 21st is called the end of Southern March and the June 22nd the end of Northern March. But, after the birth of Christ on December 25th, January 1st is fixed as the start of the New Year by the inhabitants of Western Hemisphere. Indians follow Lunar Calendar. The day when Sun gets into the Zodiac sign, Aries, and the moon enters the first day of full moon cycle in the month of Chaitra with the Ashwini star closer to the moon, is considered as the New Year Day by us.

On the New Year Day, the day for Telugus start with taking head bath (symbolizing self-purification), wearing new clothes (symbolizing freshness) and offering prayers to God and to the new almanac. Then they eat a mixture consiting of fresh mango chips, fresh neem leaves, fresh jaggery, fresh tamarind, pieces of red peppers and salt. The symbolism is that one has to be aware of human emotions which could be sweet, sour, bitter, hot, saltish etc. One has to lead a life unifying all these tastes.

Afterwards, friends and relatives join together to celebrate the festival with dance, dramas and also listening to the new almanac which lists the forthcoming good and bad things in the following year. Ugadi symbolizes the start of spring and joy.

**- Kidambi Raghunath**


A passion is forever
SONA
JEWELLERS
22 kt Gold Diamond Center
16 Marconi Avenue, Iselin, NJ 08830
Ph: 732-283-4768
Fax: 732-283-7383
E-mail: sonj@aol.com
DIAMOND GIA GRADUATE
In dazzling diamonds and shimmering gold
Sona Jewelers creates designs that remain
With every woman as her most treasured fantasy

# ఉగాది లెక్చర్!

—పురాణం సీత

పండగల అందమంతా పల్లెటూళ్ళలోనే. పట్టణాలలో పండగలు బంతిపూల ముందు ప్లాస్టిక్ పూలలా వెలవెల పోతాయి. జనవరి ఫస్ట్ వచ్చిందనుకోండి- పల్లెటూళ్ళలో జనవరి ఫస్ట్ పండగ అంటే అంతా వెర్రి వాళ్ళ కింద కట్టి మనల్ని చూసి నవ్వుతారు. పూర్వం అట్లతద్ది, ఉండ్రాళ్ళ తద్ది వచ్చిందంటె తెల్లారగట్ల నుంచి ఆడ పిల్లల ఆటలు పాటలు మొగపిల్లల అల్లరి ఊరు ఊరంతా పండగ చేసుగున్నట్టు వుండేది. పండగల్లో లాంఛనంగా చేసుకునే పండగలంటూ లేవు. ఆగస్టు పదిహేను, రిపబ్లిక్ డే, అక్టోబరు2గాంధీ గారి పుట్టినరోజు, నవంబరు14నెహ్రా పుట్టినరోజు తప్ప. ఆ మాట కొస్తే శ్రీరామనవమికున్నంత పాప్యులారిటీ నెహ్రా గారి పుట్టిన రోజుకుండదు. మా చిన్నప్పుడు అట్లతద్ది, ఉండ్రాళ్ళ తద్ది పండగలకు గుమ్మాల ముందు, కాలవ రేవులో, చెరువు గట్ల మీద పల్లేరు కాయలు జల్లేవారు అవి తొక్కిన ఆడవాళ్ళు అందరిని నానామాటలు అని తిట్టరాని తిట్లు తిట్టేవారు. ఇలాంటి అల్లర్లు చేసేదంతా పిల్లలే. మళ్ళీ ఆ తిట్టిన వారికి కూడా ఈ పిల్లలు ఎవరో తెలిస్తే వాళ్ళనేమీ అనరు. నిజానికి పెద్దవాళ్ళ చేత తిట్లు తినడం దీవెనలే. అపోజిషన్ వాళ్ళు అధికార పార్టీ వాళ్ళని తిట్టారనుకోండి, అధికార పార్టీ వాళ్ళు అపోజిషన్ వాళ్ళని మళ్ళా తెగ తిడతారు. మళ్ళీ వీళ్ళు బయట కలుసుకుంటే హల్లో హల్లో అని ఎంతో మర్యాద చేసుకుంటారు. ఇదంతా ఖరీదైన మాయా నాటకం.

మన పెళ్ళిళ్ళలో పూర్వం బూజం బంతులని వుండేవి. బంతి దగ్గర విస్తట్లో వేసిన లడ్డూలు, బూర్లు, తదితర పిండి వంటలతో పెళ్ళివారు కొట్టుకునేవారట. నిజంగా వాళ్ళ చేతికి కర్ర ఇస్తే కొట్టుకోరు. ఇప్పుడలాటి అల్లర్లు లేవు. ఇప్పుడంతా ఎలక్షన్ కక్షలూ పొడుచుకు చావటాలే. పూర్వం యుద్ధాలలో వీరులు ఒకరి ఎదురుగా ఒకరు నిలబడి ఒకర్నొకరు దెబ్బకుని ఆ తర్వాత యుద్ధాలు చేసేవారట. ఇపుడు యుద్ధ నీతి కూడా దొంగ ముండ నీతి అయి కూర్చుంది. టెర్రరిజమ్ టెర్రరిజమ్ అంటారు. టెర్రరిజమ్‌లో వీరత్వం ఎక్కడ వచ్చింది! ఎవరో దిక్కుమాలిన వాళ్ళ మీద, పిల్లల మీద, రోడ్డు మీద పోయేవాళ్ళమీద బాంబులు వేయడం, పిస్తోలు పేల్చడం, తుపాకి కాల్చడం ఘన కార్యం అనిపించుకుంటుందా. మహాభారత కాలం లోను, రామాయణ కాలంలోను చీకట్లో యుద్ధాలు చేసేవారు కాదు. సూర్యాస్తమయంలో పోరాటాన్ని నిలుపు చేసేవారు. నాగరికత పెరిగినకొద్దీ హింసాకాండ మెరుగులు దిద్దుకుంటోంది. నక్సలైట్లు వున్నారనుకోండి వారు దేశ భక్తులని, గొప్ప దేశ భక్తులని వారికి వారే అక్షింతలు వేసుగుని ఆనందిస్తూ వుంటారు. పోలీసులు దేశభక్తులు కారు. వారు రాజభక్తులు. రాజు గారిది ఏ కులమైతే వారిది అదే కులము. రాజు గారిది ఏ మతమైతే వారిది అదే మతము. రాజు గారిది మెల్లకన్ను అయితే వీరిదీ మెల్లకన్నే. రాజుగారిది గుడ్డికన్ను అయితే వీరిదీ గుడ్డికన్నే.

పట్టణాలలో ఊరేగింపులు, బందులు, నిరసనలు, స్ట్రైకులు ఇవే పెద్ద పండగలు. హోలీ వుందనుకోండి. దాన్ని వసంతోత్సవము అని ఉత్తర దేశం అంతా ఆనందంగా జరుపుకుంటారు. మనవాళ్ళు పెళ్ళిళ్ళలో వసంతాలు చిమ్ముకునేవారు. అందుకే తెలివి తక్కువ వాధు తల్లితో వసంతం ఆడినట్లు అనే సామెత వచ్చింది.

శ్రీరామ నవమి పందిట్లో సీతారామ కళ్యాణం జరిగాకే ప్రజలంతా వసంతాలాడేవాళ్ళు. దాని అవశేషమే కాబోలు పంచాయతీ ఎన్నికలలో నెగ్గినవాళ్ళు బుక్కాలు, వసంతాలు జల్లుకుంటూ వుంటారు. ఆఫ్ట్రాల్ ఎన్నికలు ఒక రకమైన క్రీడల లాంటివి. ఆటలో అర్టిపందు అన్నట్లు తీసుకోవాలే కాని గెలుపులు, ఓటమిలు తీవ్రమైన విషయాలు కావు. శత్రువు పట్లకూడ ధర్మంగా, నీతిగా, ఉదారంగా ప్రవర్తించడమే గొప్ప రాజనీతి. సుమతీ శతకకారుడు కూడ "చంపదగిన యట్టి శత్రువు తన చేత చిక్కెనేని కీడు చేయరాదు పొసగ మేలు జేసి పొమ్మనుటే చాలు" అన్నాడు. అందుచేత నిజానికి మనకి శత్రువు ఎవడు? ఎక్కడ వున్నాడు? ఉంటే మనలోనే వుండాలి. మనకు మనమే శత్రువులం. అందుకే "తన కోపమె తన శత్రువు" అన్నాడు. శ్రీ కృష్ణ నిర్యాణానికి ముందు యాదవులు తప్ప తాగి ఒక మునిని అవమానించినపుడు ఏం జరిగిందో గుర్తుంది కదా. యాదవ కులానికి ముసలం పుట్టింది. అంచేత శ్రీ కృష్ణని తాలూకు అని విర్రవీగిన యాదవులే శ్రీ కృష్ణ నిర్యాణానికి కారణమైన ముసలపు ముక్కని సృష్టించి తెచ్చారు. అంచేత ఎవరి ముసలాన్ని వారు సృష్టించుకోకుండా జాగర్త పడాలి.

కృష్ణాష్టమి వుందనుకోండి ఉట్టి కొట్టడం ఆ సరదా అంతా అదో యెత్తు. ఆనాడు ఎగబడి పాలు తాగే పసిపిల్లల ముఖాలలో శ్రీకృష్ణుడు కనిపిస్తాడు అంటారు లక్ష్మణ యతీంద్రులు. మనకి కళ్ళు మూసుగుంటే కృష్ణుడు, రాముడు కనిపిస్తారు కాని మార్క్స్ మావో కనిపించరు కదా. ఎంత ఫారిన్ రిటర్నుడు అబ్బాయి అయినా పెళ్ళిలో బాసికం కట్టుకుంటాడు, పంచె కట్టుకుంటాడు, వారి వారి కులాచారాలను ఆచరిస్తాడు. పెళ్ళికూతుళ్ళులు కూడా అంతే. నైట్ డ్రెస్‌లు వేసుకుని ఎవరూ పెళ్ళి చేసుకోరు కదా. పెళ్ళి మూఢాచారము అంటుంటే కొంతమంది, మళ్ళీ అందులో హేతువాదం పెళ్ళి, నాస్తికం పెళ్ళి, సంప్రదాయం పెళ్ళి అని ఇన్ని రకాలెందుకు!

పండగలలో ఉగాది పండగ, వసంతోత్సవం తరువాత మామిడికాయలు వస్తున్నపుడు, వేప పూత జోరుగా వున్నపుడు వస్తూ వుంటుంది. కొంతమంది కవులు ఇప్పుడు ఎందుకు వచ్చావు ఉగాది అంటూ ఉగాదిని వెళ్ళిపొమ్మని తిడుతూ పద్యాలు రాస్తారు. కోయిల కూతలు, మామిడి పూతలు, కొత్తబెల్లం, కొత్త చింతపండు రుచి వీటిని పొగుడుతూ మెచ్చుకుంటూ కవిత్వాలు రాసేవాళ్ళని పండగ కవులని, డబ్బాగాళ్ళని వీర విప్లవ కవులు, వారి అభిమానులు తిడుతూ వుంటారు. అసలు వీర విప్లవ కవులకు ఉగాదులు లేవు. ఉషస్సులు లేవు. వారు కృష్ణ శాస్త్రిని తిడతారు. విశ్వనాథని తిడతారు. వారికి ఎండు మిరపకాయలు ఎర్రమల్లెలులా కనిపిస్తాయి. ఎల్లరు కలిసే శుభవేళ పండగ సమయంలో పిశాచాల గురించి గుర్తు చేసుకోవడం ఎందుకు?

"నాన్నా, నాన్నా ఈ రోజు 'చిత్ర లహరి' వుంది. టీవీ పెట్టవూ!" అంటూ అడిగారు బాలు, రాజు చేస్తున్న హోం వర్క్ ప్రక్కన పెట్టి.

"సరే! పెడతాను గాని టీవీ చూశాక మీ హోం వర్క్ పూర్తిచేయాలి!" అన్నాడు సుబ్బారావ్.

"సరే నాన్నా" తలూపారు ఇద్దరూ

టీవీ ఆన్ చేశాడు సుబ్బారావ్. తను కూడా చూచున్నాడు పిల్లల్తో పాటు.

టీవీలో ఏవో అడ్వర్టయిజ్‌మెంట్స్ వస్తున్నాయి. ఆసక్తితో చూస్తున్నారంతా. సుబ్బారావ్ కూడా.

ఓ అడ్వర్టయిజ్‌మెంట్ ఇలా వస్తోంది.

ఓ నడి వయస్కుడు మోటార్‌బైక్ స్టార్ట్ చేశాడు. అతని వెనుకే మరో యువతి కూర్చోవడంతో అతడు బైక్‌ని ముందుకి దూకించాడు. ఆమె జోక్స్ వేస్తున్నట్లుంది కాబోలు ఇద్దరూ నవ్వుకుంటున్నారు. ఆమె కట్టుకున్న చీర గాల్లోకి ఎగురుతోంది.

ఇది చీరల అడ్వర్టయిజ్‌మెంట్ ఏమో అనుకున్నాడు సుబ్బారావ్. కాని అలాంటి సూచనలేవీ కనబడడం లేదు.

## అడ్వర్టయిజ్‌మెంట్

అలా వాళ్ళిద్దరూ దూసుకువెళ్తున్నారు. ఆమె పైట గాల్లో ఎగురుతోంది. ఇద్దరూ ఓ గర్ల్స్ కాలేజి ముందాగారు. ఆమె దిగి టాటా చెప్పింది. బదులుగా అతడు చెయ్యూపి బైక్‌ని కదిలించాడు.

చూస్తున్న సుబ్బారావ్‌కి ఈ అడ్వర్టయిజ్‌మెంట్ ఏమిటో అర్థం కావడంలేదు.

ఆమె కాలేజీ లోపలికి వెళ్ళింది. ఆమె పైట మాటి మాటికీ భుజం మీంచి జారుతోంది. దాన్ని సర్దుకోవడానికి నానా అవస్థ పడుతోందామె. ఇంతలో ఆమె స్నేహితురాళ్ళు వచ్చి పలకరించారు. అంతా కలిసి వాళ్ళ క్లాస్ రూమ్స్ వైపుగా వెళ్తున్నారు కబుర్లు చెప్పుకుంటూ. మిగతా అమ్మాయిలంతా నవ్వుతూ, తుళ్ళుతూ మాట్లాడుతున్నారు. ఈ అమ్మాయి మాత్రం పైటను సర్దుకుంటూ నానా అవస్థ, ఇబ్బందీ పడుతోంది.

ఓ అమ్మాయి "నువ్వేమిటి అలా దిగులుగా వున్నావ్" అని అడిగింది.

"ఏం లేదే! నా పైట మాటి మాటికీ జారుతోంది!" మొహం మరీ ఇబ్బందిగా పెడుతూ అంది.

"ఎందుకూ, నువ్వు హనుమాన్ బ్రాండ్ గుండు సూది పెట్టుకోలేదా?" అడిగిందామె.

"హనుమాన్ బ్రాండ్ గుండుసూదా?" ప్రశ్నార్థకంగా చూసింది ఈ అమ్మాయి.

"అవును! మేమంతా ఎల్లప్పుడూ నాణ్యత, మన్నిక గల హనుమాన్ బ్రాండ్ గుండుసూదులనే, మా పైటలు జారిపోకుండా వాడతాం!" అన్నారు ఆ అమ్మాయిలంతా ఓ గుండుసూదిని చేతిలో పట్టుకుని నవ్వుతూ.

ఇప్పటివరకు తను చూసింది గుండుసూదుల అడ్వర్టయిజ్‌మెంటని తెలిసిన సుబ్బారావ్‌కి నవ్వాలో, ఏడవాలో తెలీలేదు.

— కొంజర్ల శ్రీకాంత్

# నా భావవీధిలో బులుసు లక్ష్మిగారు

- రాధికా శాస్త్రి, **Allentown, PA**

(శ్రీమతి బులుసు లక్ష్మిగారు, శ్రీ సూర్యనారాయణగారలు 1956లోనే ఈ దేశానికి వలసవచ్చి అప్పుడు వచ్చిన తెలుగువారికి అండదండగా ఉండేవారు. కళాభిమానులు. వారింట్లోనే ఎన్నో కార్యక్రమాలు జరుపుతుండేవారు. ఆవిడ మహాకవి శ్రీ మల్లాది రామకృష్ణశాస్త్రిగారమ్మాయి. తెలుగుజ్యోతిని క్షుణ్ణంగా చదివి అభినందనలను తెలుపుతూండేవారు. ఏ సాహిత్య, సంగీత కార్యక్రమాన్ని ఏర్పాటుచేసినా ఆవిడ ముందుగా పిలిచి తనకు, తన స్నేహితులకూ టికెట్లు కొనేవారు. శ్రీమతి లక్ష్మిగారు మే 8, 2001నాడు అకస్మాత్తుగా పరమపదించారు. ఆమె స్మృత్యర్థం ఈ శ్రీమతి రాధికాశాస్త్రిగారు గత యేడాది వ్రాసిన వ్యాసాన్నిక్కడ ప్రచురిస్తున్నాము. .. కి.ర.)

ఆ రోజునుండీ నాల్గురోజులు మూవర్స్ వచ్చి ప్యాకింగ్ చేస్తారని, ఉదయమే స్నానం పూర్తిచేసుకుని వాళ్ళకోసం ఎదురుచూస్తున్న సమయంలో ఫోను మ్రోగింది. అప్పుడు ఉదయం 7.30 గంటల సమయం. అంత ప్రొద్దుటే ఎవరు పిలుస్తున్నారో అనుకుంటూ రిసీవరు అందుకున్నాను. పిలిచింది స్నేహితురాలు వసుంధర. విన్నది దారుణమైన వార్త. బులుసు లక్ష్మిగారు ప్రమాదపరిస్థితిలో ఉన్నారని తెలిసింది. అప్పుడే డోర్‌బెల్ మ్రోగడం విని తలుపుతెరిస్తే మూవర్స్ ఆరుగురు లోపలికి వచ్చారు ఐడెంటిఫై చేసుకుంటూ. లోపల లక్ష్మిగారి విషయం కలతపెడుతూన్నా, వాళ్ళతో హడావిడిగా ఉన్న నాకు, ఆ సాయంత్రం మళ్లీ ఫోను వచ్చింది. సావిత్రిగారు మాట్లాడి పరిస్థితి చెయ్యిదాటిపోయిందనీ, లైఫ్ సపోర్ట్‌కూడా మరునాడే తీసివేస్తున్నారనీ చెప్పారు. అప్పుడుకూడ లక్ష్మిగారిని చూడడానికి వెళ్ళలేకపోయాను. మనసు స్తబ్దుగా అయిపోయింది. డినయిల్ స్టేట్‌లో వుంది. రెండురోజుల క్రిందట బాగా ఉన్న మనిషి, ఈ రోజు లేరంటే ఎలా నమ్మడం? ఆవిడ ఏదైనా అనారోగ్యంతో బాధపడుతున్నారా అంటే అదీలేదు. మూవర్స్ యింటిలోని సామగ్రినంతా ట్రక్‌లో లోడ్‌చేసుకొని వెళ్ళిపోయారు. మేముకూడ మా క్రొత్త మజిలీ అలెన్‌టౌన్ చేరుకున్నాం. తర్వాత నాలుగురోజులకు కానీ లక్ష్మిగారు గతించిన విషయం నిజమని నాకు తెలిసిరాలేదు. ఏవో సామానులు అన్‌పాక్ చేస్తున్న బుర్రలో ఏదో వ్యధ దొలుస్తోంది కుమ్మరిపురుగులా. కనీసం పన్నెండవరోజు కార్యక్రమానికి వెళ్ళి, ఆమెకు ప్రణతులర్పించుకోవడం నా కనీసధర్మమని, ఆరోజు వారింటికి వెళ్ళి, అక్కడు ఒక కుర్చీలో కూర్చుని చూస్తున్నాను - చూడడమే కాదు, వింటున్నాను కూడ శ్రద్ధగా - పూజారి చేయిస్తున్నవన్నీ. నా మనసులో వేరొక భావపరంపర ఉరకలు వేస్తోంది.

ఈ కర్మకాండ అంతా అలా చేయాలని శాస్త్రం చెప్పింది. లేకపోతే ఆ ప్రేతాత్మకు విడుదల లేదని. లోకం కోసం చేస్తారు అంతా. కాని లక్ష్మిగారికవన్నీ అవసరం లేదనిపించింది. పంతులుగారు గోదానం పుచ్చుకుంటూ ఏదో అంటున్నారు - వైతరణీనది దాటి ఆవలివైపుకు చేరడానికి, ఆ గోవు తోకపుచ్చుకుని జీవి వెడుతుందట. అప్పటినుండి ప్రేతశబ్దం పోయి వసువు అవుతారనీ.

కానీ బులుసు లక్ష్మిగారు ఎటువంటి వ్యక్తి? ఆమె ఆత్మకు ఇవన్నీ అవసరమా? ఇలా సాగుతోంది నా మానసిక సముద్రాల తరంగాల ఘోష.

లక్ష్మిగారి వ్యక్తిత్వం పైకి మనకు తెలిసినదానికన్నా చాలా లోతైనది. మరింత గంభీరమైనది. మనస్సును సముద్రంతో పోలుస్తారు కవులు, ఆధ్యాత్మికవేత్తలు. లక్ష్మిగారి మనస్సు సముద్రునివలె లోతైనది. గంభీరమైనది. ఉదాత్తమైనది. వీటన్నిటినీమించి మరింత లోకకల్యాణకారిణి కూడా. ఆవిడ తనజీవితంలో అనేకులకు ఆశ్రయమిచ్చారు. అండగా నిలిచారు. అడిగినవారికి లేదనకుండా సహాయం చేశారు. ఆ విషయంలో ఆవిడ భర్త కీ.శే. బులుసు సూర్యనారాయణగారి అండదండలు ఆవిడకు పుష్కలంగా లభించాయి. దేశంలో అనేకులు ఈ దంపతుల ఆదరాభిమానాలు పొందినవారే. బులుసు లక్ష్మిగారి పేరు తెలియనివారు న్యూజెర్సీలో అరుదు. అందరికీ ఆవిడ ఆత్మీయురాలే. ఆమె నిర్మలమైన దర్పణం ఆ అద్దంలో ఆమెను తన ఆత్మీయురాలుగా భావించుకునేవారో, ఆ ఆప్యాయతను ఆమెలో చూడగలిగేవారు. తల్లిగా, అక్కగా, అన్నగా, తమ్ముడిగా, ఇలా ఏ అనుబంధం ఆమెలో చూడాలని కోరితే, ఆ ప్రేమమయి దర్పణంలో అది పుష్కలంగా కనిపిస్తుంది.

నేను కొన్ని సంవత్సరాల క్రిందట అనారోగ్యంతో బాధపడుతున్నప్పుడు అన్నారొక రోజు, 'పరవాలేదమ్మా, తగ్గిపోతుంది' అంటూ. చిన్నప్పుడు ఏదైనా దెబ్బ తగిలినా, కడుపునొప్పివంటివేమైనా వచ్చినా, మా అమ్మగారిచేత మంత్రం వేయించుకువేదాన్ని. నొప్పి తగ్గిపోయేది. ఆవిడతో మాట్లాడుతూంటే అలాగే అనిపించేది. యూ ఆర్ స్పెషల్ అంటూండే వారు ఫోనులో మాట్లాడేటప్పుడు. మనందరినీ అలాగే చూసేవారు. ఆవిడ అజాతశత్రువు. ఆవిడకందరూ మిత్రులే. ఆప్తులే. మా కుటుంబాలలో ఏ శుభకార్యాలు జరిగినా, ఆవిడ స్వయంగా వెళ్ళినా, వెళ్ళలేకపోయినా, తన ఆశీస్సులతో బహుమతి పంపించేవారు. లక్ష్మిగారు మా యిళ్ళకు వస్తే అదొక నిండుతనం. తెలియని తృప్తి. అడిగినప్పుడు తన సలహాలనిచ్చేవారు. అంతేకాని, ఎప్పుడు ఎవరి జీవితాలలోనూ అనవసరంగా కలిపించుకునేవారు కారు. మనందరి కష్టసుఖాలు తనవిగా విని, ఓదార్పుగా మాట్లాడేవారు. తనకేమైనా వ్యథలున్నా ఎవరికీ చెప్పేలేదు. అది ఆవిడ స్వభావానికి విరుద్ధం.

ఆవిడ కర్మయోగి. తన గృహస్థధర్మాన్ని నెరవేరుస్తూ తనకుతాను యోగినిలా ఉండేవారనిపిస్తుంది.

"కర్మణ్యేవాధికారస్తే మాఫలేషు కదాచన......" కర్మ చెయ్యడంవరకే వ్యక్తికి అధికారం వుంది. కానీ, ఆ కర్మల ఫలితాలపై మాత్రం లేదనే గీతా బోధ లక్ష్మిగారి జీవితంలో నగ్నసత్యం. ఆమె తన వృత్తిధర్మంలోగాని, వ్యక్తి గత జీవనరంగంలో గాని, చేసిన పనులన్నీ, ప్రతిఫలాపేక్ష లేకుండానే చేశారు. అటువంటి ఉన్నతమనస్కులు చేసేపనులన్నీ ధర్మబద్ధంగా ఉంటాయి. ఇటువంటి నడతగల లక్ష్మిగారు కర్మయోగికాక మరెవరు?

తను జీవించినకాలపరిధిలో ఎదుటివారికి సహాయం చెయ్యడమేగాని, పొందడం ఎరుగని వ్యక్తి. చివరలోకూడ ఎవరికీ బరువుబాధ్యత లేకుండా స్వచ్ఛంద మరణం కోరుకున్నట్లుగా శరీరం వదలివెళ్ళిపోయారు. ఆవిషయంలో భీష్ముడివంటివారని మనం అంటే సందేహం ఉండదు. భీష్మునికన్నా మిన్న అన్నా పొరపాటుకాదేమో యిప్పటి

లోక వ్యవహారదృష్టిచేత. ఎందుచేతనంటే తన దేహంలోని అంగాలను కూడా యితరులకు ప్రాణంపోసేవిగా యిచ్చి వెళ్ళిపోయారు.

" యం ప్రాప్య న నివర్తంతే తద్ధామ పరమం మమ."

పుణ్యలోకాలని చెప్పబడిన స్వర్గ, ఇంద్ర, బ్రహ్మలోకాలకు చేరిని పుణ్యజీవులందరూ తమ పుణ్యం క్షీణించినతరువాత మరల మర్త్యలోకానికి వెళ్ళవలసినవారే (క్షీణేపుణ్యే....). కాని ఈ పై చెప్పబడిన 'పరమాంగతిం' ఎటులవంటిదంటే, దానికి నాశం, మార్పు లేదట. అటువంటి ఉత్తమమైన ఆధామం తనదనీ, ఆ గమ్యం ఏ మహాత్ములు చేరుకుంటారో వారు వెనుకకు తిరిగిరారనీ, అంటే జన్మరాహిత్యమైన శాశ్వత పరమపదం పొందుతారనీ భగవంతుని గీతావాక్యం. లక్ష్మిగారు పరమాత్మలో లీనమై ఒకటిగా అయిపోయిన ధన్యురాలు.

ఆమెనుగూర్తి తలచినప్పుడుగానీ, మాట్లాడుతున్నప్పుడుగాని, నేను భూతకాల క్రియ వాడను. ఎందుకంటే she is ever present. ***

## శ్రావణి

పంచాంగం చెప్పిందొక
మాసం అపురూపమ్మని
మంత్రాక్షర లిఖితమ్మని
లోకానికి తెలియచెప్పి
మార్గం తాను చూపింది
శ్రోణమాస దర్శేష్టికి
పూర్ణసోము మాసేష్టికి
సంధిరూప పర్వమ్మని
తగినది ఆ కాలమంది
శ్రావణ నక్షత్ర గరిమ
షోడశ కళా ప్రపూర్ణిమ
అనధ్యయన తితులైనా
జనన మరణ రహితత్త్వం
ఉద్ఘాటనలు చేసింది
అన్వర్థం కాకేం మరి
సాధక జనాభిముఖమది
హృదయానికి అధిష్ఠాన
దేవత ఎవరో తెలుసా
పున్నమి చంద్రుడే కాక
అమావాస్య నాడుకూడ
ఎగసిపడే చిత్రాలను
కళవెళ పెట్టేట్టివాడు
కళలను పదహారింటిని
కుప్పలుగా కూడబెట్టు
కున్నాడె అతగాడే
నిశానగరి కధిపతితా

ప్రేమకథల చెలికాడట
మనసుకు కారణమీతడు
బుద్ధి కైర వాలకి పతి
ఉత్తుంగోద్వేగ భావ
వింతరాగ సంరంభపు
వికారాలకొస్పదుడట
నభోవీధి సంచరించి
పక్షానికి ఒక్కమాటు
గతితప్పక సంధికూర్చు!
మానవ అస్తిత్వానికి,
ఎడదకారణ మైనవాడు!
పృధివ్యంతరిక్షాల్లో
సంకల్పవికల్పాలను
ఎఱిగి అక్కరాలతల్లి
మంత్రాలే ప్రమాణమని
అవిచ్ఛిన్నపువెల్లంది
శుక్లపక్ష భాగానికి
వేదాధ్యయనమ్మేవిధి
కృష్ణపక్షకాలానికి
శాస్త్రాధ్యయనం నిగమం.
మానసమొక యజ్ఞశాల
కోరికలవి పశువులంది
సమిధలుగా వ్రేల్చమనుచు
విధులనెన్నో చెప్పింది
శ్రవణ రూపి శ్రుతిరూపి
మంత్రాక్షర సుశ్రావణి

-శారదాపూర్ణ
**Flossmoor, IL**

## ఉగాది బాట

ఆంధ్రులకు ఆనందోత్సాహము కల్గ
వచ్చిందోయ్ నవ వసంతం
కోయిల రాగాలతో క్రొత్త చిగుళ్ళు
ఫలపుష్పాలతో ప్రకృతి పులకిస్తూ
వచ్చిందోయ్ నవ వసంతం

వసంతోదయంతో వచ్చిందోయ్
ఈనాటి చిత్రభాను నూతన
వత్సరము
అరవై ఆకు లు కల్గిన కాలచక్ర
నిరంతర గమనముతో ఇదొక
ప్రకృతి సంకేతమైన ఘటనేనోయ్

ఆరగించాలోయ్ ఉగాది పచ్చడి
మధురామ్లతిక్తకటులవణ మిశ్రమము
భావించాలోయ్ భావిజీవితంలో
కలుగు సుఖదుఃఖభయసంతోష
సంభ్రమాశ్చర్య సంఘటలను

సంతోషములో తబ్బిబ్బులవక
తలకు కొమ్ములు మొలపింపక
దుఃఖాల్లో కృంగిపోక, ధైర్యంగా
నిలిచి స్థితప్రజ్ఞుని రీతి
తామరాకుపై నీటిరీతి
ఉగాదిపచ్చడిలో కలువక తేలియాడు
నేతిచుక్కరీతి, అంటీ పట్టనట్లుండే
మనస్తత్వాన్ని అవలంబించాలోయ్!!

What are you blabbering
About? Life is full
Of honey and happiness
అంటాడొక wealthy IT Yuppie
చెప్పటం సులభమే మనదాకా వస్తే
తెలుస్తుందంటాడు కష్టాల్లో
మునిగితేలి తలపండిన
ఓ అనుభవశాలి.

అందుకే కావాలోయ్
Spiritual outlook
continuous practice
దయ ప్రేమ నిస్వార్థసేవ
Lead the life like a game
Of snakes and ladders
మరవబోకోయ్ ఉగాది పచ్చడి రుచి.

- డా. దగ్గుపాటి శ్రీ రామమూర్తి
**Thornhill, ONT. Canada**

## చిత్రభాను సంవత్సరానికి స్వాగతం

స్వాగతం, సుస్వాగతం,
స్వాగతం, సుస్వాగతం,
భరతమాతా స్వాగతం,
,ఉగాదిమాతా స్వాగతం.

ఆంధ్రుల అమ్మవై, తమిళుల తల్లివై,
కన్నడ జననివై కల్పవల్లివై,
చైత్రమాసమున వసంత లక్ష్మివై,
వచ్చే ఉగాదిలక్ష్మికి స్వాగతం || సు ||

తెలుగు సంవత్సరాలు, అక్షయతో అరవై,
తిరిగి మొదలౌ ప్రభవ నామంతో
వచ్చే చిత్రభాను సంవత్సరానికి.
స్వాగతం, సుస్వాగతం, || స్వా ||

ఏడుకొండల స్వామి, పిట్స్‌బర్గ్ స్వామి
దేశదేశాలలో వెలసిన స్వామి,
పద్మావతి శ్రీనివాసా!
అలమేలు మంగపతీ!
ఈ ఉగాదినాడిదే మా స్వాగతం,|| సు ||

భారతీయులం మేము, అమెరికదేశస్థులం
ప్రపంచ పౌరులం, శాంతి సఖ్యాలతో
మాయందరిని బ్రోచు,
మా కష్టాలు దీర్చు
శాంతి ప్రదాతకు
నీకిదే మా స్వాగతం || సు ||

మాణిక్యాంబ
**NJ**

# LIVINGSTON PEDIATRICS

**RAMALAKSHMI YERRAMILLI**
**M.D., F.A.A.P.**

*Child HealthCare You Can Trust*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

345 Livingston Ave.
New Brunswick, NJ 08901
(732)-246-7171

77 Brunswick Woods Dr.
East Brunswick, NJ 08816
(732)-238-6644

**Affiliated with:**
St. Peter's University Hospital
Robert Wood Johnson University Hospital

Evening, Daytime and Weekend hours available in both offices for your convenience

Over 20 Healthcare Insurance Plans accepted

Multi lingual staff
(hindi, tamil, telugu and spanish)

# అమెరికాలో తెలుగు సాహిత్యం-ప్రసంగ వ్యాసం

- వంగూరి చిట్టెన్ రాజు, హ్యూస్టన్, టెక్సస్

(ఫిబ్రవరి, 2002లో ఇండియాలో "అమెరికా తెలుగు కథ-మొదటి సంకలనం" అనేక నగరాలలో ఆవిష్కరించబడింది. ఆ సభలలోనూ, రేడియో ప్రసంగాలలోనూ, టి.వి మరియు ఎలెక్ట్రానిక్ మీడియా వారి ఇంటర్‌వ్యూలలోనూ వెలువరించిన అభిప్రాయాల సారాంశం)

రావూరి భరద్వాజ గారు తన కథలన్నింటినీ పుస్తకంగా ప్రచురించి, పత్రిక ఆఫీసులో తన బల్ల మీద పెట్టుకుని కూచున్నారట ఒక రోజు. పెదూరి నుంచి ఆయన పినతండ్రి పలకరించిపోదామని వచ్చి, ఆ పుస్తకం చూసి భోరుమని ఏడ్చారుట. రచయితగా తన ప్రయోజకత్వానికి ఆయన సంతోషిస్తూ ఆనందభాష్పాలు రాలుస్తున్నాడనుకుని భరద్వాజగారు అనుకుంటుంటే, ఆఖరికి కథలు రాసి బతుకుదామనుకుంటున్నావా అని ఆయన విపరీతంగా కన్నీళ్ళు పెట్టుకున్నారుట.

అప్పటికీ, ఇప్పటికీ తెలుగు రచయితల పరిస్థితిలో ఎక్కువ మార్పు రాలేదని నా అభిప్రాయం. వాళ్ళు ఇంకెందుకూ పనికిరాక కథలూ, కవిత్వాలూ వ్రాసుకుంటున్నారని చాలా మందికి రచయితల మీద ఒక అభిప్రాయం ఉంది. అమెరికాలో పరిస్థితికూడా అంతంత మాత్రమే. చాలామంది మమ్మల్ని గౌరవప్రదంగానే చూసినా రచనా వ్యాసంగానికి తగిన గుర్తింపు, ఆర్థిక సహకారం నామమాత్రమే.

అసలు సాహిత్యం ఉపయోగం ఏమిటి అన్న ప్రశ్న అచిరకాలంగా వినపడుతూనే ఉంది. ఆ ప్రశ్నకి ఏ సమాధానమూ అందరికీ సంతృప్తికరంగా ఉండదు. నా లెక్క ప్రకారం వాల్మీకి రామాయణం వ్రాయక పోతే రాముడు దేముడని ఎవరికీ తెలిసేది కాదు. వ్యాసుడు భారతం వ్రాయక పోతే కృష్ణుడు అవతార పురుషుడని మనకి తెలిసి ఉండేది కాదు. రచనకీ, సాహిత్యానికీ అంతటి శక్తి ఉంది కాబట్టే సాహిత్యానికి ప్రయోజనం ఉందా అన్న ప్రశ్నకి ఎవరికి నచ్చిన సమాధానం వాళ్ళే చెప్పుకుని, ఇతరుల సమాధానాలు కూడా సరి అయినవే అనుకుని, అందర్నీ కలుపుకుంటేనే తెలుగు సాహిత్యాన్ని పోషించగలం. వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా తరఫున రచయితలందరినీ కలుపుకు నే ఆ ప్రయత్నం చేస్తున్నాం.

నేను చెప్పదలుచుకున్న ముఖ్యవిశేషమేమిటంటే, ఈ నాటి భౌగోళిక ప్రాధాన్యాన్ని బట్టి, మన రచయితలు అమెరికా వలస వెళ్ళినా మాతృభాషని మర్చిపోకుండా, అక్కడి పరిస్థితులకి అనుగుణంగా తెలుగు సాహిత్యాన్ని సరి క్రొత్త పద్ధతులలో రూపొందించిన కారణంగా వారికి, వారి రచనలకీ తెలుగు సాహిత్యంలో, చరిత్రలో ప్రత్యేక స్థానం, గుర్తింపు ఉండాలి. అమెరికా తెలుగు సాహిత్యం రాశి తక్కువగానే ఉన్నా, వాసిలో ఎంతమాత్రం తీసిపోదని నా నమ్మకం.

నేను చెప్పదల్చుకున్న మరొక ముఖ్య విషయం చరిత్రకి సంబంధించినది. మన సాహిత్య చరిత్రలో త్రిలింగదేశాన్ని దాటి మిగిలిన రాష్ట్రాలనుంచి వచ్చిన తెలుగు సాహిత్యం కేవలం రెండు శతాబ్దాల క్రితం వెలువడింది. తంజావూరు, మధుర, పుదుక్కోట, మైసూరు ఉంచి వెలువడిన ఈ తెలుగు సాహిత్యం మొట్టమొదటి ప్రవాసాంధ్ర తెలుగు సాహిత్యం. తరతరాలుగా తెలుగువారు మలేషియా, ఫిజీ, దక్షిణాఫ్రికా, సింగపూర్ తరలి వెళ్ళి విదేశాంధ్రులుగా స్థిరపడినా, వారు తెలుగు రచనలు ఉత్సాహంగా చెయ్య లేదు. చేసినా అవి భద్రపరచలేదు. అందువలన ఆయా దేశాలకి వలసపోయిన తెలుగువారి జీవితం గురించి కానీ, వారు ఎదుర్కొన్న కష్టనష్టాల వివరాలు కానీ, వారి అనుభవాల ఆధారంగా మనం నేర్చుకోదగ్గ విశేషాలు కాని ప్రస్తుతం మనకి అందుబాటులో లేవు. కానీ గత మూడు, నాలుగు దశాబ్దాలుగా ఉత్తర అమెరికా వలస వెళ్ళిన తెలుగు వారు ఎంతో ఉత్సాహంగా, కాస్తో కూస్తో ఉధృతంగానే తెలుగు రచనలు చేశారు. ఈ రచనల సమగ్ర స్వరూపమే విదేశాంధ్ర తెలుగు సాహిత్యం.

ఈ విదేశాంధ్ర సాహిత్యంలో రకరకాల ప్రక్రియలు, పద్ధతులు ఉన్నాయి. అమెరికాలో వెలువడుతున్న తెలుగు సాహిత్యాన్ని మూడు రకాలుగా విభజించవచ్చును.

1. భారత దేశంలో ప్రాచీన కాలం నుంచీ గ్రాంధిక భాషలో రచించబడిన శైలిని అనుసరిస్తూ చేసిన రచనలు, ఛందోబద్ధమైన కవిత్వాలూ మొదలైనవి.
2. ఆధునిక సాహిత్యంలో వెలువడిన, వెలువడుతున్న ధోరణులలో వ్రాయబడిన రచనలు, కథలు, కవిత్వాలు మొదలైనవి.
3. అమెరికా జీవితంలోంచి పుట్టుకొచ్చి, భిన్న సంస్కృతులని ప్రతిబింబిస్తున్న కథా వస్తువులకి మాత్రమే ప్రాధాన్యతనిస్తున్న రచనలు.

ఇటువంటి ప్రత్యేకత కలిగిన రచనలని డయాస్పోరా తెలుగు సాహిత్యం అంటారు.

ఇందులో మనం గమనించవలసిన విషయం ఏమిటంటే, పైన చెప్పిన మొదటి రెండు రకాల తెలుగు రచనలు ప్రపంచంలో ఎక్కడున్నా వ్రాయవచ్చును. వ్యక్తిగత వివరాలు కనుక్కుంటే తప్ప ఆ రచనలు చదివితే రచయిత నివాస స్థలం, సమాజ స్పృహ తెలియదు, ఉదాహరణకి, అమెరికాలో నివసిస్తూ చాలా మంది రామాయణం, భారతం లాటి పురాణ కథలు వాటి మీద వ్యాఖ్యలు వ్రాస్తున్నారు. వందలకొద్దీ ఛందోబద్ధమైన పద్యాలూ, దైవ భక్తి పూరితమైన కవితలూ వ్రాస్తున్నారు. చాలా మంచి భావాలతోటి,భాషా ప్రయోగాలతోటి కూడిన ఆధునిక కవితలు వ్రాస్తున్నారు. కృష్ణశాస్త్రి, శ్రీశ్రీ కవిత్వాల మీద, విప్లవ కవిత్వంమీద, స్త్రీవాద కవిత్వం మీద లోతైన విమర్శలు వ్రాస్తున్నారు. అలాగే ఉగాది, సంక్రాంతి లాటి పండగలమీద కవితలు, దేవతలనీ, దేవుళ్ళనీ ప్రార్థిస్తూ వ్రాసిన మంచి రచనలు కూడా విదేశాంధ్ర తెలుగు సాహిత్యమే. ఆ రచనలలో "పస" ఉంటే చాలా కాలం నిలబడతాయి. అమెరికా తెలుగు రచయితలు వ్రాస్తున్న ఈ రచనలన్నీ గుర్తింపదగ్గవే. ఒక మిత్రుడు సూచించినట్లుగా అమెరికా తెలుగు రచయితలు ద్విదేశాంధ్రులు. అంటే సాహిత్యపరంగా రెండు దేశాలకి చెందిన వారు.

కానీ అమెరికాలో జీవితాన్ని, భిన్న సంస్కృతులనీ, నూతన దృక్పథాలనీ కథా వస్తువులుగా ఎన్నుకున్న రచనలకి మాత్రమే తెలుగు సాహిత్య చరిత్రలో నిత్యనూతన ప్రక్రియగా తగిన గుర్తింపు ఉండాలనీ, ఆ గుర్తింపు మీరు అమెరికా తెలుగు రచయితలకి అందించాలనీ నా కోరిక. నాకు తెలిసీ నా చిన్నప్పటి నుంచీ అమెరికా గురించి, అక్కడి జీవితం గురించి, కేవలం ఊహా జనితంగా, స్వయంగా అనుభవం లేక పోయినా చాలా మంది రచనలు చేశారు. సినిమాలు తీశారు. అందులో అసందర్భంగానూ అవివేకంతోటి కూడిన రచనలు చాలా ఉన్నాయి. కానీ గత నాలుగు శతాబ్దాలుగా అమెరికాలో వెలువడిన తెలుగు రచనలు ఊహా జనితాలు కాకుండా వాస్తవాన్ని మా నిజ జీవితాలనీ, ఆలోచనా ధోరణిని, భిన్న సంస్కృతుల మధ్య పెరిగే మా పిల్లల మనస్తత్వాలకీ, ఉత్పన్నం అయ్యే సమస్యలని, వాటి సమాధానాలని ప్రతిబింబిస్తున్నాయని మీకు తెలియజేయడానికి నేను చాలా గర్విస్తున్నాను. అటువంటి నిజాయితీ కలిగిన మా అమెరికా రచయితలకి తగిన గౌరవం ఆపాదించమని అర్థిస్తున్నాను.

మరొక ముఖ్యమైన విషయం ఏమిటంటే, అమెరికా తెలుగు రచయితలలో చాలా మంది అమెరికా వెళ్ళిన తర్వాత తమ రచనా వ్యాసంగం మొదలు పెట్టారు. ఎవరో కొద్ది మంది తప్ప, చాలా మంది తెలుగు, ఇంగ్లీషు సాహిత్యాలని మథించి, భాషని ప్రత్యేకంగా నేర్చుకుని రచనలు చేయలేదు. తమకి తోచిన భావాలని, తెలిసిన భాషలో రచనలు చేశారు.

అమెరికాలో తెలుగు సాహిత్యం గురించి స్థూలంగా తెలుసుకోవాలంటే ఈ క్రింది వివరాలు ఉపయోగపడతాయి.

1. 1950-60 సంవత్సరాలలో అమెరికా వచ్చి, స్థిరపడిన తెలుగువారు 1970 లనాటికి కొంచెం తెలుగు భాష, సంస్కృతుల పోషణ కోసం ఆలోచనలు ప్రారంభించారు. పెమ్మరాజు వేణుగోపాల రావు గారి సంపాదకీయంలో, శ్రీయుతులు గవరసాన సత్యనారాయణ, వేమూరి వెంకటేశ్వర రావు, వేలూరి వెంకటేశ్వరరావు, స్వర్గీయ కందుల సీతారామ శాస్త్రి ప్రభృతుల సహకారంతో 1971 సంవత్సరంలో ప్రారంభించబడి, అయిదు సంవత్సరాలు నిరవధికంగా ప్రచురించబడిన "తెలుగు భాషా పత్రిక" అమెరికాలో మొట్టమొదటి తెలుగు ప్రచురణ.

2. ఉత్తర అమెరికాలో ఇంచుమించు 250 మంది తెలుగు రచయితలు ఉన్నారు. అందులో ఇంచు మించు 50 మంది చాలా మంచి రచనలు చిరకాలంగా చెప్పుకోదగిన సంఖ్యలో వ్రాస్తారు.

3. తెలుగు రచనలని వీలున్నంతవరకూ ప్రచురించే పత్రికలు 25 దాకా ఉన్నాయి. అందులో దేశ వ్యాప్తంగా వెలువడే పత్రికలు తానా పత్రిక (సంపాదకుడు: వంగూరి చిట్టెన్ రాజు), అమెరికా భారతి (సంపాదకుడు: మురళి చందూరి), తెలుగు జ్యోతి (సంపాదకుడు: కిడాంబి రఘునాథ్). మిగిలినవి చాలా మటుకు స్థానిక పత్రికలు (లాస్ ఏంజలెస్. షికాగో, న్యూయార్క్, హ్యూస్టన్, డాలస్, అట్లాంటా మొదలైన నగరాలలో ఉన్న తెలుగు సంస్థల పత్రికలు). అనేక సంవత్సరాలు తానా పత్రిక ముఖ్య సంపాదకులుగా డా. జంపాల చౌదరిగారు తెలుగు సాహిత్యానికి విశిష్టమైన సేవ చేశారు.

4. వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వారు, సప్నా & యస్. ఆర్. ఐ (శాంతి శారదా పూర్ణ, షికాగో) వారు సంఘపరంగా కథా సంకలనాలు, ప్రత్యేక ప్రచురణలు చేస్తున్నారు. చాలా మంది రచయితలు వ్యక్తిగతంగా తమ రచనలు ప్రచురిస్తున్నారు. శారదాంబ ట్రస్ట్, వేమూరి చంద్రావతి ట్రస్ట్ మొదలైన సంస్థలు చాలా పుస్తకాలు ప్రచురించారు.

5. హైటెక్ పద్ధతిలో "ఈ మాట" వెబ్ మేగజీన్ (కె.వి.యస్. రామారావు, విష్ణుభొట్ల లక్ష్మన్న, కొంపెల్ల భాస్కర్), "ఈ వారం" వెబ్ సైట్ (భాస్కర్) మొదలైన ప్రముఖులు తెలుగు రచనలని అందజేస్తున్నారు. రచ్చబండ అనే న్యూస్ గ్రూప్‌లో, ముఖ్యంగా విమర్శనాత్మకమైన చర్చలలో చాలా మంది ప్రముఖులు పాల్గొంటారు. కొన్ని రచనలు కూడా ప్రచురింపబడతాయి. సాహిత్య పరంగా ఎవరికైనా, ఏదైనా ప్రశ్నకానీ, కావలసిన ఇన్ ఫర్మేషన్ కానీ ఈ రచ్చబండలో పాల్గొనే వారు అందిస్తారు. ఆ విధమైన సాహిత్య సేవ చాలా మెచ్చుకోదగ్గది.

6. చాలా రాష్ట్రాలలో ముఖ్యనగరాలలో స్థానిక భాషాభి మానులు సాహితీ సదస్సులు జరుపుతూ ఉంటారు. టెక్సస్‌లో ప్రతీ ఆరు నెలలకి ఒక ముఖ్యనగరంలో రాష్ట్రవ్యాప్తంగా జరిగే సదస్సులు, డిట్రాయిట్ తెలుగు సంస్థవారి సాహిత్య విభాగం వారి సదస్సులు, న్యూజెర్సీ ప్రాంతం, అట్లాంటా, లాస్ ఏంజలెస్ వారు వీలున్నప్పుడల్లా జరిపే సమావేశాలు చెప్పుకోదగ్గవి.

7. వంగూరి ఫౌండేషన్ వారి ప్రోద్బలంతో రెండు సంవత్సరాలకొక సారి దేశవ్యాప్తంగా జరిగే అమెరికా తెలుగు సాహితీ సదస్సులు చాలా ప్రాముఖ్యత వహిస్తున్నాయి. ఈ సంవత్సరం మూడవ అమెరికా తెలుగు సాహితీ సదస్సు డిట్రాయిట్‌లో జరపడానికి తలపెట్టాం.

8. తానా వారు, ఆటా వారు నిర్వహించే కథ, నవలల పోటీలు ఆంధ్రదేశంలో తెలుగు భాషాపోషణకి మంచి పేరు తెచ్చుకుంటున్నాయి. చాలా సంవత్సరాలనుండి, అప్పాజోస్యుల-విష్ణుభొట్ల ఫౌండేషన్ వారు తెలుగు నాటకాలకి, మంచి పుస్తక ప్రచురణలకి, ప్రతిభా మూర్తి పురస్కారాల ద్వారా సాహితీవేత్తల గుర్తింపుకి చేస్తున్న సేవలు మెచ్చుకోదగ్గవి.

9. నా అంచనా ప్రకారం గత నాలుగు శతాబ్దాలుగా ఉత్తర అమెరికాలో ఇంచు మించు 800 కథలు, 1000 కవితలు, 1200 వ్యాసాలు, 100 పుస్తకాలు (సంకలనాలు, నవలలు) ప్రచురించ బడ్డాయి. ఇవన్నీ కలిపితే సమగ్ర అమెరికా తెలుగు సాహిత్యం అవుతుంది. ఇందులో కనీసం పాతిక శాతం డయాస్పోరా సాహిత్యం అని నా నమ్మకం. ఈ అమెరికా తెలుగు సాహిత్యాన్ని సంకలనం చేసి, సముచితంగా విశ్లేషించి ఒక సమగ్ర గ్రంథంగా ప్రచురిద్దామని, అందులో ఒక విభాగంగా అమెరికా తెలుగు రచయితల పరిచయ గ్రంథంకూడా ప్రచురిద్దామని తలపెట్టాం. ఈ కార్యక్రమం అంతా ఈ సంవత్సరం పూర్తి చేయగలమని ఆశిస్తున్నాం.

ఇక అమెరికాలో తెలుగు కథ గురించి కొంచెం ప్రస్తావిస్తాను. గత నాలుగైదు శతాబ్దాలుగా అమెరికాలో వెలువడిన కథలని పరిశీలిస్తే, అమెరికా జీవితంలోంచి పుట్టుకొచ్చిన డయాస్పోరా కథా వస్తువులు కొన్ని ఇలా ఉన్నాయి.

1. డేటింగ్, ముక్కూ, మొహం తెలియని ఇండియా వాళ్ళని, అమెరికాలో పుట్టి పెరిగిన వాళ్ళని పెళ్ళి చేసుకునే వారి సమస్యలు.

2. రోజు వారీ జీవితంలో జరిగే సంఘటనలు

3. గన్ కల్చర్, డ్రింకింగ్ కల్చర్, స్త్రీల ఆధిక్యత, సమాన హక్కులు, వంట చేసి, గిన్నెలు కడిగే మగవాడు మొదలైన కథా వస్తువులు.

4. అందమైన భర్తలూ, భార్యలూ, కార్లూ, వెకేషన్లూ, ఐశ్వర్యం విడమరిచే కథలూ, ఇవన్నీ ఉన్నా, జీవితం నిస్సారంగా ఉండే వారి కథలు.

5. మన దేశాన్ని, చిన్న తనం అనుభవాలని మర్చిపోలేని మనస్తత్వాలూ, వెనక్కి వెళ్ళ లేక, ఇక్కడ ఉండలేక తర్జన భర్జన పడే సంఘర్షణలు.

6. ఉన్నట్టుండి ఉద్యోగం ఊడిపోయేలాటి అవస్థలు.

7. క్రొత్త దేశం, క్రొత్త పద్ధతులూ, మన ఇంగ్లీషు భాష ఎవరికీ అర్థం అవకపోడం, పని మనుషులు లేక పోవడం, ఎవరి పనులు వాళ్ళే చేసుకోవడం, తమ గొప్పతనాన్ని, ఉన్నతమైన వంశాన్ని, కష్టపడి సంపాదించిన డిగ్రీలని ఎవరూ అంతగా గుర్తించి అఖండ గౌరవం ఆపాదించకపోవడం.

8. ప్రతీ ప్రశ్నకీ కంప్యూటర్‌లో సమాధానం వెతుక్కోవడం, తమ పిల్లలకి తమ కంటే ఎక్కువ ఆధునిక పరిజ్ఞానం ఉండడం.

9. అమెరికాలో మన మాతృభాష గురించిన ఆవేదన.

10. భార్యా, భర్తా ఇద్దరూ ఉద్యోగాలకి పోతే పిల్లల అవస్థ, డేకేర్ సెంటర్లు.

11. ఇండియా నుంచి పురిటికో, పుణ్యానికో అమెరికా వచ్చిన అమ్మ, నాన్న, లేదా అత్తగారు, మామగార్ల "జైలు శిక్ష". మెడికల్ ఇన్స్యూరెన్సులు లేకపోవడం.

12. ఇండియా వెళ్ళే ముందు షాపింగులూ, బంధుమిత్రులకిచ్చే బహుమతులూ, కస్టమ్స్‌లో పడే కష్టాలూ, ఇండియాలో ప్రయాణాలు, అనారోగ్యాలు, లంచాలు, దేవుడికిచ్చే మొక్కు బడులూ, స్వామీజీల సాక్షాత్కారాలు.

13. అమెరికా రాగానే మారిపోయిన ఇంటి పేర్లు, మనకి పాకిస్తాను వాడికీ, అరేబియన్ వాడికి తేడా తెలియని, తెలుసుకోదల్చుకోనిఅమెరికా వాడు. వాళ్ళకి తెలియ చెప్పే మన ప్రయత్నాలు.

14. వర్గ ప్రాతిపదిక,కుల ప్రాతిపదిక పాటిస్తూ నెలకొలుపుకున్న తెలుగు సంఘాలూ, సంస్కృతి సరిగ్గా పాటించడంలేదని విమర్శించే కథా వస్తువులు.

నా ఉద్దేశ్యం ప్రకారం ఈ క్రింది కథా వస్తువులు నేను ఆశించినంత, సంఖ్యలో కానీ, స్థాయిలో కానీ రాలేదు.

1. దైనందిన జీవితంలోంచి పుట్టుకొచ్చే హాస్యం.

2. అమెరికా రాజకీయ నాయకులు, తెలుగు సంఘాలలో నాయకులుగా చెలామణీ అవుతున్న వారి "తెర వెనక" ఉద్దేశాలూ, స్వప్రయోజనాలు.

3. ప్రతీ ఊళ్ళోనూ వెల్లివిరుస్తున్న గుళ్ళూ, గోపురాలూ, స్వామీజీలు, వారి సంఘసేవలూ.

4. అన్నదమ్ములు, అక్కా చెల్లెళ్ళ మధ్య కూడా చెలరేగే కాంపిటీషన్, ఒకరితో ఒకరు మాట్లాడుకోని పరిస్థితులూ, బాంధవ్యాలు, బంధుప్రేమ కూడా డబ్బుతో ముడి పడడం.

5. ఆంతరంగిక స్నేహం అంతరించి, స్నేహం కేవలం అవసరార్థం లేదా వీకెండ్ పార్టీలకే పరిమితం అవడం.

6. సాంస్కృతిక పరంగానూ, సంఘానికి ఉపయోగ కరంగానూ,

బీదవారికి ఉపయోగపడే కార్యక్రమాలని ప్రోత్సహించి, స్ఫూర్తి నిచ్చే కథా వస్తువులు.

7. యువతరం వారి మానసిక వ్యవస్థని, ఆశయాలని ప్రతిబింబించే కథావస్తువులు, భిన్న సంస్కృతుల మధ్య, భిన్న తరాల మధ్య వారు కొనసాగిస్తున్న జీవితవిధానం.

8. అన్ని విషయాలలోనూ తరాల తారతమ్యం, అంటే "జెనరేషన్ గాప్".

9. పిల్లలందరికీ ఏది మంచో, ఏది చెడో మనకంటే వాళ్ళకే బాగా తెలుసు, అనుకునే తల్లిదండ్రులు, ముఫై ఏళ్ళు వచ్చినా పిల్లలకి పెళ్ళి అవకపోయినా, మనం చేసేది ఏమీ లేదని చేతులెత్తేసే తల్లిదండ్రుల మనస్తత్వాలు.

అమెరికా తెలుగు రచయితల పాటవాన్ని, మా పుట్టినిల్లయిన ఈ తెలుగు గడ్డ మీద మీరంతా గుర్తించాలనీ ఈనాడు ప్రయత్నిస్తున్నాం. ఆ ప్రయత్నంలో మొదటి భాగంగా, "అమెరికాలో తెలుగు కథ- మొదటి సంకలనం" ఇండియాలో ప్రచురిస్తున్నాం.

అమెరికాలో తెలుగు సాహిత్యానికి కేంద్ర బిందువులు చాలా ఉన్నాయి. అందు వలన ఆ సాహిత్యం ఒక మంచి స్థాయికి ఎదిగింది. కానీ తగినంత మంచి విమర్శకులు లేక, సమీక్షలు, విశ్లేషణలు చాలా పరిమితంగా ఉన్నాయి. ఆ లోటు తీరితే అమెరికా తెలుగు రచయితలు ఇంకా మంచి స్థాయికి ఎదిగి, కలకాలం నిలబడే రచనలు చేస్తారనడంలో నాకు ఎంత మాత్రం సందేహం లేదు.

గుడిపాటి వెంకట చలం గారు తన "మ్యూజింగ్స్"లో " ఈ దేశంలో కవినని చెప్పుకోవడమే సిగ్గు కాకుండా ఉన్నట్లయితే, కవులు వస్తుంటే ఎట్లా దాక్కుందామా అనే భయమే కలిగించకపోతే, ప్రజలింత జడులు కాకపోతే, ఈ కళ అనేది ఆంధ్రదేశంలో పూర్తిగా చచ్చిఉండకపోతే, కవులింత (కథకులూ, నేను కూడా కలుపుకుని) గర్విష్టులు కాకపోతే, ఒకడు కాకపోతే ఒకడైనా తన కళ వల్ల దరిద్రం వదిలించుకుని ఉంటే, కళారాధకుల సంఘటనలూ, మార్గాలూ చర్చలూ అన్నీ నా అంచనా ప్రశంసా పాత్రాలయ్యేవి" అన్నారు. ఆ మాట, ఆనాడు, ఈనాడూ ఒక్కటే. రచయితగా, సాహితీ వేత్తగా మాత్రమే జీవనోపాధి కలిగించుకున్న వాళ్ళు నాకు తెలిసీ అమెరికాలో ఎవరూ లేరు. ఆ మాట కొస్తే ఇండియాలో కూడా చాలా తక్కువ. అందుచేత, మనందరం ఈ తెలుగు సాహిత్యం అనే జగన్నాథ రథచక్రాలని కలిసి, మెలిసి లాగితే తప్ప, ఈ రథ చక్రాలు బురదలో కూరుకు పోతాయి.

చాలా సంవత్సరాలుగా తెలుగునాట ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత స్థాయిలలో తెలుగు కేవలం "ఆప్షనల్ సబ్జెక్ట్" కావడం, ఎక్కువ మార్కుల కోసం తెలుగు మానేసి అందరూ ఇతర భాషలు అధ్యయనం చేస్తున్నారు. అందు వలన ఇటీవల అమెరికా వస్తున్న తెలుగు యువతీ యువకులు కాస్తో కూస్తో తెలుగు సినిమా పరిభాష మాట్లాడుతున్నారు కానీ తెలుగు చదవడం, వ్రాయడం చాలా మందికి రాదు. ఈ పరిస్థితులలో మన భాషని పరిరక్షించుకునే మార్గాలు మాతృదేశంలోనే కరువు అయినప్పుడు, అమెరికాలో రెండవ తరం తెలుగు పిల్లలకి తెలుగు రాదు కదా అని మనం ఎంత విచారించినా ఉపయోగం లేదు. ఇంట గెలిచి రచ్చ గెలవమన్నారు పెద్దలు. ఆంధ్రప్రదేశ్, అమెరికాలలో ఏది ఇల్లు? ఏది రచ్చ? ముందు ఎక్కడ గెలవాలి? అసలు ఎక్కడో అక్కడ తెలుగు భాషని, సాహిత్యాన్ని నిలబెట్టి, గెలిచే అవకాశం ఉందా అనేది ఎవరు చెప్ప గలరు, ఏదో ఊహించి కథ వ్రాయడం తప్ప. **********

''ముఖం మీద ముడతలు ఇదివరకు చిరునవ్వులుండే చోట్లను సూచిస్తాయి. ''

- మార్క్ ట్వేన్

''అవును....కాదు అనే మాటలు చాలా పాతవి చాలా చిన్నవి. అయినా ఇవి చెప్పడానికి ఎంతో ఆలోచన అవసరం.''

- పైథాగరస్

Review of three books: *Daily Prayers (Taranga Inc.); 108 Thoughts to Ponder (The Foundation for the Advancement of Arts and Science from India $ 2); and Garland (The Foundation for Arts and Sciences from India, $ 10)*

These are the work of Professor M.G. Prasad, Professor of Mechanical Engineer at Stevens Institute of Technology, Hoboken, NJ by profession, aimed at Indian Americans, perhaps the youngsters in particular.

***Daily Prayers***: The recommended 'slokas' start with one on the sun, who holds the pivotal position in our solar universe. The 'Gurubrahma' sloka, on p. 18, is another of the slokas that a person of any spiritual or religious complex can recite. As a lay man, I do not know why the 24-lettered 'gayatri' is not included in this book. A point for emphasis is that the Vedic recitals are best learnt, retaining the correct intonation - the 'udatta' and 'anudatta' - if for no other reason than that there is an unparallelled music in them (which exudes a sense of holiness.)

***108 Thoughts To Ponder:*** These are welcome thoughts for everyone, irrespective of age and religion. For example, learning is the birthright of a human being (p. 2); if you are right, never quit (p. 11); purity of heart and clarity of mind are essential for a joyful life (p. 20). In fact the elders gain in particular from this compilation - e.g., spiritual pursuit can be seen as efforts of realising the relationship between one's own free will and God's will (p. 48).

***Garland:*** This is a long book (p. 220), unlike the above two. It contains brief discussions on a variety of topics; some are of particular use to the younger Indian Americans - e.g., 'Parental Youth Forum' (pp. 115-125). This book is a compilation of 72 essays of various kinds in coverage and depth of writing. And it covers a variety of subjects including the ten avataras, our festivals, temples, 'upanayana', and social justice in Ancient India: in Arthasastra. One certainly picks up a variety of facts and argument as one wades through these articles.

The author's effort at publishing these books is laudable; for it helps many to understand in some exactness what several of the spiritual and religious matters, and social customs often heard about, imply or are intended to mean. He deserves our congratulation. ............ (VVR)

(Prof. M. G. Prasad is a well wisher of TFAS and also participated in many of its activities........................ KR)

The above books could be obtained from Professor M. G. Prasad, 1 Osborne Terrace, Maplewood, NJ 07040. All prices are post-paid. Please make the check to "TARANGA".
In addition, another work "Sankrit Tutor" In CD ROM, an inateractive sanskirt tutor is a product of International Multimedia Developers for $20 is also available.

# All Smiles

General, Cosmetic & Implant Dentistry

VISHALI NANDIWADA, D.M.D.
High Quality Personalized Care

**Hours by Appointment**
24 Plaza 9, Englishtown, NJ 07726
(732) 431-2622

Lakshmi Nandiwada M.D.,F.A.A.P
Board Certified in Pediatrics

**Pediatrics and Adolescent Medicine**

24 Plaza 9, Englishtown, NJ 07726
**(732) 431-0505**

Office hours by appointment
Most Insurances Accepted

Prem A. Nandiwada M.D.,M.S.
Board Certified in Internal Medicine
Gastroenterology

24 Plaza 9, Englishtown, NJ 07726
**(732) 625-0210**
267 Hobart Street, Perth Amboy, NJ 08861
200 Perrine Road, Suite 227, Old Bridge, NJ 08857

Participation in most local hospitals
Office hours by appointment
Most Insurances Accepted

# హైదరాబాదు లేఖ- ఏప్రిల్/మే 2002

చిత్రభాను సంవత్సర శుభాకాంక్షలు. అటు ఎండలు, ఇటు విద్యుత్ కోత. మరోవైపు కరెంట్ రేట్ల పెంపు, గుజరాత్‌లో మత కల్లోలాలు, ఇవన్నీ దేశంలో వేడిని పెంచాయి. సంప్రదాయికంగా కవి సమ్మేళనాలు, ఉగాది పచ్చళ్ళు సరేసరి! చిత్రభానులోనైనా ప్రజలకు సుఖశాంతులు లభిస్తాయని ఆశిస్తున్నారు. - ప్రజలు ఆశాజీవులు కదా!

వివిధ విశ్వవిద్యాలయాలకు కొత్త ఉపకులపతులు వచ్చారు. తెలుగుదేశానికి వ్యతిరేకంగా ప్రజాఉద్యమాలు మొదలైనాయి. డిట్రాయిట్‌కు చెందిన కోటంరాజు సత్యమూర్తి, సుజాత దంపతులు తమ కొడుకు కల్యాణ్‌కు హైదరాబాదులో చేసిన వివాహానికి దేశవిదేశాలనుండి ఎందరో ప్రముఖులు వచ్చి ఆశీస్సులనందజేశారు. దేశంలో బ్యాంకు వడ్డీరేటు తగ్గించారు. డాలరు నలభైఎనిమిది రూపాయల దగ్గర వుంది. బంగారం ధర పెరిగిపోయింది. ప్రైవేట్ కో-ఆపరేటివ్ బ్యాంకులు వరుసగా దివాలా తీస్తున్నాయి. దానితో వేలాది ఖాతాదారులు వీధిన పడ్డారు. చార్మినారును పేల్చివేస్తామని ఉగ్రవాద జీహాది సంస్థలు బెదరించడంతో అక్కడా, తిరుపతి, కంచి, తాజమహల్ వంటి చాలాచోట్ల భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు. అకాలవర్షాలకు మామిడిపూత రాలిపోవటంతో ఈసారి మామిడిపండ్ల దిగుమతి తగ్గింది. ధరలు పెరిగాయి. నీటి ఎద్దడి మళ్ళీ మొదలైంది.

ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్ రచించిన రెసిడెన్సీ అనే ప్రామాణిక చారిత్రక నవల ప్రొఫెసర్ కసిరెడ్డి వెంకటరెడ్డి రచించిన పీఠికల పేటికలు, అమృత సూక్తం అనే గ్రంథాలు, నందమూరి లక్ష్మీపార్వతి రచించిన శ్రమణకం నేతాజీ సుభాష్‌చంద్రబోస్ అనే గ్రంథాలు ఆవిష్కరింపబడ్డాయి. విజయవాడలో రెండురోజులు సమాలోచన సంస్థవారు తెలుగు కథానికా రచయితల సమ్మేళనం పెద్ద ఎత్తున నిర్వహించారు.

లగాన్ అనే భారతీయులు హిందీ చిత్రం కొద్దిలో ఆస్కార్ పురస్కారం పోగొట్టుకోవటం భారతీయులకు బాధాకరమైంది.

ప్రముఖ ఆధ్యాత్మిక గ్రంథరచయిత, కిన్నెర సంస్థకు తండ్రి మద్దాళి సుబ్బారావు, రాయసీమకవి భూతపురి సుబ్రహ్మణ్యం, మాజీ ముఖ్యమంత్రి భవనం వెంకట్రామ్, సుప్రసిద్ధ శాసనపరిశోధకుడు బి.ఎన్. శాస్త్రి (తెలుగు, ఉర్దూ, పర్షియన్, పాళీ, సంస్కృతభాషలలో ప్రవీణులు), ప్రముఖ టీవీ నటి ప్రత్యూష పోయారు.

ఈ సారి క్షీరారామంలో రాష్ట్రస్థాయి సాహితీ పురస్కారం రసధుని సంస్థవారు రెసిడెన్సీ నవలను ఆవిష్కరించి శ్రీ ముదిగొండ శివప్రసాద్‌కు ఇచ్చారు. కిన్నెర ఉగాది పురస్కారాలు ఈ సంవత్సరం సాహితీరంగంలో కోవెల సంపత్కుమార్ కు ఇవ్వటం ముదావహం. అన్నమాచార్య సంగీత ప్రచారానికి కొండవీటీ జ్యోతిర్మయి చౌదరి సంస్థ, శ్రీ లక్ష్మీకృష్ణ గారి అన్నమయ్య అమృతవాణి సంస్థ ముందుకు వచ్చాయి. అన్నమయ్య సంగీతంవల్ల భావకాలుష్యం నివారించవచ్చునని శోభారాజు చెప్పారు. మరి రోజురోజుకూ పెరిగిపోతున్న ధ్వని కాలుష్యం తగ్గించటం ఎట్లా??

"అప్పుడు భారతీయ సమరాంగణ రక్త కవోష్ణధారలే
నిప్పులు చిమ్ముచున్నప్పుడు నీవరుదెంచి యచిత్రభానుడా!
ఉప్పును బట్టి లేచిన మహోగ్రతరంగముతోడ నాడు నీ
గొప్ప చరిత్ర మా కనులకున్ పొడగట్టెను నేటి రాకతో..."

మీ ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్, 2-2-647/123B, సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, హైదరాబాదు 500013, ఫోను (040) 761 4668

---

*Officially launched in December 2000 at Ravindra Bharati, Hyderabad by poet laureate Dr. C. Narayana Reddy*




**Selected songs from "Tuhina Kanaalu" are available in 3 audio tapes/CD's:**

Venu Ravaalu
Smt. Vedavathi Prabhakar Rao

Harivillu
Smt. S. Janaki
B.V. Balasai

Pranava Nadaalu
Sri. G.V. Prabhakar

*http://www.pranavamusic.com*

*Contact: (304) 267-8382 / e-mail: eyyunni@yahoo.com*

# త్యాగరాజస్వామి పట్ల మహాపచారం

అతి హేయమైన, జుగుప్సాకరమైన రాతలతో, చేతలతో, మాటలతో భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను అవహేళన చేస్తూ, అపహాస్యం చేస్తూ దుర్భర కాలుష్యాన్ని ఉత్పత్తి చేస్తున్న సినిమాలపై, టి.వి. కార్యక్రమాలపై, పత్రికలపై చట్టరీత్యా పోరాటం సాగించడానికి, తద్వారా సంస్కృతిని పరిరక్షించడానికి 'భారతీయం' అనే పేరుతో హైదరాబాద్ కేంద్ర స్థానంగా ఒక సంస్థ అవతరించింది. ఇటువంటి సంస్థ ఒకటి అవసరమని చాలాకాలంగా అనుకుంటున్నప్పటికీ యిటీవల విడుదలైన 'నువ్వు లేక నేను లేను' చిత్రంలో ఒక హాస్య పాత్ర త్యాగరాజ కీర్తనలను అపానవాయు శబ్దాలతో పోల్చుతూ త్యాగరాజ స్వామి పట్ల, కర్ణాటక సంగీతం పట్ల మహాపచారం చేయడంతో యింక చూస్తూ వూరుకుంటే లాభం లేదని మేధావులు, కళాకారులు, కళాప్రియులు పోరాటానికి రంగంలోకి దిగారు.

'నువ్వులేక నేను లేను' చిత్ర నిర్మాత, దర్శకుడు, రచయిత, హాస్యనటునితో పాటు ఆ చిత్రానికి సర్టిఫికేట్ యిచ్చిన సెన్సార్ బోర్డు సభ్యులపైన కూడా ఐపిసి 295 ఎ ప్రకారం 'భారతీయం' సంస్థ వారు క్రిమినల్ కేసు వేశారు. ఆ చిత్రాన్ని పరిశీలించి సర్టిఫికేట్ యిచ్చిన సభ్యులను సెన్సార్ బోర్డు నుంచి తొలగించవలసిందిగా కోరుతూ కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి శ్రీమతి సుష్మాస్వరాజ్‌కు వారు లేఖ వ్రాశారు.

'భారతీయం' సంస్థవారు తమ ఉద్యమ లక్ష్యాలను వివరిస్తూ కరపత్రాలను ప్రచురించి రాష్ట్రంలోనూ, ఇతర రాష్ట్రాలలోనూ గల పలువురు కళా హృదయులకు, సంస్కృతీ ప్రియులకు పంపించారు. మార్చి 7వ తేదీన హైదరాబాద్‌లో పత్రికా విలేఖరుల గోష్ఠి జరిపి త్యాగరాజస్వామి పట్ల జరిగిన అపచారానికి తమ ఆవేదన వ్యక్తం చేశారు. సాంస్కృతిక కాలుష్య నివారణకై తాము ఉద్యమిస్తున్నట్లు ప్రకటించారు. మార్చి 9వ తేదీ సాయంత్రం సిటీ సెంట్రల్ లైబ్రరీ ప్రాంగణంలో పెద్ద సభ జరిపి 'నువ్వు లేక నేను లేను' చిత్రం పట్ల తీవ్ర అధిక్షేపణ వ్యక్తం చేశారు. ఆ చిత్ర నిర్మాణ బృందం చేత క్షమాపణ చెప్పిస్తే చాలదనీ, చట్టరీత్యా వారిని తీవ్రంగా శిక్షించి, యిక ముందు యింకెవ్వరూ యిటువంటి హేయమైన చర్యలకు పాల్పడకుండా చూడడం అవసరమనీ సభలో ప్రసంగించిన 'భారతీయం' అధ్యక్షుడు శ్రీకౌతా లలిత మనోహర్, డాక్టర్ నూకల చిన సత్యనారాయణ, శ్రీ కొళ్ళేగల్ ఆర్. సుబ్రహ్మణ్యం, శ్రీపాలగుమ్మి విశ్వనాథం, శ్రీమతి లలిత, శ్రీమతి హరిప్రియ, శ్రీ ఆకెళ్ళ మల్లికార్జున శర్మ, డాక్టర్ కల్లూరి మురళీకృష్ణ ప్రభృతులు సూచించారు. వారు ఒక్కొక్కరూ ఒక్కొక్క త్యాగరాజ కీర్తనను గానం చేసి స్వామివారి పట్ల తమ భక్తి ప్రపత్తులను ప్రకటించుకున్నారు. పది పన్నెండేళ్ళ వయస్సుగల బాలబాలికలు పదకొండు మంది సామూహికంగా వైలిన్‌పై కర్ణాటక సంగీతాన్ని శుద్ధంగా, శ్రావ్యంగా వినిపించారు. మరొక బాలుడు ఒక త్యాగరాజ కీర్తనను భక్తి భావంతో అద్భుతంగా గానం చేశాడు.

'భారతీయం' వారి ఉద్యమానికి మద్దతు ప్రకటిస్తూ, త్యాగరాజ స్వామి పట్ల జరిగిన అపచారానికి ఆవేదన వ్యక్తం చేస్తూ పలువురు విద్వాంసులు పంపిన సందేశాలను సభలో చదివి వినిపించారు.

ఆ సందేశాలనుంచి కొన్ని భాగాలు :

## ఏ శిక్ష విధించినా పాపం లేదు

**లక్షలాది ఆంధ్రేతర రసికులు సహితము త్యాగరాజ స్వామి వారి జన్మదిన, ఆరాధనోత్సవములు అత్యంత వైభవోపేతంగా జరుపుతూ స్వామి వారిని గౌరవిస్తున్నారు. ఇటువంటి భక్తాగ్రేసరుని సంగీతమును నీచాతి నీచవచనములతో అపహాస్యము చేసిన వ్యక్తిని ఏమనాలో తెలియడం లేదు. ఇతనికి ఏ శిక్ష విధించినా పాపము లేదు.**

*– శ్రీపాద పినాకపాణి*

## శిక్షార్హమైన నేరం

కేవలం లాభార్జనే ధ్యేయంగా సినీరంగం యీనాటి నైతిక అధోగతికి కారణభూతమవుతున్నది. ఆఖరికి మన కట్టుబొట్టూ లాంటి వాటిని కూడా అపహాస్యం చేసే నీచస్థితికి దిగజారిపోతున్నారు యీనాటి దర్శకులు, నిర్మాతలు, నటీనటులూ- అందరూ. అందుకే కాస్తో కూస్తో సిగ్గూ యెగ్గూ వున్న నడివయస్సు వారూ, పెద్దలూ, ప్రాజ్ఞులూ, విజ్ఞులూ సినిమాలు చూడడం మానేసి బహుశా ఒక దశాబ్దం గడిచిందేమో. కాని, మన బొంట్లు చూడకపోయినా, పవిత్ర యుగకర్తల్లాంటి త్యాగరాజస్వామి వంటి మహనీయుల్ని చవుక బారు హాస్యాన్ని సృష్టించడం **కోసం ఎవరు అపహాస్యం చేసినా అది మహాపచారమే అవుతుంది. చట్టరీత్యా శిక్షార్హమైన నేరమే అవుతుంది. ఇటువంటి నేరాన్ని ఉద్దేశపూర్వకంగా చేసిన 'నువ్వు లేక నేను లేను' చిత్ర నిర్మాత, దర్శకుడు, నటీనటులూ అందరూ నేరస్థులే. న్యాయస్థానం ద్వారా వారికి తగిన శిక్ష వేయించడం చాలా అవసరం. మీరు తలపెట్టిన యాగం జయప్రదం** కావాలని ఆకాంక్షిస్తూ...

*– ప్రొఫెసర్ రామలింగ శాస్త్రి*
*(అధ్యక్షుడు, విశాఖ మ్యూజిక్ అకాడమీ)*

## ధనగర్వంతో చేసిన అపచారం

శ్రీ త్యాగరాజ స్వామిని త్యాగబ్రహ్మగాను, వారి రచనలను త్యాగోపనిషత్ గాను గౌరవించుకుంటూ వారిని సామాన్య మానవునిగా కాక, మహర్షిగా భావిస్తూ మన ఆంధ్రదేశమే కాక తమిళ దేశం కూడా మ్రొక్కి పూజలు సల్పుతుండగా ఆ స్వామికి ఈ చలన చిత్రము ద్వారా జరిగినది కించిదపచారము కాదు. ఎంతో గర్హనీయము.

సభ్యత, సంస్కారము తెలియక కేవలం ధన గర్వంతో సినిమా నిర్మించి యిట్టి అకృత్యము సల్పిన వారు ఎట్టి శిక్షకైనా అర్హులనక తప్పదు – ఇహ పరలోకాల్లో కూడా.

శ్రీ త్యాగరాజ స్వామి వారి కీర్తి పతాకలు సృష్ట్యంతము వరకు రెపరెపలాడుతూనే వుంటాయి. 'నిధి చాలా సుఖమా' అని ఒక్క మాటలో తుచ్ఛమైన నీతి లేని ధనవంతులకు చురకంటించిన మహనీయులు వారు. వారి గురించి ఎందరో మహనీయులు ఎంతో చెప్పియున్నారుగనుకనూ ఇదొక వ్యాసము కాకూడదనీ – అల్పజ్ఞుడనైన నేను ఒక్క మాట చెప్పి నిల్పివేయుదును. వారి పంచరత్న కృతులలోని 'దుడుకుగల' కీర్తన ద్వారా దుష్టుల, బలహీనుల, భ్రష్టుల, దుర్మతుల పొరబాట్లను తనపైనే వేసుకుని మానవులు ఎలా వుండకూడదో సూచించి Code of conduct ను ప్రతిపాదించారు వారు. ఆయన ఏ ఒక్కరిని నొప్పించని సాధు

స్వభావులై తనపైనే ఆ దుర్గుణాలను పైచికొని ఆ కీర్తన వ్రాశారు. దీన్ని బట్టి ఆయన వివాద రహిత వ్యక్తిగా మనం మరీ మరీ గౌరవించుకుంటూ అట్టి మహనీయుడు మనవాడని గర్వపడుతున్నాం.

**గాలిలోకి ఉమ్మితే అది వారి ముఖం మీదికే వచ్చి పడుతుందని ఈ సినీ నిర్మాతలకు చెప్పవలసిన తరుణ మిదేనేమో! ఉపకారికి అపకారం చేసే కొందరు నీచులు యిలాంటి పనులు చేస్తూ తాత్కాలికంగా ఆనందించినా వారిని నరకద్వారం స్వాగతిస్తుంది. ఇది తథ్యము.**

**ఇట్టి అధములు, నీచులు, మన పవిత్ర భారత భూమికెంత భారమో కదా!**

**శాంతం పాపం - శాంతం పాపం**

**ఆవేదనతో**

**- ఎం. వెంకటశాస్త్రి**

*(ప్రిన్సిపాల్, ఎ.జి. అండ్ ఎస్.జి. జూనియర్ కాలేజి, ఉయ్యూరు)*

## తీవ్రంగా శిక్షించాలి

భాగవతోత్తముడు - వాగ్గేయ చక్రవర్తి అయిన శ్రీ త్యాగరాజస్వామి వారు శాస్త్రీయ సంగీతా రాధకులకు ప్రాత: స్మరణీయులు, శాస్త్రీయ సంగీతము మన దేశ సంస్కృతీ వైభవానికి పట్టు కొమ్మ. అట్లాంటి శాస్త్రీయ సంగీతాన్ని, వాగ్గేయ బ్రహ్మ త్యాగరాజ స్వామిని అవమాన పరిచే విధంగా 'నువ్వు లేక నేను లేను' చిత్రములో కొన్ని అపహాస్య సన్నివేశాలు చిత్రీకరించారు. ఇది క్షమార్హముకాని నేరము.

అసలు శాస్త్రీయ సంగీతాన్ని సినిమాలలో చౌకగా ప్రదర్శించడమూ అభ్యంతరకరమే.

కనుక క్షమార్హముకాని ఆ చిత్ర సన్నివేశాలను తీసి వేయడమూ, అందుకు బాధ్యులైన వారిని తీవ్రంగా శిక్షించడమూ జరగాలి. సంగీత వేత్తలందరూ సమావేశమై - ఇకముందు చిత్రాలలో యిలాంటి తప్పులు రాకుండా చూడాలని నా మనోగత అభిప్రాయము.

**కొమాండూరి శేషాద్రి**

*(ప్రిన్సిపాల్, ఎస్.వి.ఆర్. ప్రభుత్వ సంగీత కళాశాల, సికింద్రాబాద్)*

'నువ్వులేక నేను లేను' చిత్రం సమర్పణ: గిన్నీస్ బుక్‌లో కెక్కిన, గత సంవత్సరం ఫిలడెల్ఫియాలో తానా 'లైఫ్ టైమ్' పురస్కారాన్నా అందుకున్న, లోకసభ సభ్యుడు, డా. డి. రామానాయుడు, నిర్మాత ఆయన కుమారుడు డి. సురేష్, దర్శకుడు కాశీ విశ్వనాథ్, నటులు బ్రహ్మానందం, గుండు హనుమంతరావు. హాస్యం పేరిట, కేవలం ధనార్జన కోసం, జుగుప్సాకరమైన సన్నివేశాలను నిర్మిస్తూ, స్థానబలిమితో, ధనబలిమితో సమాజంలో మాలిన్యం కలిగిస్తున్న వీరూ, వాటిని ప్రోత్సహిస్తున్న ప్రేక్షకులు (అమెరికాలో కూడా పలుచోట్ల ఈ చిత్రాన్ని ప్రదర్శించారు), వీరిని పురస్కారాలను ఆపాదిస్తున్నవారందరూ ఈ సన్నివేశానికి బాధ్యులే. ఈ సినిమాకు కారణమైనవారు క్షమాపణలనందజేస్తూ, ఈ సన్నివేశాన్ని తమ చిత్రంనుంచి తొలగించేంతవరకు, వీరి సినిమాలను, వారి సభలను బహిష్కరించాలి. మనలో కొందరు, ఇది కేవలం సినిమా అని, ఇందుకింత రాద్ధాంతమెందుకని భావించేవారున్నారు. కానీ, సినిమా దృశ్యకావ్యం కాబట్టి వాటి ప్రభావం ప్రజలమీద ఎంతో వుంటుంది. అందుకని దానిలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. 'భారతీయం' కు సహాయపడదలచినవారు, శ్రీ కొత్తా లలిత్ మనోహర్, email: bharateeyam@rediffmail.com గారిని సంప్రదించండి.

శ్రీ నండూరి పార్థసారథిగారికి,

నమస్సుమాంజలులు. మీరు నిర్వహిస్తున్న రసమయిలోని అంశాలు ఎంతో హృద్యమంగా, రసరమ్యంగా ఉన్నవి. వర్తమానంలో నశిస్తున్న తెలుగు భాష, కళ, నాట్య, గాన, సంస్కృతి రంగాలను పునర్వ్యవస్థీకరణకు కంకణం కట్టుకున్న మీరు శ్లాఘనీయులు. మొదటి సంచికనుండి క్షుణ్ణంగా అన్ని పుటలను చదువుతున్నాను. కానీ, మార్చి 2002 సంచిక నాకు ఈ రోజు, ఏప్రిల్ 2, 2002 న చేరింది. అందులో 16 వ పుటలోని 'త్యాగరాజస్వామి పట్ల మహాపచారం' అన్న నివేదిక చదువుతూంటే మనస్సంతా వికలమైంది. శరీరమంతా జలధరించింది. మెదడు మొద్దుబారింది. శ్రీ రాముణ్ణి నమ్ముకుని, ధనకనకవస్తువాహనాలామీద కాంక్షలేకుండా శుద్ధమైన తెలుగుభాషలో మహోత్కృష్టమైన కీర్తనలును రచించి, స్వరపరచి, అపూర్వ రాగాలను నిర్దేశించి, కర్ణాటక సంగీత రీతులకు ఒరవడిపెట్టి రెండువందల యాభై సంవత్సరాలుగా మహామహులచే కీర్తింపబడ్డ శ్రీ త్యాగయ్య కీర్తనలను, కర్ణాటకసంగీతాన్ని ఒక క్షుద్రుడు అనూహ్యమైనరీతిలో హేళన చేయడం, అపహాస్యం చేయడం క్షమించరాని మహాపరాధం. యావదాంధ్రులను, కర్ణాటక సంగీతప్రియులను, మానవజాతినే తీరనివిధంగా అవమానించడం అవుతుంది. ఆ సన్నివేశాన్ని నిర్మించిన నిర్మాత, సమర్పించిన వ్యక్తి, దర్శకత్వం వహించిన మనిషి, నటించిన జీవులు, ఆ దృశ్యాన్ని చూసిన, చూస్తున్న ప్రేక్షకులు అందరూ ఈ బుద్ధిహీనతకు బాధ్యులే. అందరూ శిక్షార్హులే. ముఖ్యంగా ఈ దృశ్యాన్ని అనుమతించిన సెన్సార్ బోర్డును ముందుగా శిక్షించాలి. 'భారతీయం' చేస్తున్న పని అభినందనీయం. వారికి సహాయంగా పదివేల రూపాయల విరాళాన్ని అందజేస్తున్నాను. ఇతరులను కూడా సహాయపడమని కోరుతాను. భారతీయం తలపెట్టిన ఈ మహాయజ్ఞం నిర్విఘ్నంగా కొనసాగాలని కోరుతున్నాను. ఈ కర్తవ్యనిర్వహణలో నావల్ల ఏ సహాయం కావలిసివచ్చినా అందిస్తాను.

ఇంకోమాట. Stanley Kubrick నిర్మించిన 'Eyes Wide Shut' అనే చిత్రంలో ఒక జుగుప్సాకరమైన దృశ్యంలో 'పరిత్రాణాయ సాధూనాం... ' అనే భగవద్గీత శ్లోకాన్ని నేపథ్య సంగీతంలో పఠించడాన్ని పలువురు విమర్శించగా, ఆ చిత్ర నిర్మాత, దర్శకుడు క్షమాపణ చెప్పుకుని, తదుపరి ప్రతులలో ఆ నేపథ్యసంగీతాన్ని తొలగించి చిత్రాన్ని విడుదల చేశారు. ఆ తెలివి, తెగువ, సంస్కారం మన చిత్రనిర్మాతలకుంటుందని అనుకోను.

ఇట్లు మీ నేస్తం

డా. కిడాంబి రఘునాథ్,
1 Woodlake Drive
Piscataway, NJ 08854.

---

**త**న కూతురు ప్రేమిస్తున్న చంద్రశేఖర్‌ని యింటర్వ్యూకి పిలిచాడు మంజుల తండ్రి.

'అమ్మాయి సంగతంతా చెప్పింది - పెళ్లయాక ఏంచేదా. మనుకుంటున్నావ్?'

'దేవుడు దయదలిస్తే జాబ్‌లో జాయినవుతాను' - అన్నాడు చంద్రశేఖర్.

'ఆ తర్వాత ఏం చేస్తావ్?' అని మంజుల తండ్రి ప్రశ్న.

'దేవుడు దయదలిస్తే మాకంటూ ఒక యిల్లు కొనుక్కుంటాం'.

'ఆ తర్వాత ?'

'దేవుడు దయదలిస్తే, ఒక కారు కొనుక్కుంటాం.'

'బావుంది - మీ పెళ్లి విషయం ఆలోచించి చెబుతాను.'

చంద్రశేఖర్ వెళ్లి పోయాక, మంజుల తల్లి తన భర్తని అడిగింది: 'మీకు నచ్చినట్టేనా ? అబ్బాయి బావున్నాడు - బుద్ధిమంతుడు'

'నిజమే - బుద్ధిమంతుడే కాని, మామగారు దేవుడను కుంటున్నాడు.'

**— కె శ్యామసుందరి బెంగుళూరు - 2**

**అ**హల్యగారూ, మీ అబ్బాయి నన్ను ఈ రాయితో కొట్టాడు. కొద్దిలో తప్పిపోయింది గాని లేక పోతే నా కన్ను లొట్ట పోయేది - అని ఫిర్యాదు చేసింది పక్కవాటా లక్ష్మి.

'అమ్మాయ్ లక్ష్మీ, నీవు పొరబడు పోతున్నావు. మా అబ్బాయి అయి వుండడు.'

'అలా అంటారేమిటి - నేను క్లియర్‌గా చూస్తే ?'

'మా వాడు గురి తప్పడే !' - అన్నది అహల్య అనాలోచితంగా.

**— ఐ సుబ్రహ్మణ్యేశ్వర్రావు**

# మెఱపులు: కాలం పరుగు

- వేమూరి వేంకట రామనాథం, **Piscataway, NJ**

నేను క్రిందటివారం ఒక గ్రోసరీ స్టోర్‌కు వెళ్ళి, అందులోని ఐల్స్ లో నెమ్మదిగా పచార్లు చేస్తున్నాను. ప్రత్యేకంగా నేను కొనుక్కొనవలసనది యేమీలేదు. నాకు కావలసినవన్నీ నా కొడుకులు, కోడలు, కుమార్తె ఎప్పటికప్పుడు తెస్తూనే ఉంటారు. నేను ఊరకే వివిధమైన అరలలో ఉన్న వస్తువులను చూస్తూ నడుస్తున్నాను. ఏ ప్రత్యేక అవసరంలేదు కాని, ఏయే వస్తువులు ఎంత తక్కువ శాతం ఫాట్, కొలెస్టొరాల్ మొదలయినవి కలిగియున్నాయో అని సరదాగా చూస్తున్నాను. ఎప్పటికప్పుడు క్రొత్త వస్తువులు మార్కెట్‌లోకి వస్తూవుంటాయికదా, అయితే ప్రతిదీ ప్రతి దుకాణంలోను ఉండకపోవచ్చు.

ఒక ఐల్‌లో షాపింగ్ కార్ట్ మెల్లగా తోస్తూ ఒక పెద్దమనిషి కనపడ్డాడు. మెల్లగా అంటే బలంగా లేక మెల్లగా, అది చూస్తూంటేనే తెలుస్తోంది. అతని ముఖం చూశాను, ముడుతలుపడి ఉంది. గొంతు ఎంత వదులుగా ఉన్నదో చూస్తే తెలుస్తుంది అతడు చాలా వృద్ధుడని. గొంతు చర్మం తనంత అదే కదలుతున్నట్లు అనిపిస్తున్నది.

ఆయన దగ్గఱ జేరి అన్నాను, ' అయ్యా! మీ బండి నేను తోస్తాను, కొంతసేపు,' అతడు నెమ్మదిగా 'వద్దు, వద్దు. నా భార్య అక్కడ ఉంది. ఆమె నాకు సాయం చేస్తుంది.' అన్నాడు.

సరే, నాలుగయిదడుగులు ముందుకు వేశాను. ఒక ముదుసలి స్త్రీ కనపడ్డది. ఆమె యితని భార్యయే అయిఉంటుంది అనుకున్నాను. ఆమె పై అరలోనున్న వస్తువునేదో తీసికోటానికి ఒక చేయి క్రింది అరమీద దన్నుగా వేసి, రెండవ చేయి పై అరవైపు జాపింది, కాలివ్రేళ్ళమీద నిల్చుంటూ, శరీరం కొంచెంగా వణుకుతూ. ఆమె కోరిన వస్తువు దొరికిందో లేదో కాని, ప్రక్కనున్న వస్తువులు క్రిందపడినాయి. ఆ ప్రక్కనే వెడుతున్న స్టోర్ సిబ్బందిలోని వాడొకడు గట్టిగా చూపులు త్రిప్పి వెంటనే ఆమె ముఖం చూసి, తగ్గి, క్రిందపడ్డ వస్తువులు సరిగా తిరిగి అరలలో ఏర్పరచాడు. నేను ముందుకు వెళ్ళాను, అమెను సరిగా చూస్తూ. అమె తన భర్తకన్న కొంత ఎక్కువ వయస్సుదానిలాగా కనపడింది. వయస్సు ఎలా ఉన్నా శరీరపటుత్వం బట్టి నా ఊహ సరియైనది అనుకున్నాను.

కొంతసేపటికి నేను స్టోర్ బయటకు వెళ్ళాను. ఆ పెద్దమనిషి నాలుగు అడుగుల దూరంలో తన కారువైపు షాపింగ్ కార్ట్ లాగుతూ కనపడ్డాడు. స్థలం కొంచెం ఎత్తు కోణంలో ఉండటం వల్ల తన బాధ మఱింత ఎక్కువగా కనపడింది. నేను తిరిగి అతని దగ్గఱకు వెళ్ళి, ' అయ్యా, యిప్పుడయినా నన్ను సాయంచేయనీయండి' అని అన్నాను. అతడు వెనుకటిలాగానే, 'నా భార్య వస్తున్నది' అంటూ ఉండగానే నేను బండిమీద చేయివేసి, 'రండి మీ కారువైపు' అన్నాను. అప్పుడు ఒక సెక్యూరిటీ వాడు వచ్చి 'చూశారా, నేను అప్పటినుండి చూస్తున్నాను. ఇతడు మీ వెనుకే తారట్లాడుతున్నాడు స్టోర్‌లో. అయ్యా ఇతను మీవాడా?' అని అడగ్గానే ఆయన కాదు అన్నట్లు తలత్రిప్పాడు. 'అలాగా' అంటూ అతను నా దగ్గఱకు విసురుగా వచ్చి 'ముసలివాళ్ళు కదా అని బండి లాక్కుపోవాలనుకున్నావా?' అని అన్నాడు. అయ్యో, పుణ్యానికిపోతే పాపం ఎదురైందనే సామెత ఒకటి ఉంది అని గొణుక్కుంటూ ఉండగా అతని భార్య నెమ్మదిగా వస్తోంది. సెక్యూరిటీవాడు ఆమెను కూడా ఇతను తెలుసా, ఎప్పుడైనా చూశావా అని అడిగాడు. ఆమె నావైపు చూసి వెంటనే అంది, ' ఆ, మా యిళ్ళవైపువాడే. మొన్న సీనియర్సు సమావేశంలో చూశాను' అని అంది. నా అదృష్టం బాగుండి, సారీ సర్ అంటూ తనదారిన తాను వెళ్ళాడు.

నేను మెల్లగా ఆమె దగ్గఱకు వెళ్ళ నిల్చున్నాను కృతజ్ఞత చూపిస్తూ. ఆమె భర్త కూడా అక్కడకు వచ్చి 'మొన్న సమావేశంలో ఈయన ఉన్నాడా, నేను కనిపెట్టలేదే' అన్నాడు. అమె అవును అంటూ నా వంక ఆదరభావంతో చూస్తూ, మఱీమఱీ నా మొగంకేసి చూస్తూ, తటాలున అఱిచిం, 'ఊహూ, ఈయనకాదు. నేను మఱొకరినెవరినో చూశాను, ఈయన అలా ఉన్నట్లున్నాడు, కాని దగ్గఱకు వచ్చి సరిగా చూస్తే ఈయన కాదండీ ' అని అన్నది. ఆమె భర్త అన్నాడు, 'తనకు దృష్టి అంతగా కనబడదండీ, ఎవరినోచూసి మీరనుకుంది' అన్నాడు.

అంతవఱకు నా అదృష్టం బాగుంది అనుకుని నేను అవతలకు వెడుతూ విన్నాను, అతడు అడుగుతున్నాడు 'డియర్, నీవు కారు నడుపుతావా, నేను నడపనా' అని. 'నీ యిష్టం డార్లంగ్, నేను తెచ్చినవాటిలో ఒక కొత్త వస్తువున్నది చూశావా అల్ట్రా గోర్మే డిన్నర్సు అన్న చిన్న డబ్బా. టూ ఫర్ 89. అందుకని రెండు కొన్నాను.' అంది. అతడు వాటివైపు తీక్షణంగా చూస్తూ, 'కానీ, యిది డాగ్ ఫుడ్ నీవు తొందరలో ఇది తీసుకొని వుంటావు' అని నిట్టూర్చాడు బిగ్గఱగా.

నేను నిట్టూరుస్తూ నా త్రోవను వెళ్లాను. ఆ దంపతులకు పిల్లలు, మనుమలు, మునిమనుమలు ఉన్నారో లేరో నాకు తెలియదు. కనీసం వారానికొకమారు తమ కొనుబడిల సందర్భంలోనైనా సాయం చేయగలవారెవరూ లేరో ఈ అమెరికన్ డ్రీమ్‌లో అని విచారించాను.

ఇటీవల నా యింగ్లండ్ యాత్రలో ఒక చిరకాలమిత్రుని యింటికి వెళ్ళాను. 'ఇక్కడ కొద్దిరోజులు మీరుండవచ్చు. మా యింట్లో తగినంత స్థలం, వసతి ఉంది. ఏమీ అనుకోకండి' అని గృహస్థుడు అనగానే అయన భార్య నన్ను ప్రతిగదిలోనికి తీసుకవెళ్ళి అక్కడ ఉన్న ఫోటోలు, చిన్నపిల్లల ఎలుగుబంట్లు మొదలయినవెన్నో కుతూహలకరములైన వస్తువులు చూపింది. గదులు చక్కగా ఆ ఉదయమే తీర్చిదిద్దినట్లుగా ఉన్నాయి. ఏ గదిలోకి వెళ్ళినా అలాగే ఉంది.

సరే, రెండురోజులపాటు ఉంటాను అని, ఆయనకు ఉత్తరంలో నేను సూచించినట్లే నిశ్చయించాను. కబుర్లు సరదాగా జరుగుతున్నాయి. భోజనసదుపాయం బాగుంది. మధ్యమధ్య వారి మిత్రులు రావటం, ఉత్సాహంగా అందఱు మాటలాడుతూ ఉండటం జరుగుతూనే ఉంది.

కాని, నాకెందుకో వారి యిద్దరి మొగాలలోను ఒక విధమైన వెలితి, వేదన తాండవిస్తున్నట్లుంది. వారు ఒకరినొకరు చూసుకుంటూ కూఱ్చునప్పుడు అది యింకా స్ఫుటంగా గోచరించింది. సరే, ఎన్నో వ్యక్తిగతకారణాలు ఉండవచ్చును అనుకుంటూనే నేనది గమనించనట్లే ప్రవర్తించాను.

రెండవరోజు నా స్నేహితుడు తన క్రిస్ట్‌మస్ సరంజామా బైటకు తీసి తనకు వచ్చిన కార్డులు చూపుతూ, తాను వ్రాస్తున్న ప్రత్యేకమైన కార్డు నఆముందు ఉంచాడు. 'చాలా బాగుంది, మీరు, మీభార్య యింతచక్కని

వాక్యాలు కుఱ్చారు. ప్రతియేడు మీ యిరువురి జంట శుభాకాంక్షలు నాకు వస్తునే ఉన్నాయి' అని అన్నాను.

ఒక్కతృటిలో ఆయన ముఖం మబ్బు క్రమ్మినట్లుంది. మెల్లగా నా దగ్గఱకు చేరి గుసగుసల స్థాయిలో అన్నాడు ఈ వైభోగం ఎన్నాళ్ళో అని.

నాకు వెంటనే అర్థం కాలేదు. రెండు నిముషాలపిదప ఆయన వంక చూస్తూ 'ఎవరు చెప్పగలరు, ఎవరు ఎన్నాళ్లో....' అని అన్నాను. ఆయన ఇంకా దగ్గఱగా చేరి, 'అలాంటి బాధ యేమీకాదండి. కాని, మా యిరువురిలో ఎవరు ముందో అన్న ఊహ మనస్సుకు తగలటం ప్రారంభమయింది. ఎవరో ఒకరు ముందుపోవటం తటస్థిస్తుందిగదా, ఏ ప్రమాదంలోనో ఒకేసారి యిద్దరూ పోతే తప్ప! ఈ అనుల్లంఘనీయమైన విషయం నాలో ప్రతి నిముసం తొలకరిస్తోంది. నేను బ్రతకాలని కాదు, నేను ముందు.... అయితే... ఆమె...' ఎంతో మనోవ్యథకు చిక్కుతుందో అన్న బాధతో కళ్ళనీళ్ళు పెట్టుకున్నాడు.

నేను విచారంగా తలవంచి, 'అయ్యా, యిలాంటి సహజసిద్ధమైన సంఘటనలను గుఱించి మనం ఆలోచించి ప్రయోజనం లేదండి' అని అన్నాను. ఆయన అయితే నేను ఆమెతో ఇలాగని ఎప్పుడూ అనలేదులెండి అని అన్నాడు.

పదినిముసా[illegible] ముగ్గురం సరదాగా కబుర్లు చెప్పుకుంటూ కాఫీ త్రాగాము. ఆయన పూర్తికాని కాఫీకప్పు చేతపట్టుకుని మెయిల్ చూసివస్తానని వెళ్ళాడు.

నేను సోఫాలో బాగా వెనుకకు ఆనుకుంటూ, ఆమెవంక చూస్తూ చూస్తూ ఉండగానే, ఆమె ముఖంలో నేను అంతకుముందు పసిగట్టిన మబ్బుచాటిక యేదో క్రమ్ముకున్నట్లు కనపడింది. నేను ఊరకే 'కాఫీ చాలా బాగుందండి' అని అన్నాను. అమె చిరునవ్వు నావైపు చిలుకుతూ, దాని వెనుక ఉన్న మబ్బును కప్పుకోలేకపోయింది.

మీవారు ఇంత వయస్సులో కూడా ఎలా ఎగిరి గంతు వేశారో చూడండి అని నేను సంభాషణార్థంగా అన్నాను. ఆమె తిరిగి ఒక చిరునవ్వు తునక విసిరి, మఱల ఏదో దిగులు ఆలోచనలో పడినట్లు ముఖం త్రిప్పుతూ నావంక తీక్ష్ణంగా చూస్తూ అన్నది, 'చూడండి, మాకు అన్నీ ఉన్నాయి. ఏదీ కొఱత అనే ఆలోచన లేదు. కాని క్రమంగా నన్ను ఒక మనోవేదన క్రమ్ముకున్నదండీ. మా యిద్దఱిలో ముందు ఎవరు ---' అని అంది. వెంటనే అంది, 'నేనే బ్రదికి ఉండాలని కాదండోయ్ - నేనే ముందు అయితే.. ఆయన ఎంత మనోవ్యథతో ఎలా జీవిస్తారో అన్న వేదన నాలో...' అంటూ కన్నీరు తుడుచుకుంటూ, 'నేనాయనతో ఎన్నడూ యీమాట అనలేదులెండి.'

అదివఱకులాగానే నేనూ బొటబొటా కన్నీరుకార్చాను. ఏలోటులేని దంపతుల మనస్సులలో నాట్యం చేసే అనివార్యసంఘటనను గూర్చిన ఆలోచన యింతగా, ఇంత మనశ్శుద్ధిగా గమనించటం నా హృదయాన్ని కదల్చింది.

కాలం పరుగెడుతున్నకొద్దీ, వయస్సెక్కువవుతున్నకొద్దీ తన నీడను చూసి తాను భయపడే సంఘటనలు, మానవజీవితంలో జననమరణాలు సహజమయినా వాటి పరిణామాలను గురించిన ఆలోచనలు మనస్సునెప్పుడూ కలతపెడుతూనే ఉంటాయి. ఇలా జీవితచక్రభ్రమణం అనివార్యం, అనూహ్యం..... ☸

''వీరోచిత కార్యాలకు అబ్బిన సుగంధం వంటిది కీర్తి. ''

- సోక్రటిస్

**The Telugu Fine Arts Society, Inc.**

(A TAX EXEMPT & NOT FOR PROFIT CORPORATION)

10 TAYLOR RUN, HOLMDEL, NJ 07733

(732) 957-0404

తెలుగు కళా సమితి

## MEMBERSHIP APPLICATION FORM

From______________ To______________ (New/Renewal)
(Month/Year) (Month/Year)

MEMBER: ______________________ ______________________
(Dr./Mr./Mrs./Ms.) Last Name First Name

SPOUSE: ______________________ ______________________
(Dr./Mr./Mrs./Ms.) Last Name First Name

SPOUSE: ______________________ ______________________
(Dr./Mr./Mrs./Ms.) Maiden Last Name Maiden First Name

CHILDREN/ DATE OF BIRTH ______________________ ______________________

______________________ ______________________

______________________ ______________________

ADDRESS: ______________________________________________
Number Street Apartment No.

______________________________________________
City State/Zipcode

PHONE: ______________________ ______________________
Home (Member) Office (Member)

______________________ ______________________
E-Mail Office Phone (Spouse)

OCCUPATION: ______________________ ______________________
Member Spouse

**I do not have any objection to publish my name/spouse's name/children's names/ children's ages/dates of birth/address/phone number/e-mail number/my occupation/spouse's occupationin TFAS annual directory.**
**(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)**

**SIGNATURE:______________________________DATE: ______________**

**MEMBERSHIP DUES: ( ) LIFE US $150 ( ) ANNUAL US $35/Year**
**CANADIAN MEMBERS: ADD US$50 FOR LIFE AND US$10 FOR ANNUAL**

**Please make check payable to Telugu Fine Arts Society and mail it along with duly completed application form to: TFAS, C/O Mr. Thoga Viswam, 826 Inman Ave., Edison, NJ 08820**

**Children of members automatically become members of TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.**

## MOVED?

Telugu Jyothi is sent on US Bulk Mail which normally takes about 2-3 weeks before it reaches the addressee. *US post office do not redirect bulk mail.* When it is returned to us, it costs $0.50 each time. *Please send us your new address everytime you move promptly.*

Effective Date:______________

Name:______________________________________

**New Adress**: Street:______________________________

City, State, Zip:______________________________

Phone & E -Mail:______________________________

**Old Address**: Street:______________________________

City, State, Zip:______________________________

Mail to: TFAS C/O Dr.Ramakrishna Seethala, 17 West Kincaid Dr. West Windsor, NJ 08550. Your cooperation is well appreciated

OFFICE HOURS BY APPOINTMENT

## SRINIVAS S. VASIREDDI, M.D.

***Diplomate American Board of Gastroenterology***

179 Main Street
Wood Bridge, New Jersey 07095
Tel: (732) 634-5442
Fax: (732) 634-5441

2080 Route 35
Holmdel, New Jersey, 07733
Tel: (732) 796-0025
Fax: (732) 796-0024

**Web:** http://www.MyDoctor.com/vasireddi

**ADMITTING and CONSULTATIVE Privileges at**

JFK, Bayshore, Raritan Bay Medical Center (Perth Amboy and Old Bridge), Rahway and Robert Wood Johnson University Hospitals.

## Dr. Bala Jonnalagadda, M.D., F.A.A.P

(Female Doctor)

**Experienced Board Certified Pediatrician**



***Friendly, Caring Service for Newborns, infants, Children, and Adolescents***

Services Include:

*Free Prenatal Consult* | *Well Visits* | *Immunizations* | *Sick Visits*
*School Physicals* | *Sports Physicals* | *Travel Vaccines*

*DAY, EVENING, & SATURDAY APPOINTMENT AVAILABLE*
*WALK-INS WELCOME, 24-HOUR EMERGENCY COVERAGE*
*MOST INSURANCE PLANS/HMO/MEDICAID ACCEPTED*

**Location :** 330 Livingston Avenue, New Brunswick, NJ 08901
**Phone:** (732) 545-9878
**AMPLE PARKING AVAILABLE**

# న్యూజెర్సీనుండి హైదరాబాదుకు

-ఆచార్య ఖరిడేహాల్ వేంకటరావు, **Hyderabad, AP**

ప్రతి సంవత్సరం న్యూజెర్సీనుండి హైదరాబాదుకు హేమంత శిశిరములలో ఆచార్య వేమూరి వేంకట రామనాధంగారు ఒక విశిష్టమైన సాహితీవీచిని పొరలచేస్తారు ఎనిమిది సంవత్సరాలుగా. వేమూరి చంద్రావతీ రామనాధం ఛారిటబుల్ ట్రస్ట్ వారి కార్యకలాపాలీ సంచలనానికి ముఖ్యకారణాలు.

క్రిందటి జనవరిలో రిజర్వుబ్యాంక్ డిప్యూటీ గవర్నర్ డాక్టర్ వై. వేణుగోపాలరెడ్డిగారు ఆవిష్కరించిన 'తొలి సంజనుండి మలి సంజదాక' అన్న పుస్తకంతో ఈయేటి కార్యక్రమాలు మొదలయినాయి. ఇది 'డాన్ టు డస్క్' అని ఆంగ్లంలో శ్రీ రామనాధంగారు వ్రాసిన ఆత్మకథాత్మకమైన వివిధానుభవ సంకలనమునకు అనువాదం. పదవ ఫైనాన్స్ కమీషన్ సభ్యులు శ్రీ బి.పి.ఆర్. విఠల్, సుప్రసిద్ధ సారస్వత విమర్శకులు శ్రీ జి.వి. సుబ్రహ్మణ్యం మొదలుగు ప్రసిద్ధుల అభిందనలతో ఈ పుస్తకం సభకు నివేదించబడింది. రామనాధంగారి కుమారుడు కృష్ణ సూచనతో ఈ తెలుగు రచన చేసే అవకాశం నాకు లభించింది. నాకు ఆర్థికవాణిజ్యశాస్త్రాలలో ఉపాధ్యాయులయిన రామనాధంగారితో సారస్వత సాహచర్యం క్రమక్రమంగా అభివృద్ధిచెంది నా యీ సాహసానికి ప్రోత్సాహం యిచ్చింది. నాటి వక్తల విశ్లేషణతతో మూలరచన చేసిన వారికెంత అభినందన చేకూరిందో, తెలుగులోకానికి అది అందజేసిన నాకు అంత తృప్తికరమైన మెప్పుదల మఉట్టింది అని వినయపూర్వకంగా గర్విస్తున్నాను. ఈ పుస్తకం కొన్ని కళాశాలలవారు తమ ఆన్యువల్ డే బహుమతులలో ఇముడ్చుతున్నారు.

నాలుగురోజుల అనంతరం ఏటేటా ట్రస్టువారు నిర్వహించే సారస్వతసదస్సు మొదలయింది. జ్ఞానపీఠ పురస్కారగ్రహీత ప్రారంభోపన్యాసం చేశారు విశిష్టాతిథి గౌరవంతో. వారి మాటలు మా సారస్వత సాంప్రదాయ ప్రాముఖ్యాన్ని చక్కగా వెలువఱచినాయి. నాటి ఉపన్యాసం 'వాడుకభాష' మీద ఆచార్య జి.వి.యస్. వారిది. శాసించలేరుకాని, మాటాడేభాషకు యథాతథంగా కావ్యార్హత ఎంతవఱకు గలదో జాగ్రత్తగా నిర్ణయించాలి అని వారి ముఖ్యసందేశం. ఆ పైని శ్రీ పొత్తూరి వేంకటేశ్వరరావుగారు (తెలుగు ప్రెస్ అకాడెమీ చైర్మన్) పత్రికాభాషను గురించి ముచ్చటించారు.

మఱునాడు క్రిందటి సంవత్సరాలలోకన్న భిన్నమైన కార్యక్రమం ఒకటి ప్రారంభమయింది. ఒకే విషయంమీద మూడు గభీరమైన పండితోపన్యాసాలు మూడురోజులపాటు జరిగాయి. విషయం - ఎంత తొలిచినా తరగని కాళిదాసు రచనావైభవం. ఉపన్యాసకులు - చిట్టిగూడూరు పాఠశాలలో సంస్కృతం అభ్యాసనం చేసి, నాలుగు దశాబ్దాలుగా సంస్కృత అధ్యయనం గావిస్తున్న పండితోత్తముడు స్రీ మేడిచర్ల గోపాలకృష్ణమూర్తి శాస్త్రి. వీరికి నిరుడు విశాఖలో తెలుగు అధికారభాషాసంఘం తరఫున ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడుగారి చేత సత్కారం జరిగింది. కాళిదాసు పదప్రయోగము, కాళిదాసు ఉత్ప్రేక్షాలంకారశోభ, కాళిదాసు అర్థాంతరన్యాసములు అన్న మూడు విషయాలపై అనర్గళ వైదుష్యంతో మాటాడారు. అధ్యక్షత వహించినవారు కూడ విజ్ఞానశేఖరులైన ఆచార్య పుల్లెల శ్రీ రామచంద్రుడు, ఆచార్య జి.వి.యస్, ఆచార్య కె.కమల (ఉస్మానియా సంస్కృత అకాడెమీ డైరెక్టరు). ఈ మూడు ఉపన్యాసాలు ప్రత్యేకంగా ఒక పుస్తకంగా ప్రచురింపబడతాయి. సదస్సుల విజ్ఞానం గ్రంథస్థం చేయటం ఈ ట్రస్టువారు ఏటేటా చేస్తున్న సత్కార్యాలలో ఒకటి. న్యూజెర్సీవారికి సంతోషం కలిగించే ఒక విషయం మనవిచేస్తున్నాను. ఈ ఉపన్యాసమాలికకు ఆర్థికపోషణనిచ్చినది న్యూజెర్సీలోని ప్రముఖవైద్యవేత్త డా. రాజిందర్ శర్మ. ఆయన తెలుగువాడు కాదు, కాని సంస్కృతి ప్రియుడు.

తరువాత మార్చిలో రెండు పద్యకావ్యాల ఆవిష్కరణ జరిగింది. ఆచార్య రామనాధం వ్రాసినవి - 'నందనము' అన్న పద్యగేయఖండికలు - సుమారు 250 పుటలలో - సంకలించబడినాయి. ఈ సందర్భంలో న్యూజెర్సీకి గర్వం కల్గించే విషయం ఒకటి ఉంది. ఆ కవితలు అల్లడంలో ప్రకృతి - న్యూజెర్సీలోని పిస్కాటవేలో జాన్సన్ పార్క్ - ఎంతగా తనకు ప్రోత్సాహమిచ్చిందో అది మననం చేసుకుంటూ శ్రీ రామనాధం ఈ గ్రంథాన్ని ఆ పార్కుకే అంకితమిచ్చారు.

క. ప్రకృతికి, మా ప్రాంగణమున
వికృతికి, బహువిహగ మధుర వీణా తంత్రీ
సుకృతికి, స్వయంభువ రసో
పకృతికి, 'నందనము' గేయపద్యము లిత్తున్.

అన్న వారి అంకిత సమర్పణ పద్యం కొనియాడుతూ ఆచార్య జి.వి.యస్‌గారు తమ 'సౌరభం' అనే తొలిపలుకులో వ్రాశారు, 'సూర్యుడిచ్చిన జలాలను సూర్యుడుకే అర్ఘ్యం ఇచ్చినట్లు స్వయంభువమైన రసం ప్రకృతికే తన రససృష్టి అయిన పద్యగేయాత్మక నందనాన్ని అంకితమిస్తున్నట్లు కవి రమణీయంగా చెప్పుకున్నారు.' అని అన్నారు. పైగా ఒక చక్కని ద్విపదసూక్తి వచించారు.

'పైకి చూస్తే ఉద్యానవనానికి కవి ఇచ్చిన ఉపాయనం ఈ సుకృతి
లోనచూస్తే సృజనాత్మకప్రకృతికి కవియిచ్చిన కృతజ్ఞతాంజలి యీ కృతి!'

ఆనాడు ఆవిష్కరింపబడిన నిర్వచనపద్యకావ్యం మఱొకటి 'రామాయణ స్మృతులు', వెయ్యి పద్యాలతో కూడినది. దీనిలోని రచనాశిల్పం అపూర్వ విశిష్టత గలది. రామాయణపాత్రలు వియచ్చలంలో (కలిసినపుడో, విడివిడిగానో) తమ మనోగమనం నిరూపించుకుంటారు. అంతేకాదు, 'అచర' పాత్రలు కూడ - రథాశ్వములు, కాననము, శిలలు - తమ అంతస్థిత భావనలు వెలిబుచ్చుతాయి. ఒక్క రాముడు, సీత మాత్రం ఎక్కడా మాట్లాడరు. ఈ కావ్యంమీద అతి ప్రౌఢమైన విశ్లేషణపూర్వకమైన పలుకులు ఆచార్య మేడిచర్ల గోపాలకృష్ణమూర్తి శాస్త్రిగారు, శ్రీ రంగావఝల మురళీధరరావు గారు, ఆచార్య జి.వి.యస్ ఆగరు వ్రాశాలు. అధ్యక్షత వహించిన శ్రీ ఏలూరిపాటి అనంతరామయ్యాగారు, మిగత వక్తలు సుప్రసిద్ధులు శ్రీ కొత్తపల్లి వీరభద్రరావు, శ్రీ యస్వీ రామారావు 'నందనము' , 'రామాయణస్మృతుల' లోని సారస్వతముక్తములను ఎత్తిచూపారు.

ఈ ట్రస్టువారి సారస్వతసేవ ప్రశంసనీయమటన్న మాట ఒక యెత్తు. న్యూజెర్సీలో, తెలుగు కళాసమితి వారి సారస్వత సమూహాధ్యక్షుడు ఆచార్య రామనాధం ఏటేటా ఇలాంటి ప్రభావవంతమైన సాంస్కృతిక కార్యకలాపం హైదరాబాదులో జరుపుతున్నారన్నది మఱొక యెత్తు, సాహితీపరంగా ఎంతో యెత్తు. ✹

# S. V. Tech Inc.

**SOFTWARE DEVELOPMENT & CONSULTING SERVICES**
**143-02 45 Avenue, Flushing, NY 11355-3536**
**Tel: (718) 886 4077 Fax: (718) 886-7007**
**E-mail: svt2001@aol.com**

- **Hiring Skilled & Experienced Software Consultants**
  with more than one year Project experience in:

  - Oracle/ SQL Server/ Solaris DBAs and NT Administrators.
  - C ++/ VC ++, Oracle, PB and VB.
  - Web Logic, Web Sphere, ATG Dynamo, and Cold Fusion.
  - Java, EJB, CORBA, Beans, and JSP Servelets.
  - XML, ASP, MTS, IIS, COM and DCOM.

- We also Conduct Review / Fresh up Classes for **Interview Preparation and Placement** in some of the Technologies above.
- Competitive compensation with broad range of benefits **Including in-house training and continuing education.**

- H 1B - Visa processing.
- H 1B transfers / conversion to H 1 B for the qualified.
- **Green card** processing for right candidates.
- Attractive referral fee.
- **Self-starters** may earn over 70% of the billing.

This is a two year-old growing company, established by Mr. Venkaiah Dama B.E. Hons., P.E., CLU, ChFC, Professional Engineer & Financial Consultant for over 30 years together with some highly qualified Software professionals in New York.

**Contact: 718-886-4077, e-mail: resume@svtechinc.com**

Looking for Part time Instructors.



# ఒక మౌనం వెనకాల.....

1997 ఆంధ్రజ్యోతి సచిత్రవార పత్రిక, న్యూజెర్సీ కళాసమితి నిర్వహించిన కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎంపికైన కథ.

-చెమన్‌సింగ్

జీవితానికి అత్యంత అందమైనదేమిటి?

బహుశా శాస్త్రవేత్తలు సహితం సరైన జవాబు చెప్పలేరేమో! కానీ నా మటుకు నేను 'మౌనం' అని జవాబివ్వగలను.

అవునూ... ప్రతిరోజూ ఆ యువకుడు అలా బాల్కనికి ఎదురుగా కూర్చుని సముద్రం వంక దీక్షగా చూస్తూ నిండా మౌనంలో మునిగి ఉంటాడు.

మౌనం ఇతనికి అంత అందాన్నిస్తుందా? ఒక్కోసారి చీకటి పడేవరకూ పడమటి దిక్కున నిశ్శబ్దమైన ఆకాశం వంక చూస్తూ అలా ఉండిపోతాడు.

చాలా చిత్రంగా అతనితో ఓసారి మాట్లాడాలనే కోరిక బలపడుతుంది. బహుశా ఫ్రాయిడ్ సైకలాజికల్ థీమ్ నా పట్ల నిజమేననిపిస్తుంది.

కావాలనే ఓసారి ఆయన బీచ్ వెంట నడుస్తున్నప్పుడు వెనకాలే వెళ్ళాను. ఇసుక తిన్నెల మధ్య చూపులను పాతుకుంటూ నడుస్తున్న ఆయనలో... అదే మౌనం... కొద్దిగా వేగంగా ముందుకు కదిలి ఆయన ప్రక్కగా నడుస్తూ...

ఎక్స్‌క్యూజ్‌మీ... కొద్దిగా ఆశ్చర్యపోయాడు.

నా పేరు సంగీత! ఇక్కడికి దగ్గరే మా యిల్లు అన్నాను నేనే ముందుగా పరిచయం చేసుకుంటూ... అతనేమీ మాట్లాడలేదు.

ఈ మధ్యే రోజూ మిమ్మల్ని గమనిస్తున్నాను. మీరింత మౌనంగా అంతసేపు ఎలా గడిపేస్తున్నారు?

ఆయన మరోసారి తలెత్తి నావంక చూసి... మళ్ళీ తలదించుకుని నడుస్తూనే ఉన్నాడు. నాకు మీతో స్నేహం చేయాలనుంది. అవకాశం ఇస్తారా? అన్నాను నేనే మళ్ళీ....

అలా నడుస్తూ చాలా దూరం వెళ్ళిపోయాం. ఎందుకు? అన్నాడు ముక్తసరిగానె...

ఎందుకంటే...! ఎందుకు!? ఎందుకంటే.... ఆ... మీ మౌనం చూసి... ఎస్.... ప్రపంచాన్నీ, జీవితాన్నీ... అందాన్నీ, ఆనందాన్నీ అనుభవించగలరు.

మీరు చాలా విచిత్రంగా మాట్లాడతారు అన్నాడు. ఇసుకపై కూలబడుతూ...

చెప్పండీ... నాతో స్నేహం చేయగలరా...? అన్నాను ఆయనకి కొద్దిదూరంలో కూచుంటూ....

ఆయదో ఆలోచనలో పడిపోయాడు.

ఇష్టం లేకపోతే చెప్పండి అన్నాను.

సరే మీతో స్నేహం చేయడానికి నాకేం అభ్యంతరంలేదు. అయితే ఒక షరతు... అన్నాడు.

ఏమిటది?

.....

అవునూ మీరు నా పట్ల ప్రేమలో పడకూడదు. మీరు నాకు ఈ విషయమై మాటివ్వండి. ఆశ్చర్యంగా చూశాను అతనివంక. విచిత్రమైన మనిషిలా వున్నాడు.

సరే.... అన్నాను.

* * * * *

ప్రపంచాన్ని వేసివ్వడు బాగా తెలుసుకుంటున్నట్టనిపిస్తుంది. జీవితం గొప్పది... దాన్ని విస్తృత పరచాలంటాడతను. ఈ మూడు నెలల కాలంలో... బహుశా నాలో నుండి మరో నేనుగా పరివర్తనం చెందుతున్నానేమో..

సముద్రగాలి ఆహ్లాదంగా ఉంది. సముద్రాన్ని జీవితానికి జోడించి చాలా గొప్పగా చెవుతాడతను.

ప్రక్కనే ఆయన ఏదో ఆలోచిస్తూ సముద్రం వంక చూపును పరుచుకున్నాడు.

నేనో విషయం అడగనా... అన్నాను సందేహిస్తూ అడగండి...

మీరెందుకంత మౌనంగా ఉంటారు. అంతకుముందు అలా ఉండేవాన్నేమో! కానీ మీ పరిచయం తర్వాత ఆ పరిస్థితి చాలా మారింది.

కొంత మారిన మాట నిజమే... కానీ మీ మౌనం వెనకాల ఏదో ఉందనిపిస్తుంది నాకు.

మౌనం వెనకాల ఏమీ ఉండదు. ఏమీ ఉండకపోవడమే మౌనం.

కావచ్చు... కానీ ఒక్కోసారి కొన్ని విషయాలు మౌనాన్ని ఆశ్రయిస్తాయి కదా...

అవుననుకోండి... అతడేదో తడబడుతున్నట్టుగా అనిపించింది. బహుశా మౌనం మీకు చాలా ఆనందాన్నిస్తుందనుకుంటాను.

ఒకనకంగా...

పోనీ మీరెవరినైనా ప్రేమించారా?

ఆయనేమీ సమాధానం చెప్పలేదు.

నాకేదో మాట్లాడాలని ఉంది... ప్రతి రోజూ ఇలా మిమ్మల్ని కలుసుకోవడం నాలో క్రొత్త ఆశలకు... క్రొత్త ఉత్సాహానికే తావిస్తుంది. నేనీ సంతోషాన్ని జీవితకాలం సొంతం చేసుకోవాలనుకుంటున్నాను.

అంటే....!? అన్నాడతను.

సమాధానం లేని నా మౌనంతో రెండు నిమిషాలు నిశ్శబ్దంగా గడిచిపోయాయి.

మీ సహచర్యాన్ని శాశ్వతం చేసుకుంటే బాగుండునని...

అతను అదే మౌనవీక్షణాన్ని సముద్రంపై పరిచి నిశ్శబ్దంగా ఉండిపోయాడు. తర్వాత అతనన్నాడు.

నేను మీకు ముందే చెప్పాను. మీరు నన్ను ప్రేమించగూడదని.

దీన్ని ఏమంటారో నాకు తెలియదు. ఒకవేళ మీరంటున్నట్టు ప్రేమే అయితే..

మీరు దానికి ఏపేరైనా పెట్టండి.

అతనేమీ మాట్లాడలేదు.

పోనీ ఇంతకుముందు ఎవరితోనైనా పరిచయం ఉందా? ఐమీన్... ఎవరికైనా మనసిచ్చారా? మీరన్నట్టు దాన్ని ఏమంటారో నాకు తెలియదు. అది ప్రేమే అయితే కావచ్చు.

ఏవరా అమ్మాయి!? అన్నాను ఆసక్తిగా అతనో నిమిషం సముద్రం వంక తదేకంగా చూస్తూ ఉండిపోయి చెప్పడం ప్రారంభించాడు.

కొంతకాలం క్రితం వరకు నేను నైన్త్ స్ట్రీట్‌లోని తొమ్మిదవ సెక్టార్ ప్రాంతంలో ఉండేవాన్ని. కాలేజీ చదువయ్యాక ఓ కంపెనీలో ఎగ్జిక్యూటివ్‌గా చేరాను. నా గది మేడపైన ఉండేది.

ఇంటి యజమాని వాళ్ళు క్రింది పోర్షన్‌లో ఉండేవాళ్ళు. వాళ్ళింట్లో తండ్రి, కూతుళ్ళు మాత్రమే ఉండేవాళ్ళు. కొద్దికాలం తర్వాత ఆ అమ్మాయితో పరిచయం ఏర్పడింది.

ఒక నిశ్చల ప్రకృతిని ఫ్రేంలో బంధించినట్టుండేది.

ఆమె పరిచయం తర్వాత నేను చాలా సమయాన్ని గదిలోనే గడిపేవాన్ని. జీవితం ఏదో క్రొత్త దారుల్లోకి మళ్ళుతున్నట్టు ఫీలయ్యేవాన్ని. ఇద్దరి మధ్య అనుబంధం రోజు రోజుకీ ఎక్కువైంది. బహుశా మీరు దాన్ని ప్రేమ అంటారేమో అనండి. నాకేం

# SUBRAHMANYAM GANTI
## M.D.,F.A.A.P

*Kind and Gentle Care for Your Child*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

*906 Oak Tree Road*
*Suite E*
*South Plainfield, NJ 07080*
**(908) 822-1181**

4.7 MILES OR 10 MINUTES DRIVE FROM
MIDDLESEX MALL, STELTON ROAD, PISCATAWAY
JUST MINUTES FROM JFK & MUHLENBERG HOSPITALS

*By Appointment Only*
*Weekends & Evenings Available*

*Most Insurances Accepted*

*Affiliated to JFK, Muhlenberg, St. Peters & Robert Wood Johnson Hospitals*

అభ్యంతరం లేదు. ఓ రోజు హఠాత్తుగా ఆమె నా గదికి వచ్చి రేపు ఉదయాన్నే ఢిల్లీలోని తన బంధువుల ఇంటికి వెళతున్నానని చెప్పింది. రావడానికి చాలా రోజులే పట్టవచ్చునని చెప్పింది. నేను కొంత బాధపడ్డ మాట నిజం కానీ కాదని చెప్పడానికి నాకేం అధికారం ఉంది? మౌనంగా ఉండిపోయాను. ఆ తర్వాత కొద్ది రోజులయ్యాక మాటల మధ్య వాళ్ళ నాన్నని అడిగాను. ఇంకా రాలేదేమని.

ఆమింక రాదని... అక్కడే బంధువుల అబ్బాయితో పెళ్ళి నిశ్చయమైందనీ... పెళ్ళి కూడా అక్కడే చేస్తామని చెప్పాడు. నేను స్థాణువునయ్యాను. ఏం మాట్లాడాలో తోచలేదు. వెంటనే నా గదిలోకి వెళ్ళిపోయి తలుపులు మూసుకుని ఆ నిశబ్ద చీకట్లో ఒంటరిగా ఉండిపోయాను. రెండు రోజుల వరకు బయటికి రాలేకపోయాను. పడ్డాను. బాధపడ్డాను. ఏదైనా చెయ్యాలనుకున్నాను. కానీ ఏమీ చేయకుండానే నాలుగు రోజుల తర్వాత గది ఖాళీ చేశాను. జ్ఞాపకాలను తుడిపేసుకునేందుకు ప్రయత్నించాను. కాలమే అన్నింటికీ పరిష్కారమని గడిపేస్తున్నాను.

ఆయన చెప్పడం ఆపి... నిశబ్దంగా ఇసుకలో ఏదో గీస్తూ కూచుని ఉండిపోయాడు. బహుశా కన్నీళ్ళు అతని గొంతుకు అడ్డుపడి ఉంటాయి. రెండు నిమిషాల తర్వాత అన్నాను. గడచిపోయిన దాన్ని మరచిపోండి. మీరే అన్నట్టు జీవితం విశాలమైందికదా....

నేనామెకు చాలా ఋణపడి ఉన్నాను. ఆమె స్థానాన్ని నాకు ఇచ్చినందుకు ఆమెకు చేతులెత్తి నమస్కరిస్తున్నాను. నేను మిమ్మల్ని పూర్తిగా విశ్వసిస్తున్నాను. నా ఈ ఆశను మన్నించండి.

ఆయన కొద్దిసేపటి మౌనం తర్వాత అన్నాడు. నేనేమీ మాట్లాడలేకపోతున్నాను. రేపు మళ్ళీ మనం ఇక్కడే కలుద్దాం. రేపు తప్పకుండా నేను మీతో పాటుగా క్రొత్తలోకానికి శ్రీకారం చుట్టవచ్చు.

నాకిప్పుడు చాలా సంతోషంగా ఉంది.

ఆయన కుడిచేతిని నా రెండు చేతులతో పట్టుకుని నా పెదాలను ఆనించాను.

* * * * *

ఇసుకలో నడుస్తూ వెళుతుంటే ఏదో క్రొత్తగా అనిపిస్తుంది. గాలిలో నడుస్తున్నట్టుగా ఉంది. ఏవేవో ఆలోచనలు నా మస్తిష్కంలో... సముద్రహోరు ఎవరో... చేయితిరిగిన విద్వాంసుడు మృదంగం వాయిస్తున్నట్టుగా ఉంది. ఆకాశం ప్రశాంతంగా ఉంది. సముద్రం పై నుండి చల్లని గాలి బుగ్గలను తాకుతుంది. మా చోటు దగ్గరవుతున్న కొద్దీ నాలో ఏదో అనుభూతి రెక్కలు విప్పుకుంటుంది. ఆ పొదదాటితే... మా చోటు... ఆయన వచ్చేసి ఉంటాడా!?

బహుశా ఎదురుచూస్తూ ఉంటాడు. అనుకోకుండానే నడక మరింత వేగం పెరిగింది.

వెనగ్గా వెళ్ళి సర్‌ప్రయిజ్ ఇవ్వాలి.

అదిగో... అతను....!

అతను... అతని ప్రక్క.....!!???

రండి... రండి...! అతనిలో ఏదో క్రొత్త సంతోషం నేను నిన్న ఇక్కడి నుండి వెళ్ళేసరికి ఈమెవచ్చింది. వాళ్ళ నాన్నతో, బంధువులతో... పోట్లాడి వచ్చేసింది. ఈ ఊరికి నాలుగు రోజులైనా నా గది తెలుసుకోడానికి సమయం పట్టింది.

ఈమే... అంటూ... ఆమెకు నన్ను పరిచయం చేయబోయాడు.

తెలుసు... నమస్తే! మీ గురించి చెప్పారు అంది ఆమెకు నమస్కరిస్తూ... అతను ఆమె గురించి ఏదో చెవుతూనే ఉన్నాడు.

సరే... రేపు మీరిద్దరూ మా ఇంటికి తప్పకుండా రావాలి అన్నాను. కొంత సేపు సంభాషణ తర్వాత.

ఆ తరువాత వాళ్ళిద్దరు సెలవుతీసుకున్నారు. నేను వెనుదిరిగి రెండు అడుగులు వేసి సముద్రం వంక చూస్తూ కూలబడిపోయాను. సముద్ర అలలు విరుచుకుపడుతున్నాయి. చీకటి పడే వరకూ అలాగే ఉండిపోయాను.

జీవితానికి అత్యంత అందమైనదేమిటి!?

ప్రశ్న పాయలు పాయలుగా సుళ్ళు తిరుగుతుంది సమాధానమిప్పుడు మౌనమే అయ్యింది. ●




క్యాషియర్

క్యాష్‌తో ఇయర్ మొత్తం గడిపేవాడు

– పి. బాలచంద్రప్రసాద్, చిలకలూరిపేట

**COSMIC GRANITE & MARBLE INC.**

145 Division Street, Elizabeth NJ 07201

*Tel:* (908) 289 5005 *Fax:* (908) 289 5006

*Toll Free:* 1-866- 9 COSMIC; *Website*: www.cosmicgranite.com

***!! BUY DIRECT FROM IMPORTER/ WHOLESALER FOR SUBSTANTIAL SAVINGS !!***

**VARIOUS SIZES OF TILES AND SLABS AVAILABLE IN STOCK**

***Granite *Marble *Travertine *Slate**
***Limestone *Tumbled Marble *Onyx**
***Ceramic *Porcelain**

Kitchens, Baths, Fireplaces, Countertops,Wall Panels & Tables

*Residential & Commercial projects undertaken*

***Visit our conveniently located showroom / warehouse***

*Open Monday thru Friday; Call for Saturday appointments*

# అలా చెప్పబడింది

- పద్మశ్రీ Dr.S.V.Rama Rao

బుద్దుని బోధలు అందరూ విన్నవే
తిరిగి తిరిగి వారితో వారు చెప్పుకున్నవే
మననం చేసుకొన్నవే
వ్రాసిన వారు లేరు,
చెక్కిన శిలా ఫలకాలు లేవు ,
ప్రతిధ్వనించే పుణ్యభూమి,
భారతావని మాత్రమే ఉంది- సాక్ష్యంగా.
"ఆనందు" డొక్కడే దయామయుని నీడ-
(రామునికి లక్ష్మణునిలా).
ఏకసంథాగ్రాహి- "ఆనందుడు" మరల చెప్పినవే,
తథాగతుని తదనంతరం
ఈనాటికి నిల్చిన బుద్ధ ప్రవచనాలు-
చరిత్రను తిరిగి వ్రాసిన జ్ఞాపకాలు.
అందుకే అంటారు బౌద్ధంలో
"అలా చెప్పబడింది" అని,
మరల,మరల తిరిగింది ధర్మచక్రం-
అందరిని ఆకట్టుకున్న బుద్ధ ప్రవచనం.

మొన్ననే విన్నాను ఓ "మూర్తిగారి" మాట-
ఆయన విన్నదట-నే విన్నది "ఆనందు"డిలా
చెప్పాలని,
నా ద్వారా ప్రసరించే, ఓ సత్యం,
శిల్పకారుని అనుబంధం-
దేవునితో ఉన్న సంబంధం.
కొండల్ని రాళ్ళుగ ,
రాళ్ళని దేవుళ్ళుగ,
మలిచిన మహర్షి, శిల్పి
చెక్కుతున్నాడు-
కాలి క్రింద నొక్కి పెట్టిన రాయిని
కండ్ల కద్దుకొని,
తానూ, రాయీ, ఒకటై-
ఒకటి సజీవం- మరొకటి నిర్జీవం.
నిద్రిస్తున్న రాయిలో,
తన ఊహల్ని, ఊపిరితో నొంపుతూ-
పాదం తగిలి, నిద్రనుండి తేరుకున్న,
"అహల్య"ను గుర్తుకు తెచ్చుకొని
తానే రాముడనుకుంటాడు-
రాయికి ప్రాణం పోస్తాడు.

భగవంతునికే ప్రతిసృష్టినిచ్చే
పరమ పురుషుడతడే

కోలాహలం, కోకొల్లల జనసందోహం.
పూజలు పునస్కారాలు-
ధూప దీప నైవేద్యాలు-
బాజా భజంత్రీలు-
ఓంకార నాదాలు.
ఏమిటి ఈ వైపరీత్యం?
నిద్రించే దేవుణ్ణి లేపాలని ప్రయత్నాలు??
పరవశించిన పరమాత్ముడు,
మగతతో, మూత పడిన కండ్లతో
యోగ నిద్రతో,
సృష్టి, స్థితి, లయల చక్రం తిప్పుతున్న-
ఆస్వామిని
లేపేందుకెవరితరం?
ఒక్క శిల్ప స్రష్టకు తప్ప!

ఆ శిల్పి ఎక్కడ?
వెతకండి -
ముహూర్తం మించిపోతుంది.
అపర బ్రహ్మ!-
నీకొక్కడికే తగునయ్యా!
కండ్లు తెరిపించవయ్యా!!
శిల్పాచార్యా!!!

పూజారి తొందర-
పిలవండి శిల్పిని.
మేళతాళాలు,
వేయి గంటల నాదాలు-
నినాదాలు-
స్వామి వారిని చూచేందుకు
లక్షలాది వేచి ఉన్న కండ్లు .
అదిగో! తనలో తాను-
ఏదో పరధ్యానంలో--
నెమ్మదిగా వస్తున్నాడు శిల్పి.
భగవత్ దర్శనం
తనకే ముందని తెలుసు.

ముకులిత హస్తాలతో
మ్రొక్కే తనకే,
ఆశీర్వాదం-
కరుణామయుని
కటాక్షవీక్షణ
సందర్శనం
చేతిలో ఉలి-
నిద్రనుండి లేపాలి-
దేవుని కండ్లు తెరిపించాలి .
ఉలి మొన,
స్వామి నయన ద్వయానికి,
నమస్కరించింది.
మేలుకో స్వామి!
నీ ప్రసన్న వీక్షణాలతో
మా పాపాల్ని కడిగి వెయ్యి.
చల్లని వెన్నెలలాంటి
నీ దృష్టి,
మా మీద కురిపించు దేవా!
దివ్య సుందరచైతన్య మూర్తి-
నిద్ర లేచిన, అనంత మూర్తి.

అదిగో!
దివినుండి భువికి విచ్చేసిన స్వామి!
దీవన నిచ్చే స్వామి.
ఇక్కడే ఉండి పొమ్మని
ప్రార్థించే జన సందేహం.
త్రొక్కిస లాడే మానవాళిపై
వెన్నెల కురిసింది- దైవదర్శనమైంది.
పూజారి మంత్రోచ్చరణలు-
సాంబ్రాణి పొగలు.

తప్పుకోవయ్యా శిల్పి!
దూరంగా ఉన్న భక్తులతో నిలబడు-
ఆ వరుసలో నిలబడు.
దర్శనం అవుతుందిలే-
అందరికి, ఒక్కసారే, దర్శనం.
స్వామి వారికి, స్నానం చేయించాలి-
అలంకరణలు చేయాలి.

తెరవేయండి-
అందరూ, దూరంగా ఉండండి- దూరంగా-
ఊ- ఊ-.

"అపరబ్రహ్మ, శిల్పాచార్యా" అన్న పూజారేనా!
క్షణంలో మారిపోయిన పూజారి
దేవునికి దూరం చేయగలడా నన్ను!!
భగవత్ సాన్నిధ్యంలో
హారతులిచ్చే అధికారి??

స్వామి! రీజురోజుకు- నాకు
బరువవుతున్న 'ఏండ్లు.
ఉలి మొనలకు
పలుకని రాళ్ళు.
సగం చెక్కి వదిలిన శిల్పాలు
పిలుస్తున్నాయి-
పరుగు లెత్తిస్తున్నాయి.
నిత్య వసంత శోభాయ మాన,
దేదీప్య ధవళ కాంతుల స్వామి.
ఇంద్ర ధనస్సులు వెదజల్లిన,
వెలుగుల కిరణాలు సమూహాలలో,
తారసలాడే-

నీనృత్య విన్యాస సోయగాల
నీడని
నేనే నని!
సకల పూజలందుకునే
నా ఆత్మలోనే,
నీ
నివాసమని!!
చిరుగాలు లొలికించే
నా ఉచ్వాస నిస్వాసాలు
నీ వింజామర లేనని!!!

ఈ పూజరికేంతెలుసు,
నేనెంత దగ్గరో నీకు?

కాని,
నీ పాదపద్మాలను తాకిన
అనుభూతులిహ కొనసాగవు.
నీ పొంతకు చేరే
అదృష్ట మసలే లేదు.
ఇక దూరం నుండి
కొల్చే కోటాను కోట్ల
భక్తుల్లో, నేనొక్కణ్ణి.


NIRMALA AKKAPEDDI, MD

*Board Certified Internist*

**540 Route 10 West**
**Randolph, NJ 07869**
**(973) 328-6870**

*Evening & Weekend*
*Appointments Available*
*Most HMOs are Accepted*

*On Staff at*
**Morristown Memorial Hospital**

**OMEGA TRAVELS**
18 E. Harrison Place, Livingston, NJ 07039

Centrally located in New Jersey

Professional Service

**Plan your next trip with us!**

Best Fares

Call
**SHYLA**

TEL: (973) 992-0138 (973)-992-0143 FAX: (973)-992-5491
Email: Omegatravels@home.com Omegatravels@hotmail.com

**Visit: www.travelomega.com**
Call for emergency travel needs/passport service

With Best Compliments from THOGA VISWAM

# VISWAM FINANCIAL SERVICES

FINANCIAL STRATEGIES
FOR THE NEW MILLENIUM

**BUSINESS * EXECUTIVE**
**PROFESSIONAL * PERSONAL**

**COMPENSATION**
**BENEFIT**
**INVESTMENT**
**COLLEGE FUNDING**
**PRE-RETIREMENT**
**ESTATE**
**PLANNING**

826 INMAN AVE
EDISON, NJ 08820
Phone: (732) 396-4860, (732) 460-1335 Fax: (732) 396-9569
E-mail Address: thoga.viswam@nmfn.com
WEBSITE: www.nmfn.com/thogaviswam

Our ***Financial Services Team*** is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality **PROFESSIONAL, FINANCIAL, INVESTMENT, AND INSURANCE SERVICES.**
We are associated with the **NORTHWESTERN MUTUAL LIFE** and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

* Life Insurance
* Insured Savings/Investment Plans
* Disability Income Plan
* Estate/Second-to-die Plan
* Health Insurance Plan
* Long Term Care Plan
* Visitor's Medical Insurance

**INVESTMENT PRODUCTS**

* Stocks, Bonds, Mutual Funds
* CDs, Money Market Funds
Zero Coupon Bonds

**RETIREMENT PLANS**

* IRA , SEP IRA, ROTH IRA
* Pension Plan
* Profit Sharing Plan
* 401(k) Plan

♦ Funding Options
Securities & CDs

**ANNUITIES**

* Fixed & Variable
Annuities

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

# వందే ధీరభారతీమ్

-- సత్యవాడ (ఓగేటి) ఇందిరాదేవి, హైదరాబాదు.

**తెరలో......**

**(శన్నోమిత్రః వరుణః శన్నోవిష్ణురారుక్రమా**

**ఉభయ భారతి -**

దుర్గే శివే భీమనాదే సరస్వత్యరుంధత్యమోఘ

స్వరూపే శుచీకాల రాత్రిః సతీత్వంపుర్నమః

**భారతి** : ఉభయ భారతీ ! మండనమిశ్రుని అర్ధాంగి ! ఆది శంకరులతో వాదం నెరపిన ప్రజ్ఞా ప్రభావతీ ! శుభంభవతు !

**గార్గి** : ఆహా! ఏమినా అదృష్టం - భారతీ ! ఉభయ భారతీ ఇద్దరూ ఇక్కడే ఉన్నారే - (నమస్కరిస్తుంది)

**ఉభయ** - మహోన్నత బ్రహ్మవాదిని గార్గి రాక మాకూ సంతోషం. పూర్వం జనక రాజర్షి ఆస్థానంలో బ్రహ్మతత్త్వ వివేచన నెరపిన ధీవిశారదకు స్వాగతం. ఆ సందర్భంలో యాజ్ఞవల్క్య మహర్షి ప్రశంసలు బడసిన యోగినివి....

**భారతి** - వాచక్నవివి. నువ్వు నాకు ప్రియమైనదానివి. అందాల సులభమట్టుకు ఎంత ప్రతిభావతి. అద్భుతదార్శనిక శక్తిమతివి. నువ్వూ బ్రహ్మజ్ఞాని సులభా మీరిద్దరూ ఎంతో ఆత్మీయులు నాకు.

**గార్గి** - ధన్యురాల్ని మాతా !

**ఉభయ** - యాజ్ఞవల్క్యుని అర్ధాంగి మైత్రేయిని కూడా స్మరించుకుందాం - ఆయన తపస్సు చేసుకోటానికి వెళ్తూ భార్యలైన మైత్రేయినీ కాత్యాయినినీ పిలిచి ఆస్తిని పంచుకోమంటే. కాత్యాయనికి సంపదలను వదిలివేసి భర్త దగ్గిర బ్రహ్మ జ్ఞానాన్ని మాత్రం స్వీకరించిన బుద్ధిమతి యోగనిధి మైత్రేయి.

భర్త దగ్గిర జ్ఞాన సముపార్జనం చేసిన యోగినీమణులు తమ ఉనికి చేత ప్రపంచాన్ని ధన్యం చేసిన స్త్రీలోక చూడామణులు ఎందరో ఉన్నారు. శ్రీ రామకృష్ణ పరమహంస ఇల్లాలు శారదామణీదేవి అట్టి జ్ఞానమణియే. జీవితమంతా తపించిపోయిన యశోధరకూ ఆ గౌరవం దక్కుతుంది.

గార్గి - ఋగ్వేద కాలంనించీ ఈ సంప్రదాయం అవిచ్ఛిన్నంగా ప్రవహిస్తూనే వున్నది. మను మహర్షి సర్వశ్రేష్ఠ ప్రమాణంగా వేదాన్ని ప్రతిపాదించాడు. వేదో 2_ఖిలం ధర్మమూలమ్ - వేదం వల్లనే మానవ జీవన సాఫల్యం ఒనగూడుతుంది. 'స్త్రీహి బ్రహ్మబభూవిథ' అని శాసించిన మనుమహర్షికి మహిళలు ఋణపడి వున్నారు. స్త్రీలు బ్రహ్మజ్ఞానులవడంవలన ఎంత ముదావహం.

**ఉభయ** : వేదకాలంలో ఎందరో ఋషికలు మంత్రద్రష్టలై వర్ధిల్లారు. ఆత్రేయి, ఘోషా కాక్షీవతీ, అదితి, దాక్షాయణీ, సర్పరాజ్ఞీ మొ॥వారు ఋగ్వేదంలోని దశమమండలంలో అనేక సూక్తాలు దర్శించారు. వేదకాలంలో మంత్రద్రష్టలై తేజరిల్లిన వనితలను - మధ్యయుగపు మూఢులు వేదం చదవటమే నిషేధించారంటే ..... అయ్యో ! ఎంత అన్యాయం ! నువ్వేమంటావ్ గార్గీ !

**గార్గి** : మరల మనుధర్మశాస్త్రసారం మానవులమనసుకెక్కునుగాక.

ఇది భారతదేశం సతీమణుల సత్కోశం

వేదవిలాస నివాసం దివ్యలోకసంకాశం

సీతా సాధ్వీ అద్భుత చరితం చెలువారే పాతివ్రత్యం

దమయంతీ స్మరణం కలిదోషహరణం

సావిత్రీ శమన జయం సుదతీ ప్రగతికి నిర్దేశం --

గంగాది పుణ్యనదీ ప్రవాహ యోగ్యం నిరంతరం

భామతీ లీలావతీత్యాదుల విద్యాదాహం

వీరంతా

భారతీ ధర్మసౌధోపరి గగన తలపు - వీర

సౌమ్య సత్యయశశ్చంద్ర సౌందర్య కళలు

**గౌతమీ బాలశ్రీ** : ఇట్టి అఖండ భారతీయ మహిళా సాంస్కృతిక చైతన్య ధారలో - సీతాయాశ్చరితమ్ మహత్. అనుస్యూతంబుగావచ్చు పాతివ్రత్యంబునకు పరమ ప్రమాణంబు కల్పించిన సాధ్వి ధరణిజను సంస్మరిస్తున్నాను. నమస్కరిస్తున్నాను.

**ఉభయ** : మీరు .... ?

**గౌతమి** : శాతవాహన గౌతమీ బాలశ్రీని - అందరికీ వందనములు

**భారతి** : గౌతమీ బాలశ్రీ వచ్చిందా ? (ఆనందంగా అంటుంది)

**గౌతమి** : ఔనమ్మా ! ఇన్నాళ్ళూ నేను రాలేదు. ఇవాళ తప్పలేదు.

**భారతి** : మీ శాతవాహన రాజవంశం మాతృమూర్తికిచ్చిన గౌరవం ఎన్నదగినది.

**ఉభయ భారతి** : నీ గర్భవాసాన జన్మించిన శాతకర్ణిని యోధాగ్రేసరునిగా. పరిపాలనా దక్షునిగా తీర్చిదిద్దుకున్నావు. ధన్యురాలివైనావు - జిజియాబాయి పుత్లీబాయి మొ॥ వారు కూడా నీ పోలికతో దేశమాతకి సేవ చేశారు.

**గౌతమి** : కన్నబిడ్డలను గొప్పవారుగా మలచుకోవటం ఏమంత విశేషం. ఉభయ భారతీ ! హాలచక్రవర్తి ప్రాకృత గాథాసప్తశతిని కూర్చాడు. ఆ ఏడువందలమంది కవుల్లో ముప్పైమంది కవయిత్రులున్నారు. అణులక్ష్మి రేవ మొ॥వారు. అట్లా కవయిత్రులవడం గొప్ప. లేక వీరనారీమణులు కావడం గొప్ప. మా తర్వాతి కాలంలో సింధు ప్రాంతాన్ని దహీర్ అనే రాజు పరిపాలిస్తుండగా గొప్ప విదేశీ దండయాత్ర జరిగింది. దహీర్ అతని భార్యా వీరస్వర్గ మలంకరించారు. వారి కుమార్తెలు పరిమళదేవి, స్వరాజ్యదేవి. వారిని శత్రుసేనాని బంధించి మహారాజుకి కానుకగా పంపించాడు. ఆ రాజకన్యలిద్దరూ ఉపాయంతో ఆ సేనానిని రాజుచేత చంపించి తాము కూడా ఆత్మార్పణం చేసుకున్నారు. ప్చ్!

**గార్గి** : మొక్కైవంగనిది మానై వంగునా ? తల్లులదే ముఖ్య బాధ్యత. వీర మాతలకి ముఖ్య తాంబూలం నీ కుమారుడి వ్యక్తిత్వాన్ని ఎలా మలిచావో నీ. బాలశ్రీనాసిక్ శాసనం వివరిస్తుంది. (గార్గి వెళ్ళిపోతుంది).

**గౌతమి** : ఔను! నా బిడ్డ రాజ్యానికి వచ్చేనాటికి పరిస్థితులు అల్లకల్లోలంగానే వుండేవి. భారత గంగామైదానాల్లోకి కుషాణులు చొచ్చుకువచ్చారు. పశ్చిమం క్షహరాటుల అధీనంలో వుంది. శకయవన పహ్లవాదులు శాంతి భద్రతలను భగ్నం కావిస్తున్నారు. శాతకర్ణి వీరందర్నీ జయించాడు. క్షాత్రపనహపాణుడిని సమూలంగా నాశనం చేశాడు.

**ఉభయ భారతి** : శాతకర్ణి ఏక బ్రాహ్మణుడై దక్షిణాపథ పతియై త్రిసముద్రతోయ పీతవాహనుడై ప్రఖ్యాతి నందటం అమ్మగారి దయవల్లనే లే"

**గౌతమి** : (భారతి వైపు చూపిస్తూ) అంతకన్నా ఈ అమ్మవారి దయ అంటే బావుంటుంది.

**గౌతమి** : (భారతివేపు చూపిస్తూ) అంతకన్నా ఈ అమ్మవారి దయ అంటే బావుంటుంది.

**ఉభయ** : (నవ్వి) నిజమేకానీ - నీకే అతివినయం.....

**గౌతమి** : ఆ(! నాకు అతి వినయమా? అంటే.....

**భారతి** : (నవ్వి) ధూర్త లక్షణంమటుకు కామ్మా బాలశ్రీ. అందరు తల్లులూ పిల్లల్ని బాగా పెంచగల్గితే ఆదర్శ సమాజం ఆవిర్భవిస్తుంది. జాతికి వీర వనితలూ, కవయిత్రులూ ఎంత అవసరమో వీరమాతలూ అంతే అవసరం.

**రుద్రమ దేవి** : వస్తూ - అనర్ఘ హిరణ్య గర్భకు, మాత భారతికీ, ఉభయభారతీ

**PROVIDING SPECIALIZED PEDIATRIC PERSONAL CARE OF INFANTS, CHILDREN AND ADOLESCENTS FOR OVER 20 YEARS**

# DR. VIJAYA RADHAKRISHNA MD. FAAP

**Board Certified Pediatrician and Associate Professor Of Pediatrics at UMDNJ, Chief of Pediatrics at MRMC**

**Actively teaching medical, PA students and Pediatric residents**

**Children with disorders including asthma, hyperactivity and attention deficits, childhood nutrition, receive utmost care and counseling. Registered nurses offering online telephone advice during office hours. Also provide Free Prenatal pediatric counseling for expectant parents.**

*Dedicated & Experienced Associates*

**DR. RAVI CHENNAPRAGADA**
**&**
**DR. SUJATHA SHANKAR**

*Admission Privileges as Senior Pediatrician at Four Hospitals*

| | |
|---|---|
| NEW BRUNSWICK: | RWJH AND ST PETER'S UNIVERSITY HOSPITALS |
| EDISON: | JOHN F KENNEDY MEDICAL CENTER |
| PLAINFIELD : | MUHLENBERG REGIONAL MEDICAL CENTER |

*We Accept Over 20 Health Care Insurance Plans*
*Two Fully Modernized Offices with State of Art Diagnostic Equipment and Computers*

**155 Stelton Road**
**Piscataway, NJ 08854**
**(732) 752-8442**

**172 Summerhill Road, Suite # 4**
**East Brunswick NJ 08816**
**(732) 390 -7552**

*Monday - Saturday (Day and evening Hours), Separate waiting Room for sick and well care*
*Best of all we communicate in Indian languages*

గౌతమీ, మీకూ అభివందనములు - వీర వనితలైన కైకేయి, నిస్సశ, ముద్గలాని సత్య భామాదుల వారసత్వంతో వచ్చాను.

**ఉభయ** : ఎవరూ? కాకతి రుద్రమా? గణపతి దేవ విశ్వావనీశు నంకతలమున పెరిగిన ఆడుబిడ్డలై ఆంధ్ర రాజచరిత్ర కావ్యమున సువర్ణాక్షరముల నమృత కృతి నిల్పుకున్న వీరతా నిధానమా!??

**రుద్రమ** : తండ్రిగారు నన్ను మగబిడ్డగా పెంచి వీరరుద్రదేవుడనే పేరుతో యావదాంధ్ర దేశానికీ పట్టాభిషేకం చేశారు. కానీ......

**గౌతమి** : రాజ్యం నిలబెట్టడానికి ఎంత కష్టపడ్డావో తెలుసునమ్మా! ఎంత అవహేళన నెదుర్కొన్నావు! చివరికి యాదవ మహదేవరాజు సైతం ఈ ఆడదాన్ని అవలీలగా జయించేస్తానంటూ అపారసైన్యంతో ఓరుగల్లుని ముట్టడించాడాయె.

**రుద్రమ** : మా వంశాన్ని మొదట్లో విరియాల కామసాని కాపాడిందిట. ఆమెకూ కులదేవత భద్రకాళికి మ్రొక్కి సమరం ప్రారంభించాను.

**ఉభయ** : సాక్షాత్తూ నువ్వే దుర్గవై భద్రకాళివై విరుచుకు పడ్డావు. మహదేవ రాజుని ఓడించి బందీగా పట్టుకుని అపార ధనాన్ని గైకొని విడిచి పెట్టావు. ఆ సైన్యాన్ని గోదావరి దాకా తరిమి కొట్టావు. పాండ్యుల గుండెల్లో పల్లవరాజు మెదడులో ఆడ పులిలా నిలిచావు. వీరనారీమణీ ! తరతరాల తరుణులకూ నీవు స్ఫూర్తివి.

**ఉభయ భారతి** : మగలకు మగంటిమిని నేర్పు మగువ వాసి యావదాంధ్ర భూమండలమును రుద్రాంబ మ్రోసె.

**ఝాన్సీ లక్ష్మి** : (వస్తూనే) మేరీ భూమీ నహీదూంగీ, నహీదూంగీ.....

(అంతా ఆశ్చర్యంగా చూస్తారు)

**లక్ష్మి** : మన చరిత్రలన్నీ దుఃఖాంతాలు కావడం ఈశ్వర సంకల్పమేమో రుద్రాంబా! నమ్మకస్థుడైన అంబదేవుడు తిరుగుబాటు చేస్తాడని ఎప్పుడైనా అనుకున్నావా? పండు ముసలితనంలో అతనితో యుద్ధం చేస్తూ వీరమరణం పొందావు.

**ఉభయ** : లక్ష్మీబాయీ! నువ్వా! భారతచరిత్రలో నువ్వొక లక్ష్మివి. సుభాష్ చంద్రబోస్ నాయకత్వంలోని ఆజాద్ హింద్‌ఫౌజులోని కెప్టెన్ లక్ష్మి ఒక లక్ష్మి. ఇద్దరూ ఆణిముత్యాలు - రాణా ప్రతాప సింహుని భార్య పాటేశ్వరిని కూడా తల్చుకుందాము--

**రుద్రమ** : (లక్ష్మితో) నువ్వు చెప్పమ్మాయి ! దేవగిరికీ ఓరుగల్లుకూ వైరమెందుకు? మేము కలిసి మెలిసి వుంటే ఇతరుల దండయాత్రలు సాగేవా? మనకెన్నడూ అంతఃకలహాలు నశించి సంఘటిత బుద్ధి అలవడుతుందోగాని.....

**లక్ష్మి** : సమైక్య సంఘటనలోపించబట్టే గదా ప్రథమ జాతీయ స్వతంత్ర సంగ్రామం దెబ్బతిన్నది. హూణులు నెత్తిమీద మూటలు పెట్టుకుని రాజుల్ని బతిమాలి మన దేశంలోకి ప్రవేశించారు. విభజించి పాలించమని చెప్పి ఒక్కొక్క స్వదేశ రాజ్యమూ కబళించుంటూ వచ్చారు. పిట్టపోరు పిట్ట పోరు పిల్లి తీర్చిన పద్ధతిలో విశాల భారతాన్ని పాదాక్రాంతం చేసుకున్నారు - డల్హౌసీ అనే హూణ రాజ్యధికారి పుర్రెకి మరో బుద్ధి పుట్టింది. అదే దత్తత స్వీకార నిరసన శాసనం లేదా రాజ్య సంక్రమణ సిద్ధాంతం (డ్రాక్ట్రిన్ ఆఫ్ లా) పిల్లలు లేని వాళ్ళు దత్తత తీసుకోకూడదుట. ఆ రాజ్యాన్ని ఆంగ్లేయులకి సమర్పించుకోవాలిట.

**రుద్రమ** : పరుల పాలనతో క్షోభిస్తున్నవేళ దేశభక్తిపరులంతా వాళ్ళని తరిమి వెయ్యాలని దీక్షపూనారు. మంగళ్ పాండే సైన్యంలో తిరుగుబాటు లేవదీసి ప్రాణాలర్పించిన ప్రథముడు - నేనూ తాంతీయాతోపే నానా సాహెబ్ ప్రజానీకాన్ని జాగృతం చెయ్యసాగాము. చివరికి ఝాన్సీ యుద్ధానికి సిద్ధంకాక తప్పలేదు. ఆ ఆంగ్లేయులు ఏ పాపం ఎరుగని నానా సాహెబ్ కుమార్తెని పట్టుకుని బతికుండగానే కాల్చేశారు.

**ఉభయ భారతి** : లక్ష్మీ ! మేరీ భూమీ నహీదూంగీ అని గర్జించి బలవంతులైన హూణులను వణికించిన సింహ కిశోరానివమ్మా. సమర భూమిలో మధ్యందిన మార్తాండుడిలాగా కణ కణ నిప్పులు చెలరేగే నీ ప్రతాపాన్ని తేరిచూడలేక పోయినారు, విదేశీయ సేనానులు. తుదకు నీ శరీరాన్ని కూడా పవిత్రంగా కాపాడి గురుదేవుల దగ్గిరికి చేర్చిన నీ అశ్వరాజాన్ని భారతీయులు ఎప్పుడూ మర్చిపోరు. ధైర్య సాహసాలకు దేశభక్తికి, త్యాగానికి మారుపేరైన నీ పేరు నీ ఊరి పేరు సైతం తమ బిడ్డలకు పెట్టుకుంటారు. దేశీయులు.

**లక్ష్మీబాయి** : కానీ మనవారు దొరల భాషను మాత్రం ముఖ్యంగా నేర్చుకుంటున్నారు. ఇంగ్లీషు వాళ్ళని తరిమేసి వారి భాషను మట్టుకు నెత్తిన పెట్టుకుంటున్నారు భారతీయులు. ఇది మాకందరికీ బాధకలిగిస్తుంది.

**భారతి** : అందరికీ బాధాకరమైన ఈ అంశాన్ని భారతీయులు త్వరలోనే గుర్తించాలని నా ఆకాంక్ష. కవయిత్రి సుభద్రాకుమారి చౌహాను

రాజ్ వంశో నీ భృకుటీ తా నీధీ

ఖూబ్‌లడీమర్ దానీ వహ్ తో

ఝూన్సీ వాలీ రాణీ థీ...... అంటూ ప్రశంసించినట్లు

దేశం నీకెప్పుడూ కృతజ్ఞతా భరితమే సుమా పౌరుషోజ్జ్వల భరితయైన మహిళామణీ!

**లక్ష్మి** : తల్లి భారతికి నా రక్తంతో వీర తిలకం దిద్దగలిగాను. చాలు -

**భారతి** : లక్ష్మీబాయీ ! నువ్వు నా ముద్దు బిడ్డవమ్మాయి.

(అంటూ దగ్గిరికి తీసుకుంటుంది)

వీరరుద్రమదేవి విజయావతారం

శత్రుమర్దనకేళి భద్రావతారం

రణచండ దోర్దండ కదన ప్రచండ

బాహు విక్రమ తేజ ! చలమర్తిగండ

రాజ గండర గండ ! జగదేక శూర.

సాహస భీమాంక సంగర పార్థ - వీరరుద్రమదేవి.

**రుద్రమ** : జననీ నాకింతకంటే ఏం కావాలి - ధన్యురాలిని -

(వెళ్ళిపోతుంది) (ఉభయ భారతి వెళ్ళిపోతుంది)

సరోజినీ నాయుడు (వస్తుంది) అన్ని దానాలకన్నా అన్నదానం మిన్న - వెనకాలే రామభద్రాంబ వస్తుంది.

**రామభ** - డొక్కా సీతమ్మగారూ, మంగళగిరి బాలాంబగారూ ఇత్యాదులు అన్ని కులాల అన్నార్తులకూ ఆదరణతో అన్నం పెట్టారు - ఆ సాధ్వీమణులు నిత్యాన్నదాన వ్రతంతో దానవీరంలో మేటివారని పేరు పొందారు -

(సరోజినీ భద్రాంబలు చేతులు జోడించి)

జయము హిమగిరి మణికిరీటా

జయము సింహళ పాదపీఠా

జయము విజయాంకితలలాటా

జయము ప్రియజననీ ! జయము ప్రియ జననీ !

వేదధాత్రివి జ్ఞాన ధాత్రివి

పేదపాలిటి అన్నపూర్ణవి

వీరరాజ్ఞి ! లేదు నీకిక పారతంత్ర్యమ్మా

అదెత్రివర్ణ ధ్వజ పతాక

ఉదయ పవనాశ్చలితమయ్యెను

పడతి ! జయశంఖారవమ్ముల

నిదుర మేల్కొనుమా

**రామభద్రాంబ** (నవ్వి) : ఓ పడతీ నిదుర మేల్కొనుమా

**తాళ్లపాక తిమ్మక్క** : (వస్తుంది) ఆఁ ఎప్పుడో మేలుకున్నాను. వచ్చాను ఏమిటి విషయం ?

**సరోజిని** : (నవ్వుతూ) ఓహో ! తాళ్ళపాక తిమ్మక్కగారు వచ్చారా? స్వాగతమమ్మా

# IMMEDIATE CARE PSYCHIATRIC CENTER



## What is ICPC?

It is a psychatric outpatient facility, which provides immediate psychiatric treatment for children, adolescents, adults and geriatrics with psychiatric disorders. ICPC services are provided by expert psychiatrists who are ready to assist you promptly. Let us help you explore what is keeping you from enjoying life.

## Feel the difference!

Crisis stabilization.
We have a 24-hour answering service in the event of an emergency, Referral Services Our competent billing department can assist you with insurance reimbursement and payment schedules.
WE CARE!

Telephone: (973) 335-9909
Fax: (973) 335-9910

www.DrToPatient.com/DrSRao

## Services

CHILD, ADOLESCENT, ADULT, GERIATRIC
PSYCHIATRIC EVALUATION
&
PHARMACOLOGICAL MANAGEMENT

TREATMENTS/THERAPY

OBSESSIVE COMPULSIVE
MANIAC DEPRESSIVE (BIPOLAR)
PHOBIAS
PANIC DISORDERS
GENERALIZED ANXIETY
POST-TRAUMATIC
POSTPARTUM DEPRESSION
AFFECTIVE DISORDERS
ALZHEIMER/DEMENTIA

Srinivasa K. Rao M.D.,
Psychiatry
Immediate Care Psychiatric Center
24R Hill Road
Parsippany, NJ 07054

భారతీ సన్నిధికి --

**తిమ్మక్క** : తమరు తెలిసింది అమ్మా సరోజినీదేవీ ! భారతికీ. తమరిద్దరికీ వందన శతములు. అన్నట్టు సరోజినీ ! తమ ఆదర్శ వివాహాన్ని కందుకూరి వీరేశలింగంగారు జరిపించారు కదూ!

**సరోజినీ** : ఔనమ్మా ! నందకాంశ సంభవులు, పదకవితా పితామహులూ అయిన అమ్మయ్యగారి అర్ధాంగికి నమస్సులు - సుభద్రా కల్యాణాన్ని తెలుగు వారికి అందించిన మొదటి గాజుల చెయ్యి నీదే గదా - కాస్త నీ కవిత్వం విన్పిస్తావా ?

**తిమ్మక్క** - అలాగే - అప్పగింతల ఘట్టం చదువుతాను

అప్పుడు కవ్వడి యా సుభద్రయును
హరియు రుక్మిణి సూచి అప్పుడిట్లనిరి
అడల నేమిటికె మాయమ్మ సుభద్ర
అత్తయు నీకు మేనత్తయు గాన
వింత వారెవ్వరు ? వీరిలోపలను
బావమరుదులు చాల భక్తిగలవారు.

**మొల్ల** : (వస్తూ) ఆడువారి కవితలు ఆర్ద్రతకి పుట్టిళ్ళు సుమా తిమ్మక్కా! అనుభవంతో వ్రాసినట్టున్నావు. బావుంది -

**తిమ్మక్క** : రామాయణ కవయిత్రి మొల్లమాంబగారేనా ?

**మొల్ల** : ఇట్టే గుర్తుపట్టావే ?

**తిమ్మక్క** : గుర్తుపట్టక ?

గోదాదేవి వస్తూ.... కస్తూరీ తిలకం లలాట ఫలకే వక్షస్థలే కౌస్తుభం ... అనుకుంటుంటే మొల్లా తిమ్మక్కా ఆశ్చర్యంగా చూస్తూ చెరోవేపూ పట్టుకుని కూచోబెడతాం.

"విష్ణుచిత్త తనూజాతా ! ఆండాళ్, చూడికుడుత్త
నాచ్చియార్, ఆముక్తమాల్యదా, గోదాదేవీ
రా! తల్లీ ! (అంటూ కూర్చోబెట్టి) తిమ్మక్కా ! ఈ చిన్నారి తిరుప్పావై రచయిత్రి. ఈ ధనుర్మాసమంతా నిష్ఠతో గడుపుతుంటుంది గదా - అదుగో ధ్యానం చేసుకుంటోంది. మనం ఈ అమ్మాయిని పలకరించి ధ్యాన భంగం చెయ్యద్దు.

**తిమ్మక్క** : అలాగే మొల్లా ! నీ కవిత్వం కూడా వినిపించవూ ? అంటే కవిత్వం ఎట్లా వుండాలో చెప్పు --

**మొల్ల** : దానికేం భాగ్యం --

తేనెసోక నోరు తీయనయగు రీతితోడనర్థమెల్ల దోచకుండ
గూఢ శబ్దములను గూర్చిన కావ్యమ్ము మూగ చెవిటివారి ముచ్చటగును.

**సరోజిని** : బాగా చెప్పావు మొల్లా !

**మొల్ల** : మరి నీ కవిత్వం వినిపించవూ సరోజినీ !

**సరోజిని** : అట్లాగే !

(బ్యాంగిల్ సెల్లర్‌గానీ పాలంకిన్ బేరర్స్‌గానీ చదువుతుంది)

**ఉభయ భారతి** - యోషారత్నమా ! కవితామయ వనితా లలామమా ! ఆధునిక స్త్రీ గర్వకారణమా ! నిన్ను అభినందిస్తున్నాను.

**సరోజిని** - తలవంచి నమస్కరిస్తుంది.

**తిమ్మక్క** : గుమ్ము, బుస్సు, రింగు, బొణుగు.

**సరోజిని** - ఏమిటీ ??

**మొల్ల** - ఏమిటేమిటి ?

**తిమ్మక్క** - నీకే - దత్తపది. గుమ్ము బుస్సు రింగు బొణుగు అనేమాటలు ప్రతి పాదంలోనూ వరసగా రావాలి. విష్ణు వర్ణన చెయ్యాలి.

**మొల్ల** : సరే -

అనిలాభిహతి దక్షిణా వర్త శంఖంబు
గుంఫితంబైకేల గుమ్మురనగ
గొడగై తరచుగా పడగలొక్కొడ దట్టి
భుజగాధిపతి మీద బుస్సురనగ
చరచి నిబ్బరముగా బరతెంచు ఖగరాజు
రెక్కగాడ్పులు మింటరింగురనగ
దొంతి బ్రహ్మాండ పంక్తులు బొజ్జలో నుండి
బెణకి యొక్కొకమారు బొణుగురనగ
కూక కనుచూపుమేరకు కోక విసరి
వెరకు వెరవకు వెరవకు వెరవకనుచు
నుద్దవడి వచ్చి గజరాజునొద్దవ్రాలె
నార్త రక్షణ చణుడు నారాయణుండు

**భారతి** : చక్కగా పూరించావు మొల్లా ! గోపవరపు శ్రీ కంఠ మల్లేశుడు నీకెంత రచనా వైశారద్యం ఇచ్చాడమ్మా!!

సరోజిని - నమస్కరించి వెళ్లిపోతుంది.

**రామభద్రాంబ** -- వందే త్యాగభారతీమ్ ! వందే ధీరభారతీమ్ ! వందే దాన భారతీమ్ ! వందే భారత భారతీమ్!

గంగాదేవి వచ్చి - నమస్కరించి - వందే అమర భారతీమ్ ! మొల్ల - మీరు - -- మీరు (ఎవరు ?)

**గంగ** : ఈవిడ రామభద్రాంబ. సంగీత కళాకుశల - అష్ట భాషా కవయిత్రి. తంజపురి నోచిన నోముఫలం.

**రామభద్రాంబ** : ఇహ ఈవిడ విద్యానగరంలో ధర్మరాజ్య సంస్థాపన చేసిన హరిహర బుక్కరాయ సోదరులలో బుక్క మహీపతి కోడలు కుమార వీర కంపరాయల కన్నుదోయికి అమృతవర్తి - కాకతీయుల నించీ విద్యానగరానికి ప్రసరించిన మధుర కళావాహిని.

**మొల్ల** : తెలిసిందిలెండి - గంగాదేవి సంస్కృత భాషలో మధురా విజయం అనే కావ్యాన్ని రచించింది. సప్త ప్రాకార పరివృతమైన శ్రీరంగాన్ని కాపాడి సముద్ధరించిన వీర కంపరాయల విజయ వృత్తాంతాన్ని శాశ్వతంగా గ్రంథస్థం చేసింది. ఆ॥ రామభద్రాంబా ! కాస్త నీ ప్రభువర్ణనం చెయ్యవమ్మా!

**రామభద్రాంబ** - మహాభాగ్యం.

అధిక శ్రీయమచ్యుతేంద్ర సూనుమ్
రఘునాథమ్ రఘునాథమేవ సాక్షాత్
హృదయే కలయంతియే మహాంతః

డగ్గుత్తికతో చలిస్తుంది - గంగా, మొల్లలు భుజంతడతారు.

**మొల్ల** : తేటతెనుగులో చిన్న సమస్య ఇవ్వనా రామభద్రాంబా ! రా ! రాజని అచ్యుతేంద్రు రఘునాథనృపా !

**రామభద్రాంబ** :

ఏరీ నీ సరిరాజులు భూరమణులు నిన్ను చాల పొగడుదురు భళీ !
స్వారాజని రేరాజని రారాజని అచ్యుతేంద్రు రఘునాథ నృపా !
భారతి శతలేఖినీ సమయసమయ లేఖినీ యాష్ట భాషా కల్పిత చతుర్విధ
కవితానుప్రాణిత సాహిత్య సామ్రాజ్య భద్రపీఠారూఢ మా

**రామ భద్రాంబ** - ఏదీ గంగా నీ శ్లోకాలు రెండు వినిపించు -

గంగ - చిత్తం మాతా ! మా మామగారి వర్ణన చేస్తాను -

ఆశీత్య మస్త సామంత మస్తకన్యస్త శాసనః
బుక్కరాయ ఇతిఖ్యాతోరాజా హరిహరానుజః
తిగ్మాంశోరపి తేజస్వీశీతాంశోరపిశీతలః
సాగరాదపి గంభీరః సమేరోరపియః స్థిరః

**మొల్ల** - వాగమృతామరఘరీ ! శెబాసు -

**గంగ** : నేనే కాదు మొల్లా ! మధురవాణి కనకాభిషేకం పొంది నవనీత కృష్ణరాయల పుత్రిక మొహనాంగి, అక్కమహాదేవి, మీరాబాయి, వెంగమాంబ మొ॥ వారు చక్కటి కవిత్వం రాశారు. రంగాజమ్మ, కృష్ణాజమ్మ, ముద్దుపళని, చంద్రరేఖాదులెందరో మధుర కవిత్వం రాశారు. మహాదేవి వర్మ, సుభద్రాకుమారి, త్రివేణి, కుంతల కుమారి, లల్ల, మనోరమ, ఇరావతీ ఇత్యాదులు తమ కవితల చేత, కల్పనా వైదగ్ధ్యం చేత సాహిత్యాన్ని సుసంపన్నం చేశారు. జాతీయ సమైక్య దృష్టికి దోహదం చేశారు.

**రామభద్రాంబ** : మరే గంగా ! ఇంకెందరు ప్రజ్ఞానిధులు కాలగర్భంలో దాగివున్నారో గదా - మహత్తర త్యాగమూర్తులైన సక్కుబాయి, చంద్రమతీ, పన్నా, బొబ్బిలి వెంకట లక్ష్ములకు వినమితాంజలి. జయదేవుని పద్మావతికీ, మాచల చల్లవ్వలకు మా శితలాది దేవుల నాట్య కళా విన్యాసాలకునతులు - సమ్మక్క, సారలమ్మలకు నీరాజనాలు. జైన అత్తీ, మచ్చె, సానాదా, బౌద్ధ సంఘమిత్రలకు ప్రణతులు - 'బంటు తనమేయూరు బ్రాహ్మడేయూరు' అన్న జనం నిర్భాంతపోయేటట్లు ఖడ్గ తిక్కనను యుద్ధానికి పంపించిన ఆయన తల్లి ప్రోలమ్మకి, భార్య జాణమ్మకీ అశ్రుతర్పణాలు - పట్నమేలే రాజుబారినించి తప్పించుకోవడానికి మంటల్లోకి దూకిన కన్యకాపరమేశ్వరి కైమోడుపులు - శౌర్య ముగ్గులు పెట్టిన మాంచాల సంయుక్త, పద్మినీ, మల్లమ్మాది వీర వనితలకు నిటలతటఘటిత ప్రణామాలు, గణిత విశారదగోణికా దేవికి అభినందనములు.

**భారతి** : ద్రౌపది రుక్మిణీ, కస్తూరిబాయి, కందుకూరి రాజ్యలక్ష్మి, పాటేశ్వరివంటి సాధ్వీమణులలో (నా) తేజోంశయే ప్రవహిస్తున్నది.

**తిమ్మక్క** : భారతీమాతా ! వీరందరి స్ఫూర్తితో ఆధునిక మహిళ నిజమైన - అభ్యుదయ పథాన పయనించగలిగే వరమీయి జననీ !

**రుద్రమ వస్తుంది** : వీరాంగనా రక్తధార స్రవంతిలో

జలకమాడినది నా జన్మభూమి

విపులాంధ్ర మేదినీ విజయ రంగమునందు

గజ్జెకట్టినది నా కర్మభూమి

విక్రమస్ఫూర్జిత వీరగంధమ్ముచే

పులకరించినది నా పుణ్యభూమి

విమలకీర్తి ప్రభావిభవాభిరామయై

తేజరిల్లినది నా దివ్యభూమి

**గార్గి** : (వస్తుంది) మనుమహర్షి స్త్రీలకు సమున్నత స్థానమిచ్చి గౌరవించినాడు. ఆకాశంవేపు చూస్తూ నడిస్తే కిందపడిపోతావు. పాదాలవేపు చూసి పయనించమ్మా అని హితవు చెప్పాడు. ఇల్లాల్ని ప్రసన్నంగా ఉంచకపోతే ఆ సంసారం అధోగతి పాలవుతుందని హెచ్చరించాడు. 'మనుర్వైవయత్కించావతత్ తద్భేషజం' మనువు కొంచెమే చెప్పినా అది ఔషధం. కానీ రాను రాను మనుస్మృతిలో ప్రక్షిప్త శ్లోకాలెక్కువైపోయినవి. వాటివల్ల ఆధునికులు మనువును అపార్థం చేసుకుని పరిపరి విధాల నిందించసాగారు. వీళ్ళు మనువును తిడతారు. బ్రతికి వుండగానే పెళ్ళాల్ని కాల్చేస్తారు. ఇంతటి ఘోర విపత్కర పరిస్థితి తటస్థించనున్నదని తెలిస్తే స్త్రీని అవమానించిన, పెళ్ళాల్ని తగలబెట్టిన మానవాధములకు ఏం శిక్ష విధించాలో స్పష్టంగా రాసేవాడేమో మనువు. స్త్రీని మనసా గౌరవించటం రాని జాతి ఆ ఫలాన్ని ఎప్పటికైనా అనుభవించి తీరుతుంది.

**భారతి** : గార్గి ఆత్మవేదన అర్థవంతమైనది. ఆధునికులు జాగరూకులగుదురు గాక!

**గార్గి** : (వచ్చింది) మహర్షి మనువు నించీ కందుకూరి వీరేశలింగంగారి నించీ అవిచ్ఛిన్నంగా వస్తున్న ధర్మ దృక్పథంలో స్త్రీ అత్యంత గౌరవార్హురాలు.

**తిమ్మక్క** : మాతృదేవోభవ ! ధర్మాన్న ప్రమదితవ్యమ్, సత్యాన్న ప్రమదితవ్యమ్, నమాతుః పరదైవతమ్.

**లక్ష్మీబాయి** : అరక్షితా గృహే రుద్ధాః పురుషైరాప్తకారిభిః

ఆత్మానమాత్మనాయాస్తు రక్షేయుస్తాః సురక్షితాః

**రుద్రమ** : ఇక వేమన్నగారు గృహదేవత నుద్దేశించి....

చీకటింట దివ్వె చెలగు రీతి

దేవియున్న యిల్లు దేవాలయంబురా !

**ఉభయ** : జాయేదస్తం -

స్త్రీ ఏవా ఏతత్వద్ధర్మ రూపం

ఇతిశ్రుతి పత్నియోభ్యం యంతి ఏతద్రూపం - సరోజిని (వస్తూ) స్త్రీలు తమను తామే రక్షించుకోగలరు - ద్రౌపదీ, సీతా, దమయంతీ, సావిత్రీ మొదలైన కాంతారత్నాలు భర్త సహాయం లేకుండానే తమను తామే కాపాడుకోలేదా? ఆధారపడే గుణంకంటే స్త్రీలకి ఆత్మవిశ్వాసం, స్వేచ్ఛ, శీలం ముఖ్యం అన్నారు గాంధీజీ. Indian woman is the queen of the house అనేవారాయన

**రామభద్రాంబ** : ఒనర భార్యా సమేతుడైయున్న వానికి ఎట్టి ఆపదలైనను ఎరుక పడవు. (నన్నయగారు)

**మొల్ల** : అర్థోహి ఏష ఆత్మనః యః పత్నీ

పత్నీ అన్యారపతేః పత్నీః పారిణశ్యం

పత్నిస్వామిని పత్నియైయ్యవాయమరంశోత్రీ

**గౌతమి** : భూష్యంతే వనితా రత్న కాంత్యా --

మనోహిమూలం మర దగ్ధమూర్తేః --

(వరాహమిహిరుడు)

**తిమ్మక్క** : రాణులైన చెన్నమ్మ, గిరియమ్మ, శంకరమ్మలూ, మరాఠీ ముక్తిబాయి, వైష్ణవీ మాధయిదాసలూ విశిష్ట వనితలు. ప్రముఖ చిత్రకారిణి దామెర్ల సత్యవాణినీ, శ్రీ రంగం గోపాలరత్నాన్నీ, వీణ ధనమ్మాళ్‌నీ, బెంగుళూరు నాగరత్నమ్మనీ స్మరించుకోవటం స్మరించుకోవటం సముచితం.

**సరోజిని** : స్వాతంత్ర్యం మా జన్మహక్కు అని తిలక్ నాయకత్వాన భారతీయులు గర్జించారు. ఆంధ్రులు కూడా "మా కొద్దీ తెల్లదొరతనమూ" అంటూ తిరగబడ్డారు. పాడవే రాట్నమా ప్రణవ భారతగీతి - పాడవే మా గాంధి కల్యాణమయగీతి - ఏడు సంద్రాలలో వాడవాడలలోను పాడవే మా గాంధి కమనీయగీతి' అంటూ ఘోషించారు. గాంధీ మహాత్ముడు చకచకనడువగ కంపించి పోయిందీ జగత్తు కంపించి పోయిందీ - నాతోపాటు దువ్వూరి సుబ్బమ్మ, దుర్గాబాయి, పొణకా కనకమ్మ, ఉన్నవ లక్ష్మీబాయమ్మ వంటి ఎందరో వీరవనితలు సత్యాగ్రహ సమరంలోకి దూకారు. అనేకుల త్యాగఫలంగా స్వతంత్ర్య భారతం ఆవిర్భవించింది. శతాబ్దాల సంకెళ్ళు తెగిపడినై..

**భారతి** : కానీ ఏం లాభం ? మహిళలకి మర్యాదఇవ్వటం మృగ్యమైంది. పైగా బాధించటం, పీడించడం ఎక్కువైంది. స్త్రీని గౌరవించిన గృహం సుఖపడుతుంది. ఆ సమాజం వర్ధిల్లుతుంది. కలకంఠి కంట కన్నీరొలకనీయడం ఏం మగతనం? ఇంటి ఇల్లాలికీ ఎంత సౌభాగ్యం. ఇంటిల్లిపాదికీ అంత వైభోగం - యత్రనార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా!

**అంతా** : స్త్రీ మహా శక్తికి శుభం శుభం - ధీర భారతీదేవికి జయం జయం

జయతు! జయతు భద్రా! భార్గవీ భాగ్యరూపా!

జయతు ! జయతు రమ్యా ! రత్నగర్భాంతరస్థా !

జయతు ! జయతు దేవీ ! దేవ సంఘాభి పూజ్యా !

ఓం - సర్వేషాం స్వస్తిర్భవతు - సర్వేషాం పూర్ణం భవతు - సర్వేషాం శాంతిర్భవతు

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః



Sekhar Vemparala MBA, CFP, ChFC, CLU

# American Express Financial Advisors Inc.

## Personal Financial Advice offered in the area of:

1. Estate Planning
2. Asset Management
3. Tax Management

Call today to arrange for a complimentary consultation to discuss your situation.
*Financial advice for changing times.*

**Sekhar Vemparala MBA, CFP, ChFC, CLU**
61 South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652

**(800) 437-8526**

AMERICAN EXPRESS
FINANCIAL ADVISORS

# Shanthi Travel, Inc.

Member ASTA American Society of Travel Agents

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07507

**Phone: (973) 423-4444**
**Fax: (973) 423-4459**
**Email: shanthitravel@hotmail.com**

**Hyderabad Office Relocation**

U.S. Tours & Travels, 3-6-462/9, Street No. 5, 2nd Floor
**Himayatnagar, Hyderabad - 500 029, India**
**P: (040) 658-9002, F: 9112, email: ustt1@** hotmail.com
**Shashidhar Sirkonda, Managing Director**

AUTHORIZED AGENT FOR AIR INDIA,
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY, COURTEOUS & FULLY COMPUTERIZED SERVICE

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

**Hours**
Mon - Fri: 10 am - 6 pm
Saturday: 10 am - 2 pm

PLEASE CALL (973) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative